JOIN NOW
GET THE LATEST UPDATES AND NEWS DIRECTLY THROUGH THE WHATSAPP
STAY UPDATED IN REAL-TIME WITH OUR WHATSAPP CHANNEL

GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయుజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం
తెలుగు దిన పత్రిక
CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 182 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 ఆదివారం 05 అక్టోబర్ 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్



1959 - 2024
దివంగత షఫీఉల్లా ఖాన్
మాజీ మేనేజింగ్ ఎడిటర్

## కార్యాచరణపై
# దృష్టి సాదించాలి

### పేరుతో నిర్వహిస్తున్న కార్యక్రమంలో పాల్గొన్న నిర్మలా సీతారామన్



- బ్యాంకుల వద్ద రూ. 1.82 లక్షల కోట్ల అన్ క్లెయిమ్డ్ ఆస్తులు..
- మీ సొమ్ము మీరు తీసుకోండి: ప్రజలకు నిర్మలా సీతారామన్ సూచన
- ప్రజలు సరైన పత్రాలతో వచ్చి తమ సొమ్ము తీసుకోవాలని సూచన
- పౌరులకు అధికారులు అవగాహన కల్పించాలన్న నిర్మలా సీతారామన్

బ్యాంకులు, నియం త్రణ సంస్థల వద్ద రూ. 1.82 లక్షల కోట్ల విలువైన ఆర్థిక వనరులు ఎటువంటి క్లెయిమ్ చేయబడకుండా నిలిచిపోయాయని, ఆయా సంస్థలు వాటిని అర్హులకు చేరేలా చూడాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం నాడు సూచించారు. గుజరాత్ గాంధీనగర్‌లో మూడు నెలల పాటు జరగనున్న 'మీ సొమ్ము - మీ హక్కు' అనే కార్యక్రమంలో ఆమె ప్రసంగిస్తూ, అవగాహన, ప్రచారం, కార్యాచరణ అనే మూడు అంశాలపై దృష్టి సారించాలని కోరారు.

...మిగతా 2 లో...

## గాజాలో శాంతి ప్రక్రియకు
# ముందడుగు

### ట్రంప్ ఆదేశంతో యుద్ధం విరమణకు హమాస్ అంగీకారం

### శాంతి చర్చలను స్వాగతించిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,అక్టోబర్4 (సమయజ్యోతి ):** ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధం ముగింపునకు కీలక ముందడుగు పడింది. గాజాలో శాంతి నెలకొల్పేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రతిపాదించిన 20 సూత్రాల ఫార్ములాను హమాస్ అంగీకరించింది. ఈ తాజా పరిణామాలను భారత్ స్వాగతించింది. గాజాలో శాంతి ప్రయత్నాలకు ట్రంప్ నాయక త్వాన్ని ప్రధాని మోదీ అభినందించారు. గాజాలో శాంతి ప్రయత్నాల్లో నిర్ణయాత్మక పురోగతి సాధించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నాయకత్వాన్ని స్వాగతిస్తున్నట్లు మోదీ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. బందీల విడుదలకు అంగీకారం కుదరడం శాంతిస్థాపన కు కీలక ముందడుగు అన్నారు. శాశ్వత, న్యాయమైన శాంతి పునరుద్ధరణ ప్రయత్నాలకు భారత్ ఎప్పుడూ గట్టిగా మద్దతు ఇస్తుందన్నారు. గాజా యుద్ధం ఆపేందుకు ట్రంప్ చేసి ప్రతిపాదనలు తొలుత ఇజ్రాయెల్ అంగీకరించింది. ఈ క్రమంలోనే హమాస్ తన అంగీకారం తెలపకపోవడంపై ట్రంప్ సీరియస్ అయ్యారు. అదివారం ఆరు గంటల్లోగా (అమెరికా కాలమానం ప్రకారం) ఒప్పందం కుదుర్చుకోవాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హమాస్‌ను హెచ్చరించారు. దీంతో దిగొచ్చిన హమాస్.. బందీల విడుదలకు అంగీకరించింది. అయితే, ప్రతిపాదనలోని కొన్న విషయాలపై ఇంకా చర్చలు జరపాల్సి ఉందని పేర్కొంది. హమాస్ ప్రకటన నేపథ్యంలో గాజాపై దాడులు చేయొద్దంటూ ఇజ్రాయెల్‌కు ట్రంప్ సూచించారు.



## భూసేకరణలో నాటి బిఆర్ఎస్
# నిర్లక్ష్యంలో ఆలస్యం

### రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు టెండర్ ప్రక్రియ - రైతులకు ఎట్టి పరిస్థితుల్లో అన్యాయం జరగదు - మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి

**నల్లగొండ,అక్టోబర్4(సమయజ్యోతి ):** రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగం టెండర్ పక్రియ ప్రారంభం కానుందని రాష్ట్ర రోడ్లు భవనాలు.

...మిగతా 2 లో...

## నేషనల్ స్టూడెంట్స్ మోటర్ స్పోర్ట్స్ కాంపిటీషన్‌ను
# ప్రారంభించనున్న కేటీఆర్



**హైదరాబాద్ / కోయంబత్తూరు:** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు మరో జాతీయ స్థాయి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. అక్టోబర్ 11న కోయంబత్తూరులోని కుమారగురు ఇన్‌స్టిట్యూషన్స్‌లో జరగనున్న 10వ ఎఫ్ఎ ఎఎఈ నేషనల్ స్టూడెంట్ మోటార్‌స్పోర్ట్స్ కాంపిటీషన్ 2025 ప్రారంభోత్సవానికి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతారు.

...మిగతా 2 లో...

## ఎర్రగడ్డ డివిజన్‌లో పలు
# అభివృద్ధి కార్యక్రమాలు

### జూబ్లీహిల్ ఉప ఎన్నికల్లో గెలిపించాలన్న పొన్నం

**హైదరాబాద్,అక్టోబర్4(సమయజ్యోతి ):** కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో ఎలా గెలిపించారో.. జూబ్లీహిల్స్ లోనూ గెలిపించాలని కార్యకర్తలకు మంత్రి పొన్నం ప్రభాకర్ దిశానిర్దేశం చేశారు . ..మిగతా 2 లో




## అభివృద్ధిని అడ్డుకోవాలని
# చూస్తే ఊరుకోం

- నక్సల్స్‌తో చర్చల ప్రసక్తే లేదు
- వారు ఆయుధాలు వదిలి లొంగిపోవాల్సిందే
- ప్రభుత్వ పునరావాస ప్యాకేజీ అందుకుంటే మంచిది
- వచ్చే మార్చి నాటికి రెడ్ టెర్రర్‌కు ముగింపు పలుకుతాం
- జగదల్ పూర్ పర్యటనలో కేంద్రహోంమంత్రి అమిత్ షా



**రాయ్‌పూర్,అక్టోబర్4(సమయజ్యోతి ):** నక్సల్స్‌తో కేంద్రం చర్చలు జరిపే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మరోసారి స్పష్టం చేశారు. వారంతా లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. ఛత్తీస్‌గఢ్ లోని జగదల్పూర్‌లో శనివారం నాడు జరిగిన ర్యాలీలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని, కేంద్రం ప్రకటించిన పునరావాస పాలసీని అందిపుచ్చుకోవాలని సూచించారు.బస్తర్ ప్రాంతంలో శాంతికి విఘాతం కలిగించే ఎలాంటి చర్యలకైనా మావోయిస్టులు పాల్పడితే భద్రతా బలగాలు గట్టి జవాబిస్తాయని ఆయన హెచ్చరించారు. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ నాటికి 'రెడ్ టెర్రర్'కు ముగింపు పలికేందుకు కేంద్రం కృతనిశ్చయంతో ఉందని చెప్పారు.

...మిగతా 2 లో...



# శ్రమేవ జయతే, శ్రమేవ పూజ్యతే సాకారం

### ఆత్మనిర్భర భారత్‌కు ఐటిఐలు కీలకం
### కౌశల్ దీక్షాంత్ సమరోహ్‌లో ప్రధాని మోడీ
### బీహార్‌లో ప్రారంభించిన సిఎం నితీశ్ కుమార్

**న్యూఢిల్లీ,అక్టోబర్4(సమయజ్యోతి ):** ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు (ఐటీఐ) ఆత్మనిర్భర్ భారత్‌కు కీలకమైన వర్క్‌షాప్‌లు అని ప్రధాని మోదీ ప్రశంసించారు. ఐటీఐలు పారిశ్రామిక విద్యా సంస్థలు మాత్రమే కాదు, ఆత్మనిర్భర్ భారత్‌కు వర్క్‌షాప్‌లు అని ఆయన చెప్పారు. యువత సాధికారతకు మెగా ప్రోగ్రామ్‌గా ఈ ఈవెంట్‌ను ప్రధాని వర్ణించారు. 'శ్రమేవ జయతే, శ్రమేవ పూజ్యతే' అని ఉటంకిస్తూ, స్కిల్డ్ వ్యక్తులను గౌరవించాలని ప్రధాని సూచించారు.

...మిగతా 2 లో...

## ఎర్రగడ్డ డివిజన్‌లో పలు
# అభివృద్ధి కార్యక్రమాలు

మొదటిపేజీ తరువాయి

జూబ్లీహిల్స్ అభివృద్ధి ముఖ్యమంత్రి తీసుకున్నారని.. కాంగ్రెస్ కు అవకాశం ఇవ్వాలని ఆయన సూచించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనీ ఎర్రగడ్డ డివిజన్ లో హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఎర్రగడ్డ డివిజన్ లోని 2.16 కోట్ల రూపాయల వ్యయంతో నటరాజ్ నగర్, శంకర్‌లాల్ నగర్, ఛత్రపతి శివాజీ నగర్ వద్ద అఅ రోడ్లు వేయడం / నటరాజ్ నగర్, బంజారా నగర్, కమ్యూనిటీ హాల్‌ల పునరుద్ధరణ కు శంకుస్థాపన పనులు నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు మిర్జా రహమత్ బెగ్ ఖాద్రి ,మీర్జా రియాజ్ హాల్ హాసన్ ఎఫండీ, కౌసర్ మొహినుద్దీన్, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ ,ఃూర్పొరేటర్ సీఎన్ రెడ్డి ,నవీన్ యాదవ్, అజారుద్దీన్,జోనల్ కమిషనర్ హేమంత్ ,ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు.ఎర్రగడ్డ డివిజన్ లో 2.16 లక్షల రూపాయల తో సీసీ రోడ్లకు / కమ్యూనిటీ శంకుస్థాపన చేశామని మంత్రి పొన్నం చెప్పుకొచ్చారు. 54 లక్షల రూపాయలతో మురుగు నీటి కాలువల పునరుద్ధరణకు శంకుస్థాపన చేసుకున్నాం. పక్కన ఉన్న స్థలం ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగపడే విధంగా పార్క్ ఏర్పాటు చేసుకుంటున్నాం..రేపటి నుండి పనులు ప్రారంభం అవుతాయని.. వాకింగ్ ట్రాక్ ,పిల్లల గేమ్స్ తదితర ఏర్పాటు చేస్తారు..అధికారులకు ఇప్పటికే ఆదేశించామన్నారు. డ్రింకింగ్ వాటర్ ,శానిటేషన్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ లో 60 వేలకు పైగా నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశాం..200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,500 కి గ్యాస్ అందిస్తున్నామన్నారు. కొంత మంది పిల్లలను తీసుకొచ్చి సానుభూతి తో ఓట్లు అడగాలని చూస్తున్నారు..ప్రజలు అభివృద్ధికి పట్టం కడతారు. కంటోన్మెంట్ ఎన్నికల మాదిరి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఓటర్లకు సూచించారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి ముఖ్యమంత్రి గారు తీసుకున్నారు..అధికార కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ఇక్కడ కూడా డబుల్ బెడ్ రూం లు పంపిణీ చేస్తున్నామని.. ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధి జోడెద్దుల మాదిరి పని చేస్తుందని ఆయన అన్నారు.

## భూసేకరణలో నాటి బిఆర్ఎస్
# నిర్లక్ష్యంలో ఆలస్యం

మొదటిపేజీ తరువాయి

సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. డిసెంబర్ లోపు టెండర్లు పూర్తి చేసి జనవరిలో పనులు ప్రారంభించేలా చేస్తామని చెప్పారు. శనివారం నాడు మంత్రి చిట్యాల లో మీడియాతో మాట్లాడుతూ.. 2017- 18 లో ప్రధాని మోదీ ఉత్తర భాగం రీజినల్ రింగ్ రోడ్డుకు అంగీకరిస్తే..బిఆర్ఎస్ ప్రభుత్వం భూ సేకరణ చేయకుండా నిర్లక్ష్యం వహించిందని మంత్రి కోమటి రెడ్డి నాటి కేసీఆర్ ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. తాను ఎంపీగా ఉన్నపుడు రైతులకు అన్యాయం జరగకుండా ధర్నాలో పాల్గొని,ప్రజా ప్రభుత్వం వచ్చి మంత్రి అయిన తర్వాత మార్కెట్ రేట్ ఇప్పించి రైతులను ఒప్పించానని అన్నారు. తాను మంత్రిగా అయిన కొత్తలో 6శాతం భూసేకరణ మాత్రమే అయితే రైతులను ఒప్పించి ఇప్పుడు 98శాతం పైగా పూర్తి చేసామని చెప్పారు.4లేన్ల ట్రిపుల్ ఆర్ 2035 నాటికి ట్రాఫిక్ రద్దీ పెరుగుతుందని, భవిష్యత్ అవసరాల దృష్ట్యా 6లేన్లుగా మార్చుకున్నామని తెలిపారు.రీజినల్ రింగ్ రోడ్డు విషయంలో ఎవరు ఆందోళన చెందాల్సిన అక్కర్లేదనీ,రైతులు ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. అలైన్మెంట్ విషయంలో పెద్ద వాళ్ళకు ఒక న్యాయం,పేద వాళ్లకు ఒక న్యాయం ఉండదని అందులో ఎలాంటి అనుమానం అవసరం లేదని తేల్చి చెప్పారు. నల్లగొండ బిడ్డగా..ఈ గడ్డకు అన్యాయం జరిగితే ఊరుకోనని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పునరుద్ఘాటించారు. సంగారెడ్డి నుండి నర్సాపూర్,తూప్రాన్, గజ్వేల్,జగదేవపూర్ వయా భువనగిరి,చౌటుప్పల్ వరకు 161.518కిలో మీటర్ల నార్త్ పార్ట్ ఉండనుందని అన్నారు. భూసేకరణ కోసం 6వేల కోట్లు ఖర్చు అవుతున్నాయని కేంద్రం,రాష్ట్రం చెరిసగం వాటా ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వాటా 3వేల కోట్లు హడ్కో రుణం తెచ్చామని అన్నారు. ఇప్పటికే పలు మార్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిశామని,ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తాను కేంద్ర ప్రభుత్వ అధికారులతో సమావేశం అయ్యామని పనులు వేగం చేసేలా మాట్లాడామని చెప్పారు. ఉత్తర భాగం అలైన్మెంట్ లో ఎలాంటి మార్పు ఉండదని,జనవరిలో పనులు ప్రారంభిస్తామని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. అందుకు కేంద్రం సహకరించాలని కోరారు. దక్షిణ భాగం విషయంలో రైతుల అనవసర ఆందోళన చెందొద్దని మంత్రి భరోసా కల్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆర్ అండ్ బి మినిస్టర్ అయిన తాను రైతుల అంగీకారం తోనే ముందుకు పోతామని తేల్చిచెప్పారు. నేను రైతు బిడ్డను..రైతుకు అన్యాయం జరిగితే ఊరుకుంటానా అంటూ త్వరలోనే ముఖ్యమంత్రి తో మాట్లాడి మంత్రుల కమిటీ వేస్తామని తనను కలిసిన రైతులకు హామీ ఇచ్చారు. అయితే ఇటీవల పత్రికల్లో,సోషల్ మీడియాలో రీజినల్ రింగ్ రోడ్డు విషయంలో అసత్య ప్రచారం చేస్తున్నారని రైతులు ఎవ్వరు ఆందోళన చెందాల్సిన అక్కర్లేదన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు భూసేకరణ, నిర్మాణం కోసం 45వేల కోట్ల వరకు ఖర్చు అవుతుంది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు కట్టిన,ఇప్పుడు లక్షన్నర కోట్ల విలువ గల క్షఖీఖీ ను 7వేల కోట్లకు అమ్ముకున్న బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నదని,చరిత్రలో రోడ్లను అమ్ముకున్న పాపం బిఆర్ఎస్ ది మాత్రమేనని దుయ్యబట్టారు. రోడ్లు అమ్ముకున్న వాళ్లే..అబద్ధపు ప్రచారాలతో రైతులను గందరగోళానికి గురిచేస్తున్నారనీ, వాళ్ల ట్రాప్ లో పడొద్దని రైతులను కోరారు. వాళ్ళు ఒక్క ఇల్లు కట్టలే,రేషన్ కార్డు ఇయ్యలే,సన్న బియ్యం ఇయ్యలే,ఇంటికి ఉచిత కరెంట్ ఇయ్యలే కానీ లక్షల కోట్లు అప్పులు మాత్రం చేసారని ఎద్దేవా చేశారు. నితిన్ గడ్కరీ వ్యక్తిగతంగా తనను ఇష్టపడే వ్యక్తని తన పేరు చెప్పి గౌరెల్లి భద్రాచలం హైవే,ఎల్బీనగర్, మల్కాపురం రోడ్డు జీవో ఇచ్చారని గుర్తు చేశారు. హైదరాబాద్-విజయవాడ హైవే 8లేన్ల నిర్మాణ పనులు వచ్చే ఫిబ్రవరిలో ప్రారంభం అవుతాయని మరోమారు స్పష్టం చేశారు.

## నేషనల్ స్టూడెంట్స్ మోటర్ స్పోర్ట్స్ కాంపిటీషన్‌ను
# ప్రారంభించనున్న కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

ఇంజినీరింగ్ ప్రతిభకు వేదిక ఫ్రాటర్నిటీ ఆఫ్ మెకానికల్ అండ్ ఆటోమోటివ్ ఇంజనీర్స్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ప్రతిష్టాత్మక పోటీలో దేశవ్యాప్తంగా 101 కాలేజీల నుంచి 70కి పైగా విద్యార్థి బృందాలు, మొత్తం 1300 మందికి పైగా యువ ఇంజనీర్లు పాల్గొననున్నారు. విద్యార్థులు తమ స్వయంగా రూపొందించిన వాహనాలు, వినూత్న ఆవిష్కరణలను ఈ వేదికపై ప్రదర్శిస్తారు. ఈ ప్రాజెక్టులను అంతర్జాతీయ స్థాయిలోని అగ్రగామి ఆటోమోటివ్ కంపెనీలకు చెందిన 25 మంది నిపుణుల జ్యూరీ సభ్యులు మూల్యాంకనం చేయనున్నారు. కేటీఆర్ నాయకత్వాన్ని ప్రశంసించిన ఎఫ్ఎంఏఈ కేటీఆర్‌కు పంపిన ఆహ్వానంలో ఎఫ్ఎంఏఈ సంస్థ ఆయన నాయకత్వాన్ని, మోటార్‌స్పోర్ట్స్ పట్ల ఆయనకున్న నిబద్ధతను ప్రత్యేకంగా ప్రశంసించింది. ముఖ్యంగా హైదరాబాద్‌కు ఫార్ములా-ఈ రేసింగ్‌ను తీసుకురావడం ద్వారా తెలంగాణను గ్లోబల్ మోటార్‌స్పోర్ట్ మ్యాప్‌పై నిలబెట్టడంలో కేటీఆర్ పోషించిన పాత్ర అభినందనీయమని కొనియాడింది. సుస్థిరమైన మొబిలిటీ, అడ్వాన్స్‌డ్ మానుఫ్యాక్చరింగ్ (తయారీ), మరియు ఆవిష్కరణల వ్యవస్థను (ఇన్నోవేషన్ ఎకోసిస్టం) ప్రోత్సహించడంలో ఆయన చూపిన చొరవ దేశవ్యాప్తంగా వేలాది మంది యువ ఇంజనీర్లకు స్ఫూర్తిని ఇచ్చిందని ఎఫ్ఎంఏఈ పేర్కొంది.ఈ పోటీ భారత దేశంలోని అత్యున్నత విద్యార్థి-కేంద్రీకృత ఇంజనీరింగ్ ప్లాట్‌ఫామ్‌లలో ఒకటిగా పరిగణించబడుతోంది.

# శ్రమేవ జయతే, శ్రమేవ పూజ్యతే

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా రూ. 62,000 కోట్లకు పైగా విలువైన యువత- కేంద్రీకృత కార్యక్రమాలను ప్రధాని శనివారం ఢిల్లీలో ప్రారంభించారు.ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కౌశల్ దీక్షాంత్ సమరోహ్‌లో ప్రధాని మాట్లాడారు. యువతలో స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగ నైపుణ్యాల్ని పెంచేందుకు ప్రధాన మంత్రి సేతు పథకాన్ని రూ. 60,000 కోట్లతో ప్రవేశపెట్టారు. దేశంలో 2014 వరకు 10,000 ఐటీఐలు ఉండగా, గత దశాబ్దంలో 5,000 కొత్తగా ఐటీఐ కళాశాలలు ఏర్పాటు చేశారని, ఈ 11 సంవత్సరాల్లో 1.5 కోట్ల మంది యువకులకు స్థానిక భాషల్లో స్కిల్స్ శిక్షణ ఇచ్చారని ప్రధాని తెలిపారు. అటు, బిహార్‌లోనూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీష్ కుమార్ యువత సాధికారతను ప్రతిష్టాత్మకంగా నిర్వర్తిస్తున్నారు. నిశ్చయ్ స్వయం సహాయతా భత్తా యోజనాను ఆధునీకరించి, ప్రతి ఏటా 5 లక్షల మంది గ్రాడ్యుయేట్లకు రూ. 1,000 నెలవారీ స్కాలర్ షిప్, రెండు సంవత్సరాలు అందిస్తున్నారు. ఈ క్రమంలో యువతకు ఫ్రీ స్కిల్ ట్రైనింగ్ అందిస్తున్నారు. అంతేకాదు, బిహార్ స్టూడెంట్ క్రెడిట్ కార్డ్ స్కీమ్‌ను రీడిజైన్ చేసి, యువతకు రూ. 4 లక్షల వరకు ఇంటరెస్ట్ ఫ్రీ లోన్‌లు ఇస్తున్నారు. ఇప్పటికే ఈ పథకం ద్వారా 3.92 లక్షల మంది విద్యార్థులు రూ. 7,880 కోట్ల లోన్‌లు పొందారు. గత రెండేళ్లలో బిహార్ ప్రభుత్వం 50 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. యువత సామర్థ్యాన్ని మరింత పెంచడానికి ఎన్డీఏ ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పని చేస్తోందన్నారు. ఆర్జేడీ, కాంగ్రెస్‌ల పాలన తో పోలిస్తే నితీశ్ ప్రభుత్వం బిహార్ విద్యా బడ్జెట్‌ను అనేక రెట్లు పెంచిందన్నారు. అందువల్లే నేడు బిహార్‌లోని మారుమూల గ్రామాల్లో కూడా పాఠశాలలు ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 19 జిల్లాలకు కేంద్రీయ విద్యాలయాలను ఆమోదించిందని తెలిపారు. ఃూష్ట్ర ప్రభుత్వం 'స్టూడెంట్ క్రెడిట్ కార్డ్' ద్వారా పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించడానికి మద్దతిస్తోందన్నారు. దేశంలోనే బిహార్‌లో అత్యధిక యువ జనాభా ఉందని.. బిహార్ యువత సామర్థ్యం పెరిగినప్పుడు సహజంగానే దేశ బలం కూడా పెరుగుతుందని ప్రధాని మోదీ అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎన్నో ఏళ్లు యువత ఉద్యోగాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని.. దాంతో దేశంలో అభివృద్ధి కుంటుపడిందని మోదీ మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుతం భారత్ మూడో ఆర్థికశక్తిగా రూపుదిద్దుకునేందుకు సిద్ధమవుతోందన్నారు. బిహార్‌లో విద్యార్థుల కోసం పలు అభివృద్ధి పథకాలను ప్రారంభించారు. దిల్లీ విజ్ఞాన్ భవన్‌లో పీఎం-సేతు పథకాన్ని ప్రారంభించారు. ఇది విద్యార్థుల విద్యా, నైపుణ్యాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు.

# చూస్తే ఊరుకోం

మొదటిపేజీ తరువాయి

మావోయిస్టులతో ఇక ప్రభుత్వం ఎటువంటి చర్చలు జరపదని..ఆయుధాలు వదిలేసి లొంగిపోయేందుకు ముందుకు వస్తే స్వాగతిస్తామన్నారు. ఆ విధంగా లొంగిపోయిన వారందరికీ ప్రభుత్వం నుంచి అందాల్సిన వివిధ ప్రయోజనాలు అందిస్తామని..పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు. బస్తర్ జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన హోంమంత్రి 2026 మార్చి 31 నాటికి దేశం మావోయిస్టు రహితంగా మారుతుందని పునరుద్ఘాటించారు. మావోయిస్టులు తమతో చర్చలు జరపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారని.. ఇప్పుడు వారితో మాట్లాడడానికి ఏముందని ప్రశ్నించారు. బస్తర్ అంతటా ఉన్న మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలో ఆయుధాలతో శాంతికి విఘాతం కలిగించే వారికి భద్రతా దళాలు తగిన సమాధానం ఇస్తాయని మావోయిస్టులను హెచ్చరించారు. గ్రామాల అభివృద్ధిని మావోయిస్టులు అడ్డుకోలేరని అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. గత పదేళ్లలో మోదీ ప్రభుత్వం ఛత్తీస్‌గఢ్ అభివృద్ధి కోసం రూ.4లక్షల కోట్లకు పైగా నిధులు కేటాయి ంచిందని..భవిష్యత్తులో మరిన్ని నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. కొందరు వ్యక్తులు వాళ్లతో (నక్సల్స్) చర్చలు జరపాలంటూ మాట్లాడుతున్నారు. మళ్లీ చాలా స్పష్టంగా చెబుతున్నా. ఇటు ఛత్తీస్‌గఢ్‌లోనూ, అటు కేంద్రంలోనూ అధికారంలో ఉన్న మా రెండు ప్రభుత్వాలు బస్తర్‌తోపాటు నక్సల్ ప్రభావిత ప్రాంతం మొత్తాన్ని అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నాం' అని అమిత్‌షా అన్నారు. తాము ఎంతో ఆకర్షణీయమైన లొంగుబాటు పాలసీని తెచ్చామని, నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని కోరారు. అలా కాకుండా బస్తర్ ప్రాంతంలో శాంతికి భగం కలిగిస్తే సాయుధ బలగాలు, సీఆర్‌పీఎఫ్, రాష్ట్ర పోలీసులు తీవ్రంగా ప్రతిఘటిస్తాయని హెచ్చరించారు. బస్తర్ ప్రాంత అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని అమిత్‌షా ప్రశంసించారు. గత పదేళ్లలో ఛత్తీస్‌గఢ్ అభివృద్ధికి రూ.4 లక్షల కోట్లకు పైగా కేంద్రం కేటాయించిందని, రాష్ట్రంలోని గిరిజనుల కోసం పలు పథకాలను బీజేపీ ప్రారంభించిందని చెప్పారు. దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు 'స్వదేశీ'కి కట్టుబడితే ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఇండియా నిలుస్తుందని, దీనిని ఎవరూ అడ్డుకోలేరని అమిత్‌షా ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఇటీవల జీఎస్‌టీ రేట్లు తగ్గించడం ద్వారా ఎంతో ఉపశమనం కలిగించారని, స్వదేశీ సంస్కృతికి మనమంతా కట్టుబడితే దేశ ఆర్థిక వ్యవస్థ అత్యున్నత శిఖరాలకు చేరుకుంటుందని తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

# కార్యాచరణపై దృష్టి సాదించాలి

సదరు నిధులకు సంబంధించిన క్లెయిమ్‌లు పరిష్కరించబడని కారణంగా, అవి సరైన లబ్ధిదారులకు చేరకుండా ఉన్నాయని ఆమె తెలిపారు. బ్యాంకు డిపాజిట్లు, బీమా, ప్రావిడెంట్ ఫండ్, షేర్లు మొదలైన రూపాల్లో ఈ నిధులు బ్యాంకులు, ఇతర నియంత్రణ సంస్థల వద్ద ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. ప్రజలు అవసరమైన పత్రాలతో వచ్చి తమ సొమ్మును తిరిగి పొందాలని ఆమె సూచించారు. ఈ విషయంలో ప్రభుత్వం కేవలం సంరక్షకుడి పాత్ర పోషిస్తుందని ఆమె స్పష్టం చేశారు.ఎవరూ క్లెయిమ్ చేయని నగదు దీర్ఘకాలంలో ఒక సంస్థ నుంచి మరొక సంస్థకు బదిలీ అవుతూ ఉంటుందని నిర్మలా సీతారామన్ వివరించారు. బ్యాంకుల నుంచి ఆర్బీఐకి, సెబీ నుంచి మరో సంస్థకు ఇలా నగదు మారుతుందని ఆమె తెలిపారు. క్లెయిమ్ చేసుకోని ఆర్థిక వనరుల కోసం ప్రభుత్వం 'ఉద్గమ్' పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చిందని, దీని ద్వారా పౌరులు తమ సొమ్మును క్లెయిమ్ చేసుకోవచ్చని ఆమె తెలియజేశారు. పౌరులు తమ సొమ్మును క్లెయిమ్ చేసుకునేలా అవగాహన కల్పించాల్సిన బాధ్యత బ్యాంకు అధికారులపై ఉందని నిర్మలా సీతారామన్ నొక్కి చెప్పారు. అవసరమైతే బ్యాంకులు గ్రామాల్లో ప్రత్యేక స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. క్లెయిమ్ చేయని మొత్తాన్ని అర్హులకు చేరేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కేంద్ర మంత్రి విజ్ఞప్తి చేశారు.

# జగన్ దెబ్బకు దిగొచ్చిన చంద్రబాబు

## ఆటో డ్రైవర్లకు పథకంపై పేర్ని నాని ఎద్దేవా

అమరావతి,అక్టోబర్4(సమయజ్యోతి ):

సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్‌పై మాజీ మంత్రి పేర్ని నాని ఫైర్ అయ్యారు.. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు, పవన్, లోకేష్ ముగ్గురూ కలిసి మూడు ఖాకీ చొక్కాలేశారన్నారు. ఆటో డ్రైవర్ సేవలో పేరుతో డ్రైవర్లకు డబ్బులేశామని చెబుతున్నారన్నారు. ఎన్నికల్లో రాష్ట్రమంతా మహిళలకు బస్సు ప్రయాణం ఫ్రీ అన్నారని చెప్పారు. ఎవరైనా అడిగితే నా పేరు చెప్పాలని చంద్రబాబు తెలిపారు. ఎవరైనా ప్రశిస్తే తోలు తీస్తామన్నారని గుర్తు చేశారు. ఏడాదైనా ఫ్రీ బస్సు ఇవ్వకపోవడంతో విమర్శల పాలయ్యారన్నారు. జగన్ మోహన్ రెడ్డి , ప్రజలు, ప్రతిపక్షాల దెబ్బకు చంద్రబాబు ప్రభుత్వం దిగొచ్చిందని చెప్పారు. ఫ్రీ బస్సులో జిల్లాల సరిహద్దులు దాటడానికి వీల్లేదని సాక్షాత్తూ మంత్రులే చెప్పారన్నారు. తీవ్ర వ్యతిరేకత రావడంతో పల్లె వెలుగులో రాష్ట్రమంతా తిరగొచ్చని ప్రకటించారని ప్రకటించారు. బస్సులను తగ్గించేశారని చెప్పారు. చంద్రబాబు దెబ్బకు ఆటోవాళ్లంతా రోడ్డెక్కారని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. 'ఎన్నికల్లో ఊకదంపుడు ప్రసంగం చేసిన చంద్రబాబు, పవన్ ను నిలదీశారు. 2,90,669 మంది ఆటో డ్రైవర్లకు 436 కోట్లు వేశామని చంద్రబాబు చెబుతున్నారు. భూ ప్రపంచం మీద తనే ఆటో డ్రైవర్లను ఆదుకున్నానని బిల్డప్ ఇచ్చారు. చంద్రబాబు స్పీచ్ దెబ్బకు ఆటో డ్రైవర్లకు చెవుల వెంట రక్తం ఒక్కటే తక్కువ. ఆటో వాళ్ల కోసం యాప్ పెడతా.. కంట్రోల్ రూమ్ పెడతానంటున్నారు. ఆటో, క్యాబ్, మ్యాక్సిక్యాబ్ డ్రైవర్లకు పండగే పండగ అని చంద్రబాబు చెబుతున్నారు. చంద్రబాబు తీరు సినిమాలో బ్రహ్మానందం క్యామెడీ సీన్ లా ఉంది. వాహన మిత్ర పథకం ప్రారంభించింది జగన్ మోహన్ రెడ్డి. పాదయాత్రలో జగన్ మోహన్ రెడ్డి ఆటో డ్రైవర్ల కష్టాలు తెలుసుకున్నారు. మచిలీపట్నంలో ఆటో డ్రైవర్ల సమస్యలు స్వయంగా విన్నారు. తమకు ఏడాదికి పది వేలైనా ఇవ్వమని ఆటో డ్రైవర్లు అడిగారు. సొంతంగా ఆటో కొనుక్కుని నడుపుకుంటున్న వారికి 10 వేలు ఇస్తామని ఏలూరు వేదికగా ప్రకటించారు. జగన్ సీఎం అయిన వెంటనే.. 2 లక్షల 36 వేల మందికి వాహనమిత్ర ఇచ్చారు. ఎన్నికల సంవత్సరం కూడా జగన్ మోహన్ రెడ్డి 2 లక్షల 75 వేల మందికి వాహన మిత్ర ఇచ్చారు. ఇప్పుడు జగన్ కంటే చంద్రబాబు కేవలం 14 వేల మందికి మాత్రమే అదనంగా ఇచ్చారు.' అని పేర్ని నాని వ్యాఖ్యానించారు.



### ఇన్చార్జి సునీల్ కుమార్ రెడ్డి సమక్షంలో..

# కాంగ్రెస్ పార్టీలో చేరిన టిఆర్ఎస్ నాయకులు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండల కేంద్రంలో శనివారము నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చర్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సమక్షంలో భీంగల్ మండలం బాబానగర్ గ్రామానికి చెందిన మాజీ బీఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు దర్పల్లి రమేష్, బీమ అనిల్, నితిష్, పెద్ద బక్కన్న, ముచ్కుర్ రాజన్న, దినకర్, దర్పల్లి రాజన్న, యాదగిరి, రాజేశ్వర్, పెద్దన్న, బావన్న, ఎర్రన్న, మల్కన్న కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరిని పార్టీ కండువాలేసి స్వాగతించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రజాపాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభ్యున్నతికి కృషి చేస్తున్న రేవంత్ రెడ్డికి అండగా ఉండడానికి కాంగ్రెస్లో చేరినట్లుగా తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోదిరె స్వామి, కన్నె సురేందర్, లింబాద్రి, గ్రామ కాంగ్రెస్ నాయకులు రాజేందర్, అరవింద్, మంద రాజేష్, పురుషోత్తం,రాజేష్ పాల్గొన్నారు.




# దుర్గా నవరాత్రి ఉత్సవాలలో ప్రత్యేక పాత్ర పోషిస్తున్న షి టీం బృందం

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్ బ్యూరో**

ఆపద సమయంలో అతివలకు అండగా నిజామాబాదు షి టీం బృందం 24 గంటలు అందుబాటులో ఉంటూ సేవలందిస్తుందని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడారు. జిల్లాలో మహిళలు, చిన్నారుల భద్రతకై, రక్షణకై జిల్లా షీ టీం బృందం అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల రక్షణకై విధులను నిర్వర్తిస్తుందని, దుర్గా నవరాత్రి ఉత్సవాలలో రాత్రి సమయాలలో ఆకతాయిలు అల్లరి చేస్తూ మహిళలను వేధించిన సందర్భాలలో రెడ్ హ్యాండెడ్ గా ఈ నెలలో 19 కేసులు నమోదు చేసినట్లు, షీ టీం బృందం ప్రత్యేకంగా రాత్రి సమయాలలో రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాలలో సంచరిస్తూ మహిళలను వేధిస్తున్న వారిపై దృష్టి సారించిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నిజామాబాదు షీ టీం బృందాలు యువతులకు , విద్యార్థిని విద్యార్థులకు, పని స్థలాలలో మహిళలకు ప్రత్యేకంగా 26 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి చైతన్య పరచడం జరుగుతుందని, ఈ సందర్భంగా సెప్టెంబర్ నెలలో షీ టీం బృందాల ద్వారా 11 ఈ పెట్టీ కేసుల నమోదు చేయడం జరిగిందని తెలిపారు. షీ టీం బృందాలు గత నెల రోజులలో జిల్లా వ్యాప్తంగా 80 హాట్స్పాట్ల లో తనిఖీ చేయడం జరిగింది, పలు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. షి టీం బృందం సభ్యులు చాకచక్యంగా వ్యవహరిస్తూ నవరాత్రి ఉత్సవాలలో ప్రత్యేక బృందంచే మహిళలకు రక్షణగా, మహిళలు వేధింపులకు గురికాకుండా అడ్డుపడుతూ ఆకతాయిల పట్ల చట్టపరంగా వ్యవహరిస్తూ ఉందని తెలిపారు. 07 కౌన్సిలింగ్ ల ద్వారా కేసులలో పరిష్కారం చూపబడిందని తెలిపారు. ఆపత్కాల సమయంలో నిజామాబాద్ షి టీం బృందాలను 8712659795 నంబర్కు ఫోన్ ద్వారా సంప్రదించాలన్నారు. 26 గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించి మహిళల పట్ల జరిగే నేరాలపై, చైల్డ్ మ్యారేజ్, సైబర్ నేరాలపై, సోషల్ మీడియా నేరాలపై, చిన్నారులకు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ లపై అవగాహనలు కల్పించి చైతన్య పరచడం జరిగిందని తెలియజేశారు. ఈ నెలలో మహిళల సమస్యలతో దాదాపు 07 మొబైల్ ఫోన్ కాల్స్ వచ్చినట్లు వారికి తగిన సమస్య పరిష్కారానికి కృషి చేసినట్లు తెలిపారు. షీ టీం బృందం సభ్యులు మహిళా ఆర్ఎస్ఐ శ్రవంతి, హెడ్ కానిస్టేబుల్లు సుమతి, ఆశయ్యా, కానిస్టేబుల్ లు విగ్నేష్ , శ్రీకాంత్ , నాగరాజు , రేఖా రాణి , హరిత రాణి , రాధిక మరియు మహిళా సిబ్బంది షీ టీం సిబ్బంది పాల్గొన్నారు. మహిళలకు , చిన్నారులకు రక్షణగా నిజామాబాదు పోలీస్ వ్యవస్థ 24 గంటలు అందుబాటులో ఉంటూ సేవలందిస్తుందని హామీ ఇచ్చారు.



# పోచంపాడు గోదావరి పుష్కరాల అభివృద్ధి పనులు ..

## నిధులు కోసం ఎంపీ కేఆర్ సురేష్ రెడ్డి కృషి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్**

శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు పరివాహక ప్రాంతంలో రానున్న గోదావరి పుష్కరాల అభివృద్ధి పనుల కోసం ఎంపీ కేఆర్ సురేష్ రెడ్డి కృషి చేస్తున్నారు. ఈ మేరకు కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షేఖావత్ కు కూడా లేఖ రాశారు. ప్రసాద్ (తీర్థయాత్ర పునరుజ్జీవనం మరియు ఆధ్యాత్మిక వృద్ధి డ్రైవ్) పథకం కింద నిధుల కేటాయింపు 2026/27 సంవత్సరంలో గోదావరి పుష్కరాలు జరగనున్నాయి. లక్షలాది మంది యాత్రికులు ఇక్కడకు వస్తారు. నిజామాబాద్ జిల్లాలోని శ్రీ రామ్ సాగర్ ప్రాజెక్ట్ వద్ద సహాయక మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తున్నట్లుగా తెలిపారు.



# ముస్తాబాద్ ఎంపీపీ స్థానం బీజేపీదే కావాలి

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

స్థానిక సంస్థల ఎన్నికల్లో ముస్తాబాద్ ఎంపీపీ స్థానాన్ని కైవసం చేసుకునేలా కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి బిజెపి ప్రతిపాదిత ఎంపీటీసీలను జెడ్పిటిసిని గెలిపించాలని మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఒక ప్రైవేట్ గార్డెన్ లో జరిగిన ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల ప్రభారీలు మరియు భూత అధ్యక్షులు ఆ పై స్థాయి నాయకుల సమావేశంలో నియమావళి అభ్యర్థుల యొక్క జాబితా రిజర్వేషన్లు పరిశీలన ఎన్నికలకు సంసిద్ధం చేసే దిశగాచర్చించారు. బిజెపి అన్ని సీట్లలో పోటీ చేసి, విజయం సాధించే దిశగా ముందుకు వెళుతుందని, కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు జరిగాయని, దీనికి ఉదాహరణగా పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పిటిసి ప్రబారి దేవసాని కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బుచ్చెల్లి మహేశ్వరి, మీస శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఎం పోటీకి కార్యకర్తలు సిద్ధం కావాలి.

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జిఎస్ గోపి పిలుపు.

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

ఎంపీటీసీ, జడ్పీటీసీ,సర్పంచుల ఎన్నికల్లో సీపీఎం కార్యకర్తలు పోటీ చేసేందుకు సిద్ధం కావాలని జి. ఎస్. గోపి అన్నారు.ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఎర్ర జెండాకు ప్రజలు మద్దతుగా నిలవాలని, పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రశ్నించే ఎర్రజెండా నాయకులను గెలిపించుకుంటే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ప్రజానీకానికి పిలుపునిచ్చారు.అమరచింత సిపిఎం మండల కమిటీ సమావేశం కామ్రేడ్ డి. నరసింహ అధ్యక్షతన జి.ఎస్. భవనంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జిఎస్ గోపి మాట్లాడుతూ మండలంలోని ఎంపీటీసీలు, జడ్పిటిసికి పోటీ చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు బి. వెంకటేష్, ఆర్. ఎన్. రమేష్, ఎస్. అజయ్ టీ. రాఘవేంద్ర శ్రీను శంకర్ లు పాల్గొన్నారు



# గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండలం వన్నెల్( బి) గ్రామ శివారులో గల వరద కాలువలో లభ్యమైన గుర్తుతెలియని మగ వ్యక్తి మృతదేహాన్ని గుర్తుపట్టిన వారు సమాచారం ఇవ్వాలని శనివారము ఎస్సై శైలేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు 30-40 సం. మధ్యలో ఉండి, నలుపు రంగు ప్యాంటు, మరియు తెలుపు రంగు గల ఫుల్ చొక్కా వేసుకొని కుడి చేతికి నలుపు రంగు దారం కలిగి ఉన్నాడని, చామన చాయ మొఖం, నల్లటి వెంట్రుకలు ఉన్నాయని, ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ లో నిల్వ ఉంచినట్లుగా తెలిపారు. ఆర్మూర్ సీఐ 8712659859, ఎస్సై 8712659860 సెల్ నంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు.

# ధాడి చేసిన వారిపై కేసు నమోదు.

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత మండలం చిన్నకడుమూరు గ్రామం లో నిన్న శుక్రవారం రోజున చిన్న కడుమూరు గ్రామానికి చెందిన ఎం. డి.అహ్మద్ పాషా అను వ్యక్తి గ్రామానికి వెళ్లి తిరిగి రాత్రి 11:30 గంటల సమయంలో తన ఇంటికి వస్తుండగా చిన్నకడుమూరు గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నాగిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులు చిన్నపిల్లలతో గొడవ పెట్టుకొని, చేతులతో కొడుతుండగా అది చూసిన అహ్మద్ పాషా విడిపించడానికి వెళ్లగా అతనిపై నాగిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన వ్యక్తులు కత్తితో దాడి చేయగా అహ్మద్ పాషా గట్టిగా అరువగా అట్టి అరుపులకు గ్రామస్తులు రావడం గమనించి పారిపోగా రక్తపు గాయాలు అహ్మద్ పాషాను వెంటనే ఆత్మకూరులోని ప్రభుత్వ దావఖానకు తరలించి చికిత్స అందించారు. నిందితులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ. స్వాతి తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను

# గెలిపించుకుందాం

## మార్కెట్ చైర్మన్ ఎం.డి రహిమతుల్లా.

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆత్మకూరు వనపర్తి జిల్లా.**

రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆశీస్సులతో గెలిపించుకుంటామని అన్నారు.ఈ సందర్భంగా ఆత్మకూరు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల మండల స్థాయి సమావేశానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని కార్యకర్తలకు దిశనిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలన ద్వారా ప్రజలకు అందించిన అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని అన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వారితో ఓట్లను వేయించుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై బి ఆర్. ఎస్, బిజెపి పార్టీలు చేస్తున్న అసత్య ఆరోపణలను, విష ప్రచారాలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తిప్పి కొట్టాలని అన్నారు. జడ్పీటీసీ, ఎంపీటిసి బి ఫాం లాను మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి, అధిష్టానం, పార్టీ పెద్దలు, పార్టీ టికెట్ ఎవరికీ ఇచ్చినా వారి గెలుపు కోసం అందరం సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాయిచూర్ పరమేష్, పట్టణ అధ్యక్షుడు నల్లగొండ శీను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తులసిరాజు యాదవ్, మూలమల్ల ప్రతాప్ రెడ్డి, వెంకట్ నరసింహారావు,దామోదర్, జూరాల మహిమూద్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ జాగృతి వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా డాక్టర్ వై. వెంకట మూర్తి ఎన్నిక పట్ల హర్షం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అధ్యక్షతన తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర అనుబంధ సంఘాల అధ్యక్షులను ప్రకటించడం జరిగింది. ఈ కార్యవర్గంలో మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు సంఘ సేవకులు డాక్టర్ వై వెంకట మూర్తి తెలంగాణ జాగృతి రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షునిగా ఎన్నుకోవడం పట్ల తెలంగాణ ఉద్యమకారులు మహబూబ్ నగర్ జిల్లా వైద్యులు తెలంగాణ రాష్ట్ర డెంటల్ డాక్టర్ అసోసియేషన్ తోపాటు జిల్లా కవులు కళాకారులు తెలంగాణ జాగృతి కార్యకర్తలు హర్ష వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ జాగృతి నాయకులు సయ్యద్ కలాం పాషా మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్రమే ఏకైక లక్ష్యంగా 2001 నుండి తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూ కవితక్క ఆదేశించిన కార్యక్రమాల్లో పాల్గొంటూ కవితకు అత్యంత సన్నిహితుడిగా పేరు పొందారు. 2012 నుండి తెలంగాణ జాగృతి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడిగా జాగృతిని బలోపేతం చేస్తూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ముందుకు తీసుకెళ్లారు జిల్లాలో నిరుద్యోగులకు ఉపాధి కల్పనలో భాగంగా పాలమూరు పట్టణంలో జాగృతి ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ సంస్థలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి చూపించారు గ్రహణం వల్ల అంగవైకల్యం కలిగిన చిన్నారులకు వెయ్యి మందికి పైగా చిన్నారులకు ఉచిత శాస్త్ర చికిత్స చేయించారు గ్రామీణ ప్రాంతాలలో దంత సమస్యల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు స్కూల్ విద్యార్థులకు ఉచిత వైద్యం శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించారు. తెలంగాణ డాక్టర్ అసోసియేషన్ జాక్ జేఏసీ ఏర్పాటుచేసి వైద్యులను తెలంగాణ ఉద్యమంలో భాగస్వాములు చేశారు. వీరి సేవలను గుర్తించి కవితక్క తెలంగాణ రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షుడిగా నియమించడం పట్ల పాలమూరు మేధావులు పుర ప్రముఖులు, కవులు, కళాకారులు, జాగృతి నాయకులు అభినందనలు తెలిపారు.




GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/5332
సమయజ్యోతి
ప్రతీ అక్షరం - ప్రజలకోసం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# కరూర్ లాంటి ఘటనలు ఆపలేమా ?

దేశంలో రాజకీయ పార్టీల కార్యకలాపాలు నానాటికీ శృతి మించుతున్నాయి. ప్రజల ప్రాణాలంటే లెక్క లేకుండా పోయింది. ప్రజలను ఏమార్చడం, సెంటిమెంట్లను రెచ్చగొట్టడం, అధికారం సంపాదించడం అలవాటు చేసుకున్నారు. ఈ క్రమంలో రాజకీయ పార్టీల విన్యాసాలు ప్రజల ప్రాణాల మీదకు తెస్తున్నాయి. కరూర్ ఘటనపై మద్రాస్ హైకోర్టు సిట్‌ను వేసింది. దర్యాప్తు జరిపి నిజానిజాలు వెలికి తీసినా అందుకు కారకులైన ఆ పార్టీ వారిమీద ఎలాంటి చర్యలు ఉంటాయన్నది వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. గతంలో ఇలాంటి ఘటనలు చూశాం. ఎపిలో చంద్ర బాబు హయాంలో గోదావరి పుష్కరాల సందర్భంగా పదుల సంఖ్యలో చని పోయారు. జగన్ మొన్నటికి మొన్నర్యాలీలో ఒకరిద్దరు చని పోయారు. రాజకీయ నేతల హత్యలుగా వీటిని పరిగణించి చర్యలు తీసుకుని ఉంటే కరూర్ ఘటన జరిగివుండేది కాదు. భారీగా బహిరంగ సభలు నిర్వహించడం, ర్యాలీలు చేపట్టడం వల్ల ప్రజల ప్రాణాలు పోతు న్నాయి. అయినా ఆయా పార్ఈల నేతల్ల్లో కించిత్తు కూడా పశ్చాత్తాపం లేదు. తమిళనాడు కరూర్‌లో టివికె నాయకుడు, సినీ నటుడు విజయ్ సభలో చోటుచేసుకున్న మహా విషాదం మాటలకందనిది. నిర్వాహకుల భద్రతా లోపాలే తొక్కిసలాటగా మారి 41 మంది ప్రాణాలను బలిగొనడం ఏమాత్రం క్షంతవ్యం కాదు. ఇలాంటి ర్యాలీలు చేపట్టి ఏం ఉద్ధరిస్తారన్నది ప్రజలు కూడా ఆలో చించాలి. వీరంతా మన ఓట్లను కొల్లగొట్టే యంత్రాలని గుర్తించాలి. మన దగ్గర ఓటు ఆయుధం ఉందని గుర్తించి మసలుకోవాలి. నటుడు విజయ్‌ను చూడడానికి వచ్చిన 41మంది చనిపోతే ఆ కుటుంబాలు ఏం కావాలి. తీవ్రంగా గాయపడిన 80 మందిలో ఐదుగురి పరిస్థితి నేటికీ విషమంగానే ఉంది. ప్రాణాలు కోల్పోయిన, గాయపడిన వారంతా అణగారిన వర్గాలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన వారే. వారిని ఆదుకునేందుకు ఎలాంటి ప్రణాళిక ఉందో చెప్పడం లేదు. వారి కుటుంబాలకు భరోసా ఎవరు ఇస్తారో చెప్పడం లేదు. పోలీసులు ఇలాంటి ర్యాలీలకు అనుమతి ఇచ్చేముందు ఎందుకు ఆలోచించరన్నది కూడా ముఖ్యమే. హీరో విజయ్ వచ్చే ఏడాది జరగనున్న ఎన్నికల కోసం ఈ నెల 13 నుంచి రాష్ట్రవ్యాప్తంగా వీకెండ్ రోడ్ షోలు ప్రారంభించారు. విజయ్ ను చూసేందుకు అత్యధిక సంఖ్యలో సభలకు తరలివస్తున్నారు. వారికి తగిన భద్రత కల్పించడం, వారు ఇళ్లకు క్షేమంగా చేరుకునేలా ఏర్పాట్లు చేయడం నిర్వాహకుల బాధ్యత. అలాంటి బాధ్యతలను గాలికి వదిలేయడంతో తొక్కిసలాట ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. తమ పార్టీపై పోలీసులు ఆంక్షలు విధిస్తున్నారంటూ టివికె పార్టీ చేస్తున్న వాదనలో నిజం లేదు. ఎందుకంటే ఇలాంటి ర్యాలీలు నిర్వహించి ఏం చేస్తా రన్నది చెప్పాలి. తగిన భద్రతా ప్రమాణాలు పాటించడం లేదని, ఆస్తుల విధ్వంసం చేస్తున్న వారిపై నిర్వాహకులకు నియంత్రణ ఉండటం లేదంటూ తమిళనాడు ప్రభుత్వం మద్రాసు హైకోర్టులో నాలుగు రోజుల క్రితమే వాదనలు వినిపించాయి. ఆస్తినష్టం జరగకుండా ముందస్తుగా సభల నిర్వాహకుల నుంచి డిపాజిట్లు వసూలు చేయాలంటూ హైకోర్టు ఆదేశించింది. బహిరంగ సభలు, ఊరేగింపులు తదితర సందర్భాల్లో మార్గదర్శకాలపై నివేదిక సమర్పించాలంటూ ధర్మాసనం ఆదేశించినా, సరైన జాగ్రత్తలు తీసుకోలేదనడానికి కరూర్ ఉదంతమే సాక్ష్యం. కరూరులో అభిమానులు రాత్రి 7.30 గంటలకు విజయ్ వచ్చేవరకూ ఎండలో, కనీసం తాగునీళ్లిచ్చే దిక్కులేక, ఆహారం లేక అలమటించాల్సి వచ్చింది. 10 వేల మంది సభకు వస్తారని నిర్వాహకులు అనుమతి తీసుకుని, 30 వేల మందికిపైనే మూడు జిల్లాల నుంచి సమీకరించారు. విజయ్ ను దగ్గర నుంచి చూడాలంటూ కొందరు అభిమానులు చెట్టు ఎక్కగా, ఆ చెట్టు కొమ్మ విరిగిపడటమే తొక్కిసలాటకు కారణమని చెబుతున్నారు. నీరసంగా ఉన్న అభిమానుల కోసం విజరు తన కాన్వాయ్ నుంచి నీళ్ల సీసాలు విసరడం, కొందరు అత్యుత్సాహంతో కాన్వాయ్ వద్దకు తోసుకెళ్లడమూ గందరగోళానికి కారణ మైందంటున్నారు. భారీ సంఖ్యలో అభిమానులు చేరుకోవడం, నిర్వాహకులు, స్థానిక అధికారుల మధ్య గందరగోళం, నిర్వహణా లోపమే ఘటనకు ప్రధాన కారణం. వెనువెంటనే సంఘటనా స్థలానికి సిఎం వచ్చి, పరామర్శించడం, ప్రభుత్వ యంత్రాంగాన్ని పరుగులు పెట్టించడం, మృతదేహాలకు వెంటనే పోస్టుమార్టం నిర్వహించి కుటుంబాలకు అందించడం, నష్టపరిహారం ప్రకటించడం ఉపశమనం కలిగించేవే! రాష్ట్రప్రభుత్వం ఏర్పాటుచేసిన జస్టిస్ అరుణా జగదీశన్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ ఇప్పటికే క్షేత్రస్థాయిలో పర్యటిస్తోంది. పరిహారం ప్రకటించిన విజయ్ బాధిత కుటుంబాలను పరామర్శించ కుండా వెనుదిరగడమూ చర్చనీయాంశమైంది. దీనిని మద్రాస్ హైకోర్టు కూడా తప్పు పట్టింది. ఇక వారే సిబిఐ విచారణ కోరడం మరీ దారుణం. ఆయన కానీ, వారి పార్టీ నాయకులు గానీ క్షతగాత్రులకు వైద్యమందించిన ఆసుపత్రులకైనా వెళ్లకపోవడం శోచనీయం. రాజకీయ సభలైనా, మతపరమైనవైనా, ఏ కార్యక్రమమైనా? అక్కడికి వచ్చే ప్రజల ప్రాణాలను కాపాడి, క్షేమంగా ఇళ్లకు చేర్చాల్సిన బాధ్యత నిర్వాహకులదే. ఇరుకుగా ఉండే ప్రదేశాలను జనాకర్షణ కలిగిన నేతల భారీ సభల కోసం, రోడ్‌షోల కోసం వినియోగించకుండా, విశాల ప్రదేశాల్లోనే సభలు నిర్వహించేలా చూడటం అవసరం. పదుల సంఖ్యలో అమాయక ప్రజల మరణానికి కారణమైన ఇటువంటి తొక్కిసలాట ఘటనల సందర్భంగా జరిగిన నిర్వహణ వైఫల్యాలు, పాలనా యంత్రాంగం లోపాలు వంటివి సమీక్షించి, తగు చర్యలు తీసుకోవడం ద్వారా ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి. మద్రాస్ హైకోర్టు సూచనల మేరకు ఇలాంటి ర్యాలీలపై నిషేధం విధించాలి. అప్పుడే కొంతవరకైనా మేలు కలుగుతుంది. జనాలు కూడా వేలం వెర్రిలాగా ర్యాలీలకు, సభలకు వెళ్లకుండా ఉండడం కూడా మంచిది.

# బోధన ఒక వృత్తి కాదు, జీవన విధానం




సమయజ్యోతి ప్రత్యేకం తెలుగు దినపత్రిక

అన్ని వృత్తులలో కెల్లా ఉపాధ్యాయ వృత్తి పవిత్రత గలది. ఈ వృత్తి లో వున్న గౌరవం,అంకిత భావం మరే వృత్తి లో లేదు. సమాజానికి స్ఫూర్తి మార్గ దర్శి ఉపాధ్యాయుడే.

బోధన ఒక వృత్తి కాదని, జీవన ధర్మం లేదా ఒక జీవన విధానమని మన ప్రధాని నరేంద్ర మోడీజీ చాలా సందర్భాల్లో అంటుంటారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న మార్పులకు అనుగుణంగా అర్థం చేసుకొని కొత్త తరాన్ని సిద్ధం చేయడం, మార్గనిర్దేశం చేయడం ఉపాధ్యాయులదే. దేశానికి సంబంధించిన విషయాలపై, సమస్యలపై విమర్శనాత్మకంగా ఆలోచించేలా విద్యార్థులను ప్రోత్సహించేది ఉపాధ్యాయులే అందుకే సమాజంలో ఉపాధ్యాయ వర్గానికి అదిక గౌరవం ఉంటుంది. ఉపాధ్యాయుల సంకల్పం చిత్తశుద్ధి సమాజానికి పునాది. జ్ఞానం మరియు జ్ఞానం యొక్క నిజమైన చిహ్నం, ఉపాధ్యాయులు

అయినందునే విద్యార్థులను వారి భవిష్యత్తు కోసం పోషించు కుంటారు, సిద్ధం చేస్తారు. అజ్ఞానం వల్ల చీకటి పడిన ప్రపంచానికి జ్ఞానమనే కాంతికి మూలం. విద్యార్థుల జీవితాల్లో మరియు సమాజ నిర్మాణంలో ఇంత కీలకమైన పాత్ర పోషిస్తారు కాబట్టే సంవత్సరానికి ఒక్కసారైనా కృతజ్ఞతలు చెప్పడం కర్తవ్యం. అందుకే ఉపాధ్యాయ దినోత్సవం ప్రతి సంవత్సరం ప్రపంచానికి తెలిసేవిధంగా అక్టోబర్ 5వ తేదీన ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహిస్తున్నారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం 1994 సంవత్సరం నుండి ప్రారంభించబడింది. ఐక్యరాజ్యసమితి అనుబంధ విభాగమైన విద్య, శాస్త్రీయ, మరియు సాంస్కృతిక సంస్థ ,(యునెస్కో) 1966 లో ఉపాధ్యాయ దినోత్సవం గురించి సిఫార్సు చేసింది. ఉపాధ్యాయుల గురించి ప్రపంచంలో మంచి అవగాహన కల్పించుటకు, విద్యార్థులు సమాజాభివృద్ధిలో వారి పాత్ర తెలియజేయుటకు ప్రతి సంవత్సరం వేరు వేరు ఇతివృత్తాల పై దృష్టి పెడుతూ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నది.

ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం ప్రపంచ విద్యా వేత్తలను అభినందించడం, అంచనా వేయడం మరియు మెరుగుపరచడం పై దృష్టి సారిస్తుంది.

యునెస్కో సిఫార్సుల ప్రకారం హక్కులు మరియు బాధ్యతలు తదుపరి ఉపాధ్యాయుల నియామకం, ఉపాధి, బోధనాభ్యసన పరిస్థితుల ప్రమాణాలకు సంబంధించి నిర్దేశించ డం జరుగుతుంది. ప్రపంచ బోధకులను గుర్తించడం, మూల్యాంకనం చేయడం, మెరుగుపరచడం,కేంద్రీకరించడం మరియు అధ్యాపకులలో గుర్తించబడిన సమస్యలను, బోధన అభ్యసన ప్రక్రియ ను పరిగణలోకి తీసుకోవడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం.

అందుకే 19వ శతాబ్దంలో వివిధ దేశాల్లో వివిధ తేదీల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరుపుకుంటారు. ఉదాహరణకు భారతదేశంలో

వ రా జీ రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకుంటారు. గురుపౌర్ణమి రోజున కూడా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నారు. ఆస్ట్రేలియాలో అక్టోబర్ చివరి శుక్రవారం.

అర్జెంటీనాలో సెప్టెంబర్ 11 న జరుపుకుంటారు.

అల్బేనియా లో మార్చి 7న,
అల్జీరియాలో ఫిబ్రవరి 28 న
అర్జెంటీనాలో సెప్టెంబర్ 11 న
భూటాన్ లో మే 2వ తేదీన.

బ్రెజిల్ లో అక్టోబర్ 15 న

ఇలా ప్రపంచంలోని వివిధ దేశాలు ఆయా దేశాల ప్రత్యేకతలను బట్టి ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంతున్నారు.

ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం జరుపుకునే ఈ వేడుకలు ఏదో ఒక ఇతివృత్తంగా జరుపుతారు. ఉదాహరణకు 1996 లో స్వేచ్ఛ లో బోధన యొక్క గుర్తు, 1996 లో ఉన్నత విద్యా బోధన, సిబ్బంది స్థితి.

2018లో విద్యా హక్కు-యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ , ఈ అంశం ద్వారా శిక్షణ పొందిన మరియు అర్హత గల ఉపాధ్యాయులు లేకుండా విద్యపై హక్కులను సాధించలేము అని చెప్పింది.

2019 సంవత్సరంలో ఎంగేజ్మెంట్ టీచర్స్ అనే థీమ్ తో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. 2025 లో సహకార వృత్తిగా భోదనను పునర్నిమియించడం థీమ్ గా జరుపుకుంటారు కరోనా సందర్భంగా 2020లో ప్రపంచవ్యాప్తంగా విద్యారంగం సంక్షోభానికి దారితీసింది... విద్య యొక్క భవిష్యత్తు మరియు బోధన వృత్తిని రూపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిది. ఇలాంటి సవాళ్లను ఎదుర్కొంటూనే ప్రపంచవ్యాప్తంగా విద్యావంతులు సమాజాన్ని గౌరవించ డానికి బోధకులను ప్రోత్సహించడానికి మరియు భవిష్యత్తు యుగాల అవసరాలు తీర్చేవిధంగా ప్రభుత్వాలు కృషి చేయాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా ప్రజలు సహకారం అందించి నప్పుడే విద్యా రంగానికి పూర్వవైభవం వస్తుందని చెప్పవచ్చును.. ఆ దిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ లో విద్యా రంగానికి అదిక నిధులు కేటాయించడం చేయాలి. ఉపాధ్యాయుల యొక్క గౌరవం ని మరింతగా పెంచాలి. వారు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించడం జరగాలి. సమాజానికి మార్గదర్శి ఉపాధ్యాయుడే అనే విశయం అక్షర సత్యం.

కామిడి సతీష్ రెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా.....9848445134

(అక్టోబర్ 5, ప్రపంచం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగాలి) తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం

## మాజీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అమర్ కుమార్ దీక్షిత్, రాష్ట్ర నాయకుడు ఉట్కూరు భాస్కర్

సమయజ్యోతి న్యూస్ కృష్ణ....

నారాయణ పేట జిల్లా

కృష్ణ –మాగనూర్ ఉమ్మడి మండల శాఖ ఆధ్వర్యంలో కృష్ణ మండల కేంద్రంలోని శంకర మఠంలో శనివారం ఉమ్మడి మండల అధ్యక్షుడు నల్లె నర్సప్ప అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సన్నాహక సమావేశాన్ని ఉద్దేశించి అమర్ కుమార్ దీక్షిత్ మరియు భాస్కర్ మాట్లాడుతూ స్థానిక ఎంపీటీసీ, జడ్పీటీసీ,మరియు సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ తరపున ప్రతి స్థానాల్లో అభ్యర్థులు పోటీ చేయాలనీ గ్రామాలల్లో నిబద్ధతగా, సిద్ధాంత పరంగా పార్టీలో పని చేసే వారిని గెలిపించడానికి ఓటర్లు సిద్ధంగా ఉన్నారని గ్రామాల్లో జరుగుతున్న ప్రతి అభివృద్ధి పనికి కేంద్రం నేరుగా గ్రామ పంచాయతీ లకు నిధులు ఇస్తున్నందున దేశ హితం కోసం పని చేస్తున్న బీజేపీ ప్రధాని నరేంద్ర మోది పట్ల ప్రజలు సానుకూలంగా ఉన్నారు అని అన్నారు. కావున ప్రతి ఎంపీటీసీ పరిది లో ఉన్న నాయకులు కార్యకర్తలు ప్రతేక సమావేశాలు నిర్వహించకుని అభ్యర్థుల పేర్లను మండల శాఖ ఇవ్వాలని సూచించారు. అధ్యక్షుడు నల్లె నరసప్ప మాట్లాడుతూ నాయకులు కార్యకర్తలు ఎన్ని విభేదాలు ఉన్న వాటిని పక్కనపెట్టి సమన్వయంతో బిజెపి అభ్యర్థులను గెలిపి లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. జిల్లా నూతన కమిటీలో ఎన్నుకోబడ్డ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాం రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు కర్నె స్వామి, కార్యదర్శి కనకరాజు నూతనంగా భాధ్యతలు సీకారించిన సందర్భంగా ఉమ్మడి మండల శాఖ తరపున సన్మానించడం జరిగింది. ఈ సన్నహాక సమావేశంలో జిల్లా మాజీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు దేవరింటి నర్సింహా రెడ్డి, మక్తల్ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, మాజీ అధ్యక్షులు జెగిలి ఊసేనాప్, ఉట్కూరు



అధ్యక్షులు చంద్రశేఖర్, మాజీ అధ్యక్షులు రమేష్,ప్రధాన కార్యదర్శులు డి రాఘవేంద్ర, కరిమని తిమ్మప్ప,అయోధ్య కరసేవకులు నాగరాజ్ కుల్కర్ని, ఉపాధ్యక్షులు వడ్ల మరెప్ప, డీకే కిష్టప్ప,బీజేవైఎం నాయకులు సంజీవ్ రెడ్డి గౌడ,సుధాకర్ రెడ్డి గౌడ, మల్రెడ్డి గౌడ, యంకప్ప కార్యదర్శి యంకప్ప గౌడ, శంకరాయ్య శెట్టి, మరెప్ప,, నారాయణ భట్,శంక్రప్ప,మాజీ సర్పంచ్ గుంతలు హన్మంత్రాయ, జెంసేర్ నర్సింగ్,ఉపసర్పంచ్ తిమ్మప్ప, బూత్ అధ్యక్షులు రాజు, పంతిగి చిన్న, గుండెల మహేష్ ఈశప్ప, మనివర్ధన్ శ్రీనందు తదితరులు పాల్గొన్నారు.

# కంది శ్రీనివాస రెడ్డి నేతృత్వంలో సన్నాహక సమావేశం

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :

స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక జడ్పీటీసీ,యంపీటీసీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుదని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి ధీమా వ్యక్తం చేసారు. శనివారం తన క్యాంపు కార్యాలయంలోని సమావేశమందిరంలో మండలాల ముఖ్యనాయకులు,కార్యకర్తలతో విడివిడిగా సమావేశమయ్యారు. బేల,భోరజ్,జైనథ్ మండల నాయకుల భేటీలో పలు అంశాలపై చర్చించారు. పోటీకి సిద్దంగా ఉండే ఆశావహులు వారికి ఆయా ప్రాంతాలలో ఉన్న బలాబలాలపై సమీక్ష జరిపారు. జడ్పీటీసీ,యంపీటీసీ లలో ప్రతీ స్థానం నుండి కొందరి ఆశావహుల పేర్లు పరిశీలనలోకి తీసుకుని అధిష్టానం సూచనలతో తుది జాబితా ఖరారు చేస్తామన్నారు.



గెలిచే సత్తా ఉన్న అభ్యర్థులకు తప్పకుండా తదిజాబితాలో చోటు దక్కుతుందన్నారు. ఎవరికి టికెట్ లభించినా అంతా కలిసి స్థానిక ఎన్నికల్లో గెలుపేలక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ నియోజకవర్గంలోని బేల,జైనథ్,భోరజ్ మండలాలలకు చెందిన ముఖ్యనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## “వేస్ట్ టు వండర్” ప్రదర్శనను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

వ్యర్థాలను అద్భుతాలు గా మారుస్తూ ట్రైనీ కలెక్టర్ సలోని పర్యవేక్షణలో గాంధీ జయంతి కార్యక్రమాల్లో భాగంగా జిల్లా కేంద్రం ఆదిలాబాద్ లోని గాంధీపార్క్‌లో శనివారం ఏర్పాటు చేసిన “వేస్ట్ టు వండర్” ప్రదర్శనలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది చూపిన సృజనాత్మకత అందరినీ ఆకట్టుకుంది.వాడి పారేసిన నీటి బాటిళ్లు,కూల్‌డ్రింక్ బాటిళు ,,పాడైపోయిన వాహన చక్రాలు తదితర వ్యర్థ వస్తువులను చక్కటి శిల్పాలుగా,ఆకర్షణీయ నమూనాలు గా మార్చి వినూత్నంగా తయారుచేశారు.మున్సిపల్ సిబ్బంది చూపిన అభిరుచి తీరును అందరు ప్రశంసించారు.పర్యావరణ పరిరక్షణకు దోహదపడే ఇలాంటి ప్రదర్శనలు ప్రతి పట్టణంలో ఏర్పాటు కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం ద్వారా “వృథా అనే మాటకు అర్థమే మారిపోతుంది” అనే సందేశం వినూత్నంగా ప్రజల్లోకి వెళ్ళిందని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సీవియన్ రాజు,ఈడి ఎస్సీ కార్పోరేషన్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.





## నేత్రపర్వం.. దుర్గామాతా విగ్రహ మూర్తుల నిమజ్జనోత్సవాలు..

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా నిర్వాహకులు దుర్గామాత విగ్రహమూర్తుల నిమజ్జనోత్సవం నేత్రపర్వంగా నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో హారతి నిరాజనం పలికారు. మార్కండేయ దేవాలయంలోని దుర్గామాత విగ్రహ మూర్తి నిమజ్జన వేడుకల్లో పద్మశాలి సంఘం అధ్యక్షులు తడక బాలకిషన్, కోశాధికారి గౌడ కృష్ణారి, చిట్టి కోశాధికారి శ్రీరామ మనోహర్, సంఘ ప్రతినిధులు ఎనగందుల శంకరు, దొంత బాలరాజు, ఎనగందుల దశరథం, గూడూరి భరతు, బిట్ల దేవానందం, యూత్ సంఘం ప్రతినిధులు బండారి శ్రీకాంత్, గౌడ మహేష్, గౌడ మహేష్ కన్నా, బిట్ల సాయి, గౌడ మల్లేశం, సహదేవ్, తడుక ప్రభాకర్, తడుక శ్రీనివాసు, ఆమంచి సత్యనారాయణ, వంశీ తదితరులు పాల్గొన్నారు.



## కృష్ణ బ్రిడ్జి వద్ద శాశ్వత చెక్‌పోస్ట్ ఏర్పాటు-కృష్ణ ఎస్సై నవీద్

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ.... నారాయణ పేట జిల్లా**

నారాయణపేట జిల్లా కర్ణాటక సరిహద్దుల్లోని కృష్ణ బ్రిడ్జ్ వద్ద 24ి7 పర్మినెంట్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని కృష్ణ ఎస్ఐ నవీద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఉత్తర్వుల మేరకు శనివారం కృష్ణ చెక్‌పోస్ట్ వద్ద సీసీ కెమెరాలు లైటింగ్ 24 గంటల స్విఫ్ట్ ల వారిగా పోలీసులు ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.అలాగే జిల్లాలోకి అనధికార రవాణా, మద్యం, గంజాయి ఇతర చట్ట విరుద్ధంగా జిల్లాలోకి రాకుండా నివారించడానికి మరియు దొంగతనాల నివారణకు చెక్ పోస్ట్ కీలకంగా ఉపయోగపడుతుందని తెలిపారు.ప్రతిరోజు నిరంతరం వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.



# టవర్ ఏర్పాటు చేయించాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కు వినతిపత్రం అందజేసిన గ్రామస్తులు

**సమయజ్యోతి న్యూస్**

**అక్టోబర్ 04 బజార్ హత్నూర్**

నేరడిగొండ మండలంలోని కుప్టి మరియు కుమారి గ్రామంలో బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ రాకపోవడంతో, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు నేరడిగొండలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కి వినతిపత్రం అందజేశారు. గ్రామంలో ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని తమ గ్రామానికి బిఎస్ఎన్ఎల్ 5జి టవర్ ఏర్పాటు చేయించాలని ఎమ్మెల్యేను కోరారు.



# రాష్ట్ర ఎన్నికల సంఘము పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికలకు శిక్షణ కార్యక్రమం.

## పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం (టీఎస్ఈసీ),పంచాయతీ రాజ్ సంస్థల సాధారణ ఎన్నికలకు ఫ్లయింగ్ స్క్వాడ్‌లు (ఎఫ్ఎస్),స్టాటిక్ సర్వైలెన్స్ టీం (ఎస్ఎస్ టీ) లకు శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ లు పాల్గొన్నారు.గ్రామ పంచాయతీలు,ఎంపీటీసీ/జడ్పీటీసీ ఎన్నికలపై శిక్షణా కార్యక్రమం %-% ఎఫ్ఎస్, ఎస్ఎస్ టీ బృందాలకు శిక్షణా నిర్వాహకులు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ లు బృంద సభ్యులకు కీలక మార్గదర్శకాలను అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు,ఎంపీటీసీ,జడ్పీటీసీ స్థాయిలో ఎన్నికల సమయంలో నిష్పక్షపాతంగా,పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఎఫ్ఎస్,ఎస్ఎస్ టీ బృందాలు కీలకంగా వ్యవహరిస్తాయని తెలిపారు.ఈ బృందాలు నియమావళి ఉల్లంఘనలు,అవాంఛనీయ కార్యకలాపాలు,నగదు,మద్యం,బహుమతుల పంపిణీ వంటి అక్రమ చర్యలపై పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని,ప్రజాస్వామ్య విలువలను రక్షించేలా ఈ బృందాలు చురుకుగా పని చేయాలన్నారు.అంతేకాక,ప్రతి బృందం తక్షణ స్పందనతో,నిర్దిష్ట సమాచారంపై చొరవగా స్పందించి,ఎన్నికల ప్రామాణికతను కాపాడాల్సిన బాధ్యత ఉందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు శ్యామలాదేవి,రాజేశ్వర్,ఆర్డిఓ స్రవంతి తదితర ఎన్నికల శాఖ అధికారులు,పోలీస్ విభాగ సిబ్బంది,ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడికి ఆత్మీయ సన్మానం

### చేసిన కృష్ణ మండల పిఆర్టియు టిఎస్ శాఖ

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ.... నారాయణపేట జిల్లా**

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడుగా ముఖ్య మంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సెప్టెంబర్ 5న పురస్కారం అందుకొని, జాతీయ స్థాయిలో బోధనలో ఆట బోమ్మల వినియోగంపై శిక్షణ కార్యక్రమం ముగించుకొని వచ్చిన కృష్ణ మండలంలోని కూస్నీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె నరసింహ ను శనివారం పాఠశాలలో అభినందించి, శుభాకాంక్షలు తెలియజేసి,కృష్ణ మండల పిఆర్టియు టిఎస్ శాఖ తరపున ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దండు శేఖర్,గౌరవ అధ్యక్షుడు యన్ శివరాజ్,ప్రధాన కార్యదర్శి యం ఆర్ అజయ్,కార్యదర్శి వి రామకృష్ణ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంతోషి, నరేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఖాసీం అలీ,జ్యోతి,మండల కార్యవర్గ సభ్యులు అమీర్,అశోక్, అనిత తదితరులు పాల్గొన్నారు.




## మల్టీ లెవెల్ మార్కెటింగ్ పేరుతో మోసం చేసిన ముగ్గురి పై కేసు నమోదు.

### - టూ టౌన్ సిఐ నాగరాజు



**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడితే కఠిన చర్యలు తప్పవని టూటౌన్ సీఐ నాగరాజు హెచ్చరించారు.మల్టీ మార్కెట్ పేరిట మోసం చేసిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.శనివారం టూ టౌన్ లో వివరాలను వెల్లడిస్తూ సింగాపూర్,పంజాబ్ రాష్ట్రంలో ఆరోగ్యానికి సంబంధించిన ప్యాకెట్లను తయారు చేసి జిల్లాలో విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ ఔషధ ఉత్పత్తులు వినియోగిస్తే అన్నిరకాల రోగాలకు పనిచేస్తుందని ప్రజలను న వ ్మ బ ల ు క ొ ం త ు న్నా ర ని తెలిపారు.ఆదిలాబాద్ పట్టణంలో విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారిస్తే వ్యవహారం బయటపడిందన్నారు.జిల్లా కేంద్రంలోని బృందావన్ కాలనీలో నివాసం ఉంటున్న నార్నూర్ కు చెందిన మహేందర్,తాంసి మండలంలోని బండల్ నాగాపూర్ కు చెందిన రాకేష్‌లు విక్రయిస్తున్నట్లు తెలిపారు.వీరిద్దరు ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన ముకుంద్‌రావు వద్ద వీటిని కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు.వీరి వద్ద నుంచి 5 ప్యాకెట్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలియజేశారు.కాగా ఆ ప్యాకెట్లపై ఎంఆర్‌పీ ధర,గుర్తింపు లేబల్,తయారీ తేది,గడువు తేదీ తదితర వివరాలు లేవని అన్నారు.ఒక్కో ప్యాకెట్‌ను రూ.5800 వరకు విక్రయిస్తున్నట్లు చెప్పారు.ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బాల్కొండ లో నేత్రపర్వంగా బతుకమ్మ వేడుకలు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండల కేంద్రంలో శనివారం మహిళలు తెలంగాణ సాంప్రదాయ బతుకమ్మ వేడుకలను నేత్రపర్వంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి రజనీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకల ఏర్పాట్లు జరిపారు. ఎస్సై శైలేందర్, బతుకమ్మ వేడుకల సందర్భంగా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఏలాంటి అవాంచనీయ సంఘటన తలెత్తకుండా పలు జాగ్రత్తలు చేపట్టారు.





# మోత్కూర్‌లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఘనంగా విజయదశమి ఉత్సవాలు





**దోమ, సమయజ్యోతి ప్రతినిధి, అక్టోబర్, 4, 2005,**

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపనకు 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా, మోత్కూర్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జంగం నాగయ్య, వక్తగా పాలమూరు విభాగ సహ కార్యవాహ అనంత రెడ్డి, హాజరయ్యారు.ఈ సందర్భంగా అనంత రెడ్డి, మాట్లాడుతూ "వ్యక్తి నిర్మాణం ద్వారానే దేశ నిర్మాణం సాధ్యమవుతుంది" అని పేర్కొన్నారు. అలాగే సంఘ్ శతాబ్ది వేడుకల సందర్భంగా నిర్ణయించిన పంచ పరివర్తన నియమాలు అయిన సామాజిక సమరసత పర్యావరణ పరిరక్షణ కుటుంబ ప్రబోధన్‌స్వదేశీ భావన పౌర నియమావళివిషయాలపై వివరంగా ఉపన్యాసం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయదశమి ఉత్సవాన్ని విజయవంతం చేశారు...

## అభివృద్ధి పేరిట రాజన్న ఆలయాన్ని మూసేస్తే ఊరుకోం

### : బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం పునర్నిర్మాణంలో భాగంగా రాజన్న ఆలయాన్ని మూసివేస్తే ఊరుకునేది లేదని బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డిబోయిన గోపి పేర్కొన్నారు. వేములవాడ రూరల్ బిజెపి పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలయ అభివృద్ధి పేరిట ఆలయాన్ని మూసివేసే పెద్ద కుట్ర జరుగుతుందని ఇది హిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని అన్నారు. సుమారు వందల కోట్లతో కాశి, ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయాల పునర్నిర్మానంలో అభివృద్ధి పనులు చేసినప్పుడు భక్తులకు దర్శనాలు నిలిపి వేయలేదని, మరి రాజన్న ఆలయంలో దర్శనాలు ఎందుకు బంద్ చేస్తున్నారని ప్రశ్నించారు. అంతేకాకుండా ఎక్కడైనా ముస్లిం మసీదులలో హిందువుల యొక్క సమాధులు ఉన్నాయా, మరి రాజన్న ఆలయంలో దర్గా ఎందుకని, వెంటనే పునర్నిర్మాణంలో భాగంగా దర్గాను ప్రత్యేక చోటుకు తరలించాలని లేకుంటే బిజెపి పక్షాన ఉద్యమిస్తామని వ్యాఖ్యానించారు. బిజెపి ఎప్పుడూ కూడా ఆలయాల అభివృద్ధికి వ్యతిరేకం కాదని, ప్రభుత్వం హిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించకుండా అభివృద్ధి పనులు చేసుకుంటూ పోవాలని సూచించారు. లేకుంటే రానున్న రోజుల్లో వేలాదిమంది హిందూ సోదరులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి, సిరికొండ శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం, జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్రావు వేములవాడ అర్బన్ మండలం అధ్యక్షులు బురుగుపల్లి పరమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పంటలను రక్షించేందుకు విద్యుత్ కంచెలు ఏర్పాటు చేయవద్దు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి.....

**దోమ, సమయజ్యోతి ప్రతినిధి, అక్టోబర్, 4, 2025,**


అడవి పందుల సమస్యపై రైతులకు అవగాహన,పరిగి పట్టణంలోని ప్రజా భవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో రైతులతో సమావేశం నిర్వహించిన పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి పంట పొలాల చుట్టూ విద్యుత్ కంచెలు ఏర్పాటు చేయవద్దని రైతులకు సూచించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తెలిపారు."అడవి పందులు గ్రామాల్లోకి వచ్చి పంటలను పాడుచేస్తున్న సందర్భాల్లో చట్టబద్ధమైన మార్గాల్లోనే వాటిని అంతం చేయాలి. పంటలను కాపాడుకునేందుకు విద్యుత్ కంచెలు ఏర్పాటు చేయడం రైతుల ప్రాణాలకే ముప్పు అవుతోంది," అని హెచ్చరించారు.పరిగి నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు సుమారు ఆరుగురు రైతులు విద్యుత్ కంచెలకు బలైనట్లు పేర్కొన్నారు.తమ పంటను కాపాడుకునే క్రమంలో రైతులు ఏర్పాటు చేసిన విద్యుత్ వైర్లు, పక్క పొలాల రైతుల ప్రాణాలను కూడా తీసుకుంటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు."ఇకముందు విద్యుత్ కంచెలు ఏర్పాటు చేసి ప్రమాదాలు కలిగిస్తే, సంబంధిత రైతులపై కఠిన చర్యలు తీసుకుంటాం," అని హెచ్చరించారు.అదే సమయంలో, అడవి పందుల వల్ల నష్టపోతున్న రైతులు చట్టబద్ధ మార్గంలో దరఖాస్తు చేసి అటవీ శాఖ ద్వారా హంటర్లను, (షూటర్లను) నియమించుకోవచ్చని చెప్పారు.రైతులు తమ గ్రామంలోని స్పెషల్ ఆఫీసర్ లేదా పంచాయతీ కార్యదర్శి సంతకంతో దరఖాస్తు సమర్పిస్తే, డీఎఫ్ఓ కార్యాలయం ద్వారా చర్యలు తీసుకుంటారని తెలిపారు.రైతులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పంట పొలాలను రక్షించుకోవాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు.....



## జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి రద్దు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.....

**వికారాబాద్, సమయజ్యోతి ప్రతినిధి, అక్టోబర్, 4, 2025,**

వికారాబాద్‌జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న కారణంగా, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రకటించారు.ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు ః "జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడదు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత మళ్లీ సాధారణ విధంగా ప్రజావాణి ప్రారంభమవుతుంది" అని స్పష్టం చేశారు.అలాగే ప్రజలు ఈ నిర్ణయాన్ని గమనించి సహకరించాలని, ఫిర్యాదులు ఇవ్వడానికి కలెక్టరేట్ లేదా ఇతర కార్యాలయాలకు రావద్దని విజ్ఞప్తి చేశారు....



## వికారాబాద్ జడ్పీ చైర్మన్ పదవి బీఆర్ఎస్ ఖాతాలోనే మాజీ ఎమ్మెల్యేలు....

**వికారాబాద్, సమయజ్యోతి ప్రతినిధి, అక్టోబర్, 4, 2025,**

జిల్లా మాజీ ఎమ్మెల్యేల భేటీ, రాజకీయ పరిణామాలపై చర్చ,వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ నివాసంలో ఈరోజు జిల్లా మాజీ ఎమ్మెల్యేల భేటీ జరిగింది.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు నరేందర్ రెడ్డి, కొప్పుల మహేష్ రెడ్డి, మరియు పైలెట్ రోహిత్ రెడ్డి పాల్గొన్నారు.విజయదశమి సందర్భంగా ఒకరికొకరు జమ్మి పెట్టుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం వికారాబాద్ జిల్లా ప్రస్తుత రాజకీయ పరిణామాలు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహం పై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ "వికారాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ పదవి బీఆర్ఎస్ ఖాతాలోనే ఉంటుందని మేము నమ్ముతున్నాము" అని స్పష్టం చేశారు.అలాగే త్వరలోనే మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారిని కలిసి తదుపరి వ్యూహంపై చర్చిస్తామని తెలిపారు....



## వికారాబాద్ మండలం లాల్‌సింగ్ తండాలో యువతి ఆత్మహత్య....

### ప్రేమ వ్యవహారంలో విషాద ఘటన...

**వికారాబాద్, సమయజ్యోతి ప్రతినిధి, అక్టోబర్, 4, 2025,**



వికారాబాద్ మండలం లాల్‌సింగ్ తండాలో దుర్ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన యువతి నందిని ఆత్మహత్య చేసుకుంది.తెలుసుకున్న వివరాల ప్రకారం అదే గ్రామానికి చెందిన యువకుడు నరేష్‌తో ప్రేమలో ఉన్న నందిని, పెళ్లి జరిగే అవకాశాలపై ఆందోళనతో ఆవేదనకు గురై ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు సమాచారం.ఇద్దరిదీ ఒకే గ్రామం కాగా, నిన్న పెద్దల సమక్షంలో ప్రేమ వ్యవహారంపై పంచాయతీ జరిగినట్లు గ్రామస్థులు తెలిపారు.ఈ ఘటనపై పోలీసు విచారణ కొనసాగుతోంది....

## దుర్గామాత లడ్డు రూ 53000 సొంతం చేసుకున్న చాకలి గోపాల్



**నారాయణఖేడ్ (సమయజ్యోతి ప్రతినిధి) అక్టోబర్ 4**

నారాయణఖేడ్ మండలంలోని సంజీవన్ రావ్ పేట్ గ్రామంలో దుర్గామాత వద్ద శరన్నవరాత్రుల పూజలందుకున్న లడ్డును వేలంపాట వేయగా గ్రామానికి చెందిన చాకలి గోపాల్ 53000 వేలం పాట పాడి లడ్డు దక్కించుకున్నారు. అమ్మవారి లడ్డును కుటుంబ సమేతంగా స్వీకరించడం జరిగింది.

## పరిగిలో డిస్టిక్ ప్రీమియర్ లీగ్ ప్రారంభోత్సవం ఘనంగా.....

**పరిగి, సమయజ్యోతి ప్రతినిధి, అక్టోబర్, 4, 2025,**

మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేష్ రెడ్డి, పైలెట్ రోహిత్ రెడ్డి పాల్గొన్నారు.పరిగి పట్టణంలోని మినీ స్టేడియంలో నిర్వహించిన డిస్టిక్ ప్రీమియర్ లీగ్ డి ఎఫ్ ఎల్, ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేష్ రెడ్డి మరియు పైలెట్ రోహిత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు క్రీడాకారులతో కరచాలనం చేసి ప్రోత్సాహం అందించారు. అనంతరం జరిగిన సన్‌రైజర్స్ వర్సెస్ కేకేఆర్ మ్యాచ్‌ను వీక్షించారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, క్రీడా ప్రేమికులు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు....



## కొత్త మద్యం దుకాణాలకు టెండర్లు

### నోటిఫికేషన్ విడుదల చేసిన ఎక్సైజ్ శాఖ

**హైదరాబాద్,అక్టోబర్4(సమయజ్యోతి):**

డిసెంబర్ 1 నుండి తెలంగాణలో ప్రారంభం కానున్న నూతన మద్యం దుకాణాల కోసం రాష్ట్ర ఎక్సైజ్ శాఖ తాజాగా నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నూతన దుకాణాలకు సంబంధించిన దరఖాస్తులు సెప్టెంబర్ 26 నుంచి స్వీకరిస్తున్నారు. ఇప్పటికే శనివారం వరకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 447 దరఖాస్తులు నమోదు అయ్యాయని ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. సోమవారం నుండి దరఖాస్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని సమాచారం ఉంది. మేడ్చల్ యూనిట్ పరిధిలో ఉన్న 118 కొత్త మద్యం దుకాణాల కోసం ఇప్పటివరకు 20 దరఖాస్తులు వచ్చాయని అధికారులు పేర్కొన్నారు. మొత్తం దరఖాస్తుల స్వీకరణ అక్టోబర్ 18 వరకు కొనసాగుతుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2,620 మద్యం దుకాణాలకు నిర్వాహకులను ఎంపిక చేసుకోవడం కోసం అక్టోబర్ 23న లాటరీ పక్రియ నిర్వహించనున్నారు. దరఖాస్తు ఫారంతో పాటు ప్రతి దరఖాస్తుదారు రూ. 3 లక్షల డీడీ లేదా చలాన్ రూపంలో చెల్లించిన రశీదు జతపరచాల్సి ఉంటుంది.ఈ కొత్త దుకాణాల్లో గౌడ కులస్థులకు 15 శాతం, ఎస్సీ కేటగిరీకి 10 శాతం, ఎస్టీ కేటగిరీకి 5 శాతం రిజర్వేషన్లు కేటాయించబడ్డాయి. డీడీలు మరియు చలాన్లను జిల్లా ప్రొహిబిషనర్ / ఎక్సైజ్ అధికారి పేరునే తీయాల్సి ఉంటుంది. రాష్ట్ర వ్యాప్తంగా దరఖాస్తులు, రిజర్వేషన్ల వివరాలు, దరఖాస్తు గైడ్‌లైన్స్‌ను అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరచినట్లు ఎక్సైజ్ శాఖ పేర్కొంది.

## స్పీకర్ చాంబర్‌లో ఎమ్మెల్యేల విచారణ

### విచారణకు హాజరైన గూడెం, బండ్ల

### స్పీకర్ముందు వాదనలు వినిపించిన ఎమ్మెల్యేలు

**హైదరాబాద్,అక్టోబర్4(సమయజ్యోతి):**

తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా మారిన ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో విచారణలు కొనసాగాయి. ఈ నేపథ్యంలో శనివారం చేపట్టిన విచారణ ముగిసింది. విచారణలో భాగంగా పిటిషనర్ల తరపున అడ్వకేట్లు.. ఎమ్మెల్యేలు గూడెం మహిపాల్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డిలను క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఎదుట ఎమ్మెల్యేలు తమ వాదనలు వినిపించారు. ఉదయం నుంచి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చాంబర్లో విచారణ కొనసాగింది. ఈనెల 1వ తేదీన జగరగాల్సిన విచారణ వాయిదా పడటంతో.. ఈ ఇద్దరు ఎమ్మెల్యేలు శనివారంనాటి విచారణకు హాజరయ్యారు. బీఆర్ఎస్‌లో గెలిచి పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యలో సుప్రీంకోర్టును బీఆర్ఎస్ ఆశ్రయించింది. దీంతో విచారణ చేపట్టిన న్యాయస్థానం స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని గడువు విధించింది. ఈ మేరకు పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నోటీసులు జారీ చేశారు. అయితే దానం నాగేందర్, కడియం శ్రీహరి మినహా మిగిలిన 8 మంది ఎమ్మెల్యేలు తాము పార్టీ మారలేదంటూ వివరణ ఇచ్చారు. ఫిర్యాదుదారులు వారు పార్టీ మారని వారికి వ్యతిరేకంగా ఆధారాలు సమర్పించారు. దీనిలో భాగంగా పార్టీ ఫిరాయింపుల కేసులో ఎమ్మెల్యేల విచారణ కొనసాగుతోంది. ఈ మేరకు ఇవాళ ఎమ్మెల్యేలు గూడెం మహిపాల్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డిలు విచారణకు హాజరయ్యారు. కాగా, ఎమ్మెల్యేల విచారణలు ముగిసిన అనంతరం స్పీకర్ ఏ నిర్ణయం తీసుకుంటారు అనేది చర్చనీయాంశంగా మారింది.

# ఆరునెలల్లో టిమ్స్ ఆస్పత్రులు పూర్తి చేయాలి

**-ఆరోగ్యశ్రీ బకాయిలు వెంటనే చెల్లించాలి-లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హరీస్ రావు హెచ్చరిక**

**-పార్టీ నేతలతో కసలి కొత్తపేట టిమ్స్ నిర్మాణాల పరిశీలన**





**హైదరాబాద్,అక్టోబర్4(సమయజ్యోతి):**

బిఆర్ఎస్ హయాంలో గతంలో టిమ్స్ ఆసుపత్రి నిర్మాణాన్ని కేసీఆర్ తలపెట్టారని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. నిర్మాణ పనులను రేవంత్‌రెడ్డి సర్కార్ నత్తనడకన చేస్తోందని విమర్శించారు. కొత్తపేటలో టిమ్స్ భవనాలను పార్టీ ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సుధీర్‌రెడ్డి, వివేకానంద, కాలేరు వెంకటేశ్‌తో కలిసి పరిశీలించారు. పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడతూ.. తమ ప్రభుత్వం ఉండి ఉంటే.. ఇప్పటికే టిమ్స్ పూర్తయ్యేదని చెప్పారు. రాజకీయాలను పక్కనపెట్టి కంటి వెలుగు కార్యక్రమాన్ని కొనసాగించాలన్నారు. రేవంత్‌రెడ్డి సర్కారులో ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకు బకాయిలు పెట్టారని విమర్శించారు. కేసీఆర్ తీసుకొచ్చిన మంచి పనులు ఆపాలనే ఆలోచనలో సీఎం ఉన్నారని దుయ్యబట్టారు. ఆరు నెలల్లోపు టిమ్స్ ఆసుపత్రి నిర్మాణాలు పూర్తి చేయాలని.. లేదంటే పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. హైదరాబాద్ నగరానికి నలు దిక్కులా నిర్మాణంలో ఉన్న టిమ్స్ ఆస్పత్రి భవనాలను ఆరు నెలల్లోపు పూర్తి చేయాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఆరు నెలల్లోపు ఆస్పత్రులు పూర్తి చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హరీశ్‌రావు హెచ్చరించారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మాణం మొదలుపెట్టిన కొత్తపేట టిమ్స్ ఆస్పత్రిని మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సుధీర్ రెడ్డితో పాటు పలువురు నాయకులు పరిశీలించారు. నిర్మాణ పనుల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఎందుకు రెండు సంవత్సరాల నుండి టిమ్స్ ఆసుపత్రి ప్రారంభం కాలేదు. ఆనాడు మేము భూసేకరణ చేసి, టెండర్లు పిలిచి, డిజైన్లు పూర్తి చేసి, 6 అంతస్తుల భవన నిర్మాణం పూర్తి చేసాము.. కానీ ఈ ప్రభుత్వం రెండేళ్లలో 5 ఎ÷–లోర్లు మాత్రమే వేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వమే ఉండి ఉంటే ఈ ఆసుపత్రి గత ఏడాదే ప్రారంభమయ్యి ప్రజలకు సేవలు అందించేది. ఎక్కడ కేసీఆర్‌కు, బీఆర్ఎస్ పార్టీకి పేరు వస్తుందో అని కావాలనే ఈ ఆసుపత్రి నిర్మాణాన్ని స్లో చేస్తున్నారు. ముందు చూపు లేని మంద బుద్ధి కలిగిన నాయకులు కాంగ్రెస్ నాయకులు అని హరీశ్‌రావు విమర్శించారు. కేసీఆర్ హయాంలో మహేశ్వరం నియోజకవర్గంలో రూ.176 కోట్లతో మెడికల్ కాలేజీ, 500 పడకల ఆసుపత్రిని కట్టడానికి జీవో ఇచ్చాం. 27-09-2023 నాడు నేను, సబితక్క కలిసి వెళ్ళి ఆ మెడికల్ కాలేజీకి, 500 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన కూడా చేశాం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మెడికల్ కాలేజీని, 500 పడకల ఆసుపత్రిని రద్దు చేసి ఎల్బీ నగర్ టిమ్స్‌లో విలీనం చేశారు అని హరీశ్‌రావు గుర్తు చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవరంలో రూ.182 కోట్లతో ఇంకో మెడికల్ కాలేజీని కట్టాలని కేసీఆర్ జీవో ఇస్తే, ఈ ప్రభుత్వం అది రద్దు చేసి అల్వాల్ టిమ్స్‌లో కలిపారు. మేడ్చల్ జిల్లాలో ఒక్క మెడికల్ కాలేజీ లేకుండా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసింది అని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీని రూ. 10 లక్షలకు పెంచాను అంటావు.. ఇవాళ ఆసుపత్రుల వాళ్ళు మేము ఆరోగ్యశ్రీ కింద వైద్యం చేయము బంద్ చేస్తాము అని చెప్తున్నారు. నీ పాలన ఎలా ఉంది అంటే.. కాలేజీలు బంద్ చేస్తామని ప్రైవేట్ కాలేజీలు, ఆసుపత్రులు బంద్ చేస్తామని ప్రైవేట్ ఆసుపత్రులు చెప్తున్నాయి. ఆరోగ్యశ్రీకి కేసీఆర్ ప్రభుత్వంలో ఎప్పటికప్పుడు నిధులు ఇచ్చి మంచి వైద్యం అందించాము.. కానీ నువ్వు వచ్చి రూ.1400 కోట్లు ఆరోగ్యశ్రీ కింద బకాయి పెట్టావు. ఇప్పటికైనా ఆరోగ్యశ్రీ నిధులు విడుదల చేసి.. పేదలకు వైద్యం అందే లాగా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# రానున్న ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయాలి



బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం.

పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు:నాశగేశ్వర్ రెడ్డి



**వీణవంక,అక్టోబర్ 04(సమయజ్యోతి,)**

మండలంలో జరిగే జెడ్పిటిసి తో పాటు ఎంపీపీ స్థానాలలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగర వేయడమే లక్ష్యంగా నాయ కులు కార్యకర్తలు గెలుపు దిశగా పనిచేయాలని బీజేపీ రాష్ట్ర వర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం రోజు స్థానిక శిశుమందిర్ పాఠశాల లో మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో జడ్పిటిసి ఎంపి టిసిల ఎన్నికల సన్నాహ సమావేశ కార్య క్రమానికి నాగేశ్వర్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎంపీ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పార్లమెంటు పరిధిలోని మండ లానికి అత్యధిక నిధులు కేటాయించిన సందర్భంగా ప్రజలు స్థానిక సంస్థల ఎలక్షన్లలో బిజెపికి ఓటేయాలని ప్రజలు నిర్ణయించుకున్నారని,భారతీయ జనతా పార్టీ జెండా ఎగర వేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. ప్రజలలో మంచి వాతావరణం ఉన్నదని దాన్ని ఓట్లుగా మలుచుకొని అత్యధిక ఎంపిటిసి జడ్పీటీసీ గెలుపు పునాది వేసుకో వాలని,కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి నరసింహ రాజు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముదిగంటి సాగర్ రెడ్డి, పుప్పాల రఘు, బీజేపీమాజీ మండల అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి, మదుగూరి సమ్మి రెడ్డి, గౌడుగు వినోద్,సిలివేరు గణపతి, అడిచర్ల రాజు,ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, ముత్యాలరవీందర్, భాస్కర్, ఉడుత కుమార్, కొండాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,తిరుపతి రెడ్డి ఎల్లగౌడ్, విజేందర్ రెడ్డి, ప్రభాకర్,దాట్ల వీరస్వామి,వెంకటేష్, లింగారెడ్డి, బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మెట్ పల్లి లో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు..





**మెట్ పల్లి, అక్టోబర్ 04(సమయజ్యోతి )**

తెలంగాణ సాంప్రదాయ పండుగలలో అగ్రగామిగా నిలిచిన బతుకమ్మ వేడుకలు మెట్ పల్లి పట్టణం, గ్రామాల్లో ఘనంగా ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ దసరాకు ఒక రోజు ముందు జరుపగా కానీ జగిత్యాల జిల్లాలోని మెట్ పల్లి పాత తాలుక మండలాల్లో దసరా మరుసటి రోజు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఇక్కడ సద్దుల బతుకమ్మ ఒకే ఇంట్లో కూతుర్లు, కోడళ్ళు కలిసి పండగ నిర్వహించుకోవడం ప్రత్యేకత. ఆడ బిడ్డలతో కలిసి మహిళలు ఉత్సాహంగా జరుపుకున్నారు.పూలతో పూసిన బతుకమ్మ చుట్టూ మహిళలు వలయంగా చేరి పాటలు పాడుతూ, ఆటపాటలతో మురిసిపోయారు. ఏకరూప చీరల్లో తళు కులుమన్న స్త్రీలు బతుకమ్మను ఎత్తి పల్లెల వీధుల్లో ఊరేగించారు. ఇది కేవలం పండుగ మాత్రమే కాదు, తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన సాంస్కృతిక ఉత్సవం కూడా.పల్లె, పట్టణాలన్నీ పూల సువాసనలతో, పాటల రాగాలతో సందడి చేశారు. సాంప్రదాయాన్ని సజీవంగా ఉంచుతూ తెలంగాణ స్త్రీ శక్తి బతుకమ్మతో మరోసారి తన సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పారు ప్రతి యోట ఈ ఉత్సవాన్ని ఆనందం గా జరుపుకుంటాం.."ప్రతి సంవత్సరం మేము ఈ పండుగను ఎంతో ఆనందంగా జరుపుకుంటాం. పూలతో తయారు చేసిన బతుకమ్మ మన సంస్కృతిని ప్రతిబింబిస్తుంది." పువ్వులను పూజించే బతుకమ్మ పండగ కోసం ప్రతీ తెలంగాణ ఆడ బిడ్డ ఎదురు చూస్తుంటుంది.

# పదేళ్లు ప్రభుత్వాసుపత్రులను భ్రష్టు పట్టించారు

**హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ ఆది శ్రీనివాస్**

**హైదరాబాద్,అక్టోబర్4(సమయజ్యోతి):**

పదేళ్ల పాటు ప్రభుత్వాస్పత్రులను గాలికి వదిలేసి ఇప్పుడు మాకు పాఠాలు చెబుతున్నారని, ఎన్ని కుప్పిగంతులు వేసినా జూబ్లీహిల్స్ ప్రజలు హరీష్ రావు, కేటీఆర్‌లను పట్టించుకోరని ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ వ్యాఖ్యానించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల వాతావరణం దగ్గరపడుతున్న తరుణంలో బీఆర్ఎస్ నేత హరీష్ రావు చర్యలపై ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు సూపర్ స్పెషాలిటీ ప్రభుత్వ ఆస్పత్రులను ఎందుకు నిర్మించలేదో హరీష్ రావు సమాధానం చెప్పాలని ఆదిశ్రీనివాస్ అన్నారు. అధికారం పోవడానికి ఏడాది ముందు టిమ్స్ హాస్పిటల్ కోసం టెండర్లు పిలిచారు. కానీ మా ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి వీటిపై ప్రత్యేక దృష్టి సారించడంతో 90 శాతం నిర్మాణ పనులు పూర్తయ్యాయని అన్నారు. కొత్తపేట టిమ్స్ హాస్పిటల్ నిర్మాణం విషయంలో హరీష్ రావు ఆరోపణలు నిజం కాదని ఆయన తేల్చారు. విదేశాల నుంచి ఆధునిక వైద్య పరికరాలు రావాల్సి ఉండటంతో కొంత సమయం పడుతోంది. కానీ పేరు కోసం హడావుడిగా ప్రారంభం చేయాలని మాకు ఉద్దేశం లేదు. అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు, సూపర్ స్పెషాలిటీ సౌకర్యాలతోనే ప్రజలకు అందించబోతున్నాం అని వివరించారు. ఉస్మానియా వర్షాల్లో మునిగిపోయినా బీఆర్ఎస్ పట్టించుకోలేదు. కానీ మా సీఎం గోషామహల్‌లో ఆధునిక సౌకర్యాలతో కొత్త ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కాంట్రాక్టు సంస్థ ఇప్పటికే పనులు మొదలుపెట్టిందని చెప్పారు. అలాగే వరంగల్‌లో ఎంజిఎం ఆస్పత్రి నిర్మాణాన్ని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పర్యవేక్షించినట్లు తెలిపారు. త్వరలోనే ఆ ఆస్పత్రిని కూడా ప్రారంభించబోతున్నాం. రాజీవ్ ఆరోగ్యశ్రీని మొదలు పెట్టింది కాంగ్రెస్ పార్టీనే. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కోట్లాది రూపాయలను పేదలకు అందిస్తున్నాం అని గుర్తు చేశారు.

# లోతుకుంటలో అగ్నిప్రమాదం ఆరుదుకాణాలు అగ్నికి ఆహుతి

**హైదరాబాద్,అక్టోబర్4(సమయజ్యోతి):**

సికింద్రాబాద్‌లోని తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధి లోతుకుంట వద్ద ఓ దుకాణంలో అగ్ని ప్రమాదం సంభవించింది. లోతుకుంట ప్రధాన రహదారి పక్కనే ఉన్న సైకిల్ దుకాణంలో చెలరేగిన మంటలు ఇతర దుకాణాలకు వ్యాపించడంతో అగ్నిప్రమాద తీవ్రత పెరిగింది. ఈ అగ్ని ప్రమాద ఘటనలో ఆరు దుకాణాలు దగ్ధం కాగా ఆస్తి నష్టం వాటిల్లింది. స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో సకాలంలో ఘటన స్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. దుకాణాలలో అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. షార్ట్ సర్క్యూట్ కారణంగానే అగ్ని ప్రమాదం సంభవించి ఇతర దుకాణాలకు మంటలు వ్యాపించినట్లు అగ్నిమాపక అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు.

# లండన్‌లో గుండెపోటుతో తెలంగాణ యువకుడు మృతి

**జగిత్యాల,అక్టోబర్4(సమయజ్యోతి):**

జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం దమ్మన్నపేటకు చెందిన ఏనుగు మహేందర్‌రెడ్డి(26) లండన్‌లో గుండెపోటుతో మృతి చెందారు. ఆయన రెండు సంవత్సరాల క్రితం పీజీ చేసేందుకు లండన్ వెళ్లి ఇటీవలే పూర్తి చేశారు. వర్క్ వీసా కూడా వచ్చింది. మహేందర్ తండ్రి రమేశ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మేడిపల్లి మండల అధ్యక్షుడిగా ఉన్నారు. యువకుడి మృతి పట్ల ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, పలువురు ప్రజా ప్రతినిధులు సంతాపం తెలిపారు.

# స్థానిక ఎన్నికలపై బిజెపి దృష్టి

**జూబ్లీహిల్స్ అభ్యర్థి కోసం త్రీమెన్ కమిటీ**

**హైదరాబాద్,అక్టోబర్4(సమయజ్యోతి):**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల వేడి మొదలైంది. ఎన్నికలకు ముహూర్తం దగ్గర పడుతుండటంతో అన్ని పార్టీలు తమతమ కార్యాచరణను రూపొందించుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో స్థానిక ఎన్నికలపై బీజేపీ ఫోకస్ పెట్టింది. ఈనెల 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుండగా.. అభ్యర్థుల ఎంపికపై కసరత్తు మొదలుపెట్టింది. ఈనెల 5లోగా ప్రతీ స్థానానికి ముగ్గురు పేర్లను ఇవ్వాలని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు.. పార్టీ నాయకులను ఆదేశించారు. జట్పీటీసీ అభ్యర్థుల ఎంపిక బాధ్యత రాష్ట్ర కమిటీకే ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. అయితే.. ఎంపీటీసీ అభ్యర్థుల ఎంపిక బాధ్యత జిల్లా పార్టీ కోర్ కమిటీలకు అప్పగించనున్నారు. అలాగే జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు కూడా సమయం దగ్గర పడుతుండటంతో.. అభ్యర్థి ఎంపికపై బీజేపీ కసరత్తు చేస్తోంది. దీని కోసం ముగ్గురు సభ్యులుతో కమిటీని బీజేపీ ఏర్పాటు చేసింది. ఈ మేరకు జూబ్లీహిల్స్‌లో అభిప్రాయ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు కమిటీకి ఆదేశాలు జారీ చేశారు. ఈ కమిటీలో మాజీ ఎమ్మెల్యే ధర్మరావు, మాజీ ఎంపీ రాములు, అడ్వకేట్ కోమల ఆంజనేయులుకు చోటు దక్కింది. ఈనెల 9వ తేదీన స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో అభ్యర్థుల ఎంపికపై అన్ని పార్టీలు ఫోకస్ పెట్టాయి. మరోవైపు జిల్లాల్లో పార్టీ అభ్యర్థుల నుంచి వివరాలు సేకరిస్తోంది. గ్రామస్థాయి నుంచి గెలుపు గుర్రాలపై దృష్టి సారించింది.

# మరిన్ని ప్లాట్లను విక్రయించనున్న హౌజింగ్ బోర్డు ఈ నెల 6 నుండి 20 వరకు వివిధ ప్రాంతాల్లో వేలం

**హైదరాబాద్,అక్టోబర్4(సమయజ్యోతి):**

తెలంగాణ హౌసింగ్ బోర్డు మరిన్ని ప్లాట్ల విక్రయానికి సిద్ధం అయ్యింది. ఈ నెల 6 నుండి 20 వరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో సుమారు 100 ప్లాట్ల వేలాన్ని నిర్వహించనుంది. గత నెలలో ఈ వేలానికి సంబంధించిన నోటిఫికేషన్ జారీ చేసింది తెలంగాణ ప్రభుత్వం. ఈ భూముల వేలం మేడ్చల్, ఐఖఊః, నాంపల్లి, నిజామాబాద్, గద్వాల, సదాశివపేట, రావిర్యాల వంటి ప్రాంతాల్లో జరుగుతుంది. వేలంలో రెసిడెన్షియల్, కమర్షియల్, ఓపెన్ ప్రతి ప్లాట్‌కు ప్రత్యేకంగా రిజర్వ్ ప్రైస్ నిర్ణయించబడింది. తగిన రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించిన తర్వాత ఓ÷ుఅ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ బిడ్డింగ్ ద్వారా వేలం జరగనుంది. హౌసింగ్ బోర్డు అంచనా ప్రకారం, ఈ భూముల వేలం ద్వారా సుమారు 200 నుండి 300 కోట్ల రూపాయల వరకు ఆదాయం రావొచ్చు. ఈ విధంగా రాష్ట్రానికి అదనపు రాబడి వచ్చినట్టే, పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులు కూడా వేగవంతం అయ్యే అవకాశం ఉంది. ప్లాట్ల వేలం ద్వారా జనరేటెడ్ రెవెన్యూని వివిధ సివిల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులలో వినియోగించేలా ప్రణాళికలు రూపొందిస్తోంది. కొత్త హౌసింగ్, రోడ్డులు, పార్కులు, కమ్యూనిటీ సెంటర్లు వంటి అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని అధికారులు తెలిపారు.

# జంట జలాశయాలకు భారీగా వరదనీరు

## మరోమారు గేట్లు ఎత్తి మూసీలోకి నీటి విడుదల

### అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు హెచ్చరిక

హైదరాబాద్,అక్టోబర్4(సమయజ్యోతి):

ఎగువనుంచి వరద రావడంతో జంటజలాశయాలకు మరోమారు భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. దీంతో జలమండలి అధికారులు జంట జలాశయాల నుంచి భారీ మొత్తంలో నీటిని విడుదల చేస్తున్నారు. ఇటీవల వర్షాల కారణంగా వాతావరణ శాఖ మరోసారి ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. దీంతో అప్రమత్తమైన జలమండలి అధికారులు జంట జలాశయాలను పరిశీలించి, అవసరమైతే ముందస్తుగా నీటిని విడుదల చేయమని ఆదేశాలు స్వీకరించారు. ఎగువ నుండి ఉస్మాన్ సాగర్‌కు 300 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతున్నప్పటికీ, 3 గేట్లను తెరిచి 2028 క్యూసెక్కుల నీటిని మూసిలోకి వదులుతున్నట్లు అధికారులు తెలిపారు. హిమాయత్ నగర్ ప్రాంతానికి 400 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, 2 గేట్లను మూడు ఫీట్లు తెరిచి 2000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జంట జలాశయాల నుంచి కలిపి 5000 క్యూసెక్కుల నీటిని జాగ్రత్తగా విడుదల చేయాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి నిర్ణయించారు. అధికారులు ఎప్పటికప్పుడు వరద పరిస్థితులను అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. వర్షాల కారణంగా జలాశయాల్లో నీటి స్థాయి పెరుగుతున్న సమయంలో, ముందస్తు జాగ్రత్తల ద్వారా వరదల దెబ్బలు తగ్గించవచ్చని జలమండలి అధికారులు చెబుతున్నారు. పలు ప్రాంతాల ప్రజల భద్రత కోసం నిరంతరం గేట్ల నియంత్రణ, నీటి విడుదలలను సమీకరించడం జరుగుతుంది.

# పేటబషీరాబాద్ యువతి ఆత్మహత్య

## పెదనాన్న శ్రీనివాస్ అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు

హైదరాబాద్,అక్టోబర్4(సమయజ్యోతి):

హైదరాబాద్ నగరంలోని పేట్ బషీరాబాద్ ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య ఘటనలో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో మృతురాలి పెదనాన్న శ్రీనివాస్‌ను పోలీసులు రిమాండ్‌కు తరలించారు. ఫైనాన్స్ వేధింపులతో పాటు, తమ పెద్దనాన్న శ్రీనివాస్ అప్పు తీర్చాలని వేధిస్తున్నాడని శుక్రవారం ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఆరు నెలల క్రితమే విద్యార్థిని తండ్రి మరణించాడు. తండ్రి చనిపోయిన తర్వాత 5 స్టార్ ఫైనాన్స్ వాళ్ళు అప్పు చెల్లించాలని పెదనాన్న మీద ఒత్తిడి తీసుకొచ్చారని.. దీంతో పెద్దనాన్న తమను డాక్యుమెంట్ల కోసం వేధిస్తున్నాడంటూ చనిపోయే ముందు మృతురాలు సూసైడ్ నోట్‌లో పేర్కొంది. 'రోజూ మా పరువు పోతుంది, అమ్మ ఒక్కతే ఇన్ని అప్పులు చెల్లించలేదు. అందుకే చనిపోతున్నా' అంటూ సూసైడ్ నోట్ రాసింది. లెటర్‌లో పెద్దనాన్నపై ఆరోపణలు చేయడంతో శ్రీనివాస్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.

# యాదాద్రిలో భక్తుల కిటకిట

## నిండిపోయినక్యూలైన్లు

యాదాద్రి,అక్టోబర్4(సమయజ్యోతి):

యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడుతోంది. శనివారం కావడంతో భక్తుల రాక పెరిగింది. లక్ష్మీ నరసింహ స్వామి వారి దర్శనానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. క్యూలైన్లన్నీ భక్తులతో నిండిపోయాయి. స్వామి వారి సర్వదర్శనానికి రెండు గంటల సమయం, ప్రత్యేక దర్శనానికి ఒక గంట సమయం పట్టింది. ఆదివారంతో దసరా సెలవులు ముగియనుండడంతో.. యాదాద్రి ఆలయానికి భక్తులు పోటెత్తారు. అందులోనూ శనివారం కావడంతో.. భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా.. అధికారులు, పోలీసులు తగు చర్యలు తీసుకుంటున్నారు. భక్తుల రద్దీ ఆదివారం మరింత పెరిగే అవకాశం ఉందని ఆలయ అధికారులు అంచనా వేస్తున్నారు.

# ఆర్టీసికి దసరా బొనాంజా 110 కోట్ల ఆదాయం దక్కినట్లు వెల్లడి

హైదరాబాద్,అక్టోబర్4(సమయజ్యోతి):

బతుకమ్మ, దసరా పండగల సందర్భంగా టీజీఎస్ఆర్టీసీకి రూ.110 కోట్ల మేర ఆదాయం సమకూరినట్లు యాజమాన్యం ప్రకటించింది. ఈ సారి 7,754 ప్రత్యేక బస్సులు నడపాలని తొలుత నిర్ణయించినప్పటికీ.. ఆశించిన మేర ప్రయాణికులు లేకపోవడంతో 5,300 వరకు మాత్రమే తిప్పినట్లు అధికారులు వెల్లడించారు. ప్రత్యేక బస్సుల్లో ఈసారి 50 శాతం వరకు అదనపు ఛార్జీలను వసూలు చేశారు. గత ఏడాది ఇదే సీజన్‌లో 6300 ప్రత్యేక బస్సులు నడపగా.. రూ.114 కోట్ల ఆదాయం వచ్చింది. గత ఏడాదితో పోల్చితే.. ఈసారి సొంతూళ్లకు వెళ్లిన ప్రయాణికుల సంఖ్య తక్కువగా ఉందని, కొందరు ప్రైవేటు వాహనాలనూ ఆశ్రయించినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. తిరుగు ప్రయాణానికి సంబంధించి ఈనెల 5, 6వ తేదీల్లో రద్దీకి అనుగుణంగా బస్సులను నడిపించాలని సంస్థ నిర్ణయించింది.

# సాగర్‌కు భారీగా వరద.. 26గేట్లు ఎత్తివేత

నల్లగొండ,అక్టోబర్4(సమయజ్యోతి):

నాగార్జునసాగర్ జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. ఎగువనుంచి భారీగా వరదనీరు చేరుతోంది. దీంతో అధికారులు 26 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జలాశయానికి 2.70 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఎ÷-లో వచ్చి చేరుతుండగా.. ఔట్ ఎ÷-లో కూడా అంతే మొత్తంలో విడుదల చేస్తున్నారు. సాగర్ కుడి కాల్వకు 10,040 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 8,193 క్యూసెక్కులు, పవర్ హౌస్‌కు 33,291 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. స్పిల్ వే ద్వారా 2.16 లక్షల క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు.. కాగా ప్రస్తుతం 587.30 అడుగులుగా ఉంది. పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 305.68 టీఎంసీలుగా నమోదైంది. మరోవైపు జూరాల ప్రాజెక్టుకు 2,63,370 క్యూసెక్కుల వరద వస్తుండగా, 2,70,754 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

# చెల్లని బిసి జివోతో కాంగ్రెస్ ఎన్నికల ప్రకటన

## -ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారు-మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆరోపణ





జనగామ,అక్టోబర్4(సమయజ్యోతి):

చట్టపరంగా చెల్లని జీఓ తెచ్చి స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేయాలని చూస్తోందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు మండలంలోని హరిపిరాల, వెలికట్టే గ్రామాల్లో శనివారం నిర్వహించిన ఎంపీటీసీ క్లస్టర్ సమావేశాలకు ఎర్రబెల్లి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే కాంగ్రెస్ బాకీ కార్డులను విడుదల చేసి, ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వానికి నిజంగా ధైర్యం ఉంటే ఎన్నికల పక్రియను వేగవంతం చేయాలని సవాల్ విసిరారు. సీఎం రేవంత్ రెడ్డి తన శిష్యుడేనని, కానీ బ్రోకర్ రాజకీయాలు ఆడుతున్నట్లు దుయ్యబట్టారు. మూడుసార్లు గెలవకపోయినా బ్రోకర్ పనులు చేస్తూ ముఖ్యమంత్రి అయ్యాడన్నారు.రెండు సంవత్సరాల క్రితం జరగాల్సిన స్థానిక సంస్థల ఎన్నికలను తరచూ వాయిదా వేస్తూ గ్రామ పంచాయతీలను నిర్వీర్యం చేసినట్లు తెలిపారు. హైకోర్టు గడువు ఒత్తిడిలోనే ప్రభుత్వం బీసీలపై మొసలి కన్నీరు కారుస్తూ రాజ్యాంగబద్ధం కానీ జీఓను తెచ్చిందన్నారు. బీసీ సంఘాలు, రాజ్యాంగ నిపుణులు కూడా ఈ జీఓ చెల్లదని చెబుతున్నా, ప్రభుత్వం నోరు మెదపకపోవడం వెనుక దాగివున్న మతలబు ఏంటని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల ప్రకటన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తప్పా మరే ఒక్క మంత్రి, ఎమ్మెల్యే ఎన్నికలపై మాట్లాడక పోవడం కాంగ్రెస్ లోపాలను బయట పెడుతోందన్నారు. ఎన్ని సర్వేలు చేయించినా తీవ్ర ప్రజా వ్యతిరేకత కాంగ్రెస్‌పై ఉందని తెలుసుకున్న రేవంత్ రెడ్డి ఇప్పుడు మోసపూరిత పద్ధతులు అవలంబిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత 22 నెలల్లో ప్రజలకు ఎంత బాకీ పడిందో స్పష్టంగా చూపించేందుకు బీఆర్ఎస్ పార్టీ రూపొందించిన 'కాంగ్రెస్ బాకీ కార్డులను' ఇంటింటికి పంపిణీ చేయాలని పార్టీ శ్రేణులను సూచించారు. ప్రజల అవగాహన పెరిగింది, పాలకుర్తి నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురడం ఖాయం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు. ఇదిలావుంటే ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గంలో పలవురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు.తాజాగా పాలకుర్తి కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తార హస్తం పార్టీకి రాజీనామా చేశారు. అనంతరం ఆమె గులాబీ కండువా కప్పుకున్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో తార బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆమెకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఓయూ నేత పృథ్వీ రెడ్డి కూడా బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరితో పాటు దేవరుప్పుల మండలం నీర్మాల గ్రామం నుండి 120 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఝాన్సీ రెడ్డి తీరు వల్లే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశామని నేతలు పేర్కొన్నారు.

# ఆటో డ్రైవర్లు ఆపద్బాంధవులు

## -ఏ పనికైనా ఆటోలో వెళ్లాల్సిందే-ఆటో వెనక కొటేషన్లు అద్భుతమన్న లోకేశ్





విజయవాడ,అక్టోబర్4(సమయజ్యోతి):

ఆటో డ్రైవర్‌ల మౌత్ పబ్లిసిటీకి వైనాట్ 175 అని అన్న వారిని 11కి దించారని మంత్రి నారా లోకేష్ అన్నారు. విజయవాడలో శనివారం ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభమైంది. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ.. డ్రైవర్‌గా నందమూరి తారక రామారావు, బాలయ్య, పవన్ కళ్యాణ్‌లు కూడా నటించారని గుర్తుచేశారు. 'ఆటో వెనుక ఉన్న కొటేషన్లు నేను ఎప్పుడు చదువుతాను. వర్షం ఎలా వస్తుందని పిల్లలు అడిగితే దేవుడు కురిపిస్తాడు అని చెప్పొద్దు... మొక్కనాటితే వర్షం దాని వల్ల కురుస్తుందని ఒక ఆటో డ్రైవర్ చెప్పారు... అందరూ బావుండాలి అందులో నేనుండాలి అని ఆటో డ్రైవర్ అనుకుంటారు' అని మంత్రి వెల్లడించారు. ఆటోలో బ్యాగ్ మర్చిపోతే ఆటోడ్రైవర్‌లు వాటిని జాగ్రత్తగా పోలీసులకు అప్పగిస్తారని లోకేష్ చెప్పారు. అంతేకాకుండా.. 'అప్పు చేసి కొన్నా ... నన్ను చూసి ఏడవద్దు' అంటూ కొన్ని కామెడీ కొటేషన్లు కూడా ఆటోల వెనక రాస్తారన్నారు. యువగళం అప్పుడు ఆటో డ్రైవర్‌లతో ప్రత్యేకంగా మాట్లాడారని తెలిపారు. ఆటో చార్జింగ్ పాయింట్లు కూడా ఏర్పాటు చేసి వారికి అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందన్నారు. గుంతలు లేకుండా చూడడం ద్వారా ఆటో ప్రమాదాలు నివారించామని మంత్రి తెలిపారు. వైసీపీ హయాంలో కుడిచేత్తో రూ.10 వేలు ఇచ్చి ఎడమ చేత్తో రూ.20 వేలు గ్రీన్ టాక్స్ రూపంలో లాగేశారని మండిపడ్డారు. మహిళలను కించపరిచేలా రోజా మాట్లాడారని... దానిపై రోజా వద్దకు హమీద్ భాషా వెళ్లాలనుకున్నారని.. అయితే ఆయన ఆటోను పోలీసులు సీజ్ చేశారని తెలిపారు. ఆయన్ను ఆదుకోవాలని చంద్రబాబు చెప్పారని గుర్తు చేశారు.పేదవాడి కారు ఆటో... చిన్న పిల్లలు స్కూలుకు వెళ్లేది ఆటోలోనే బస్సు, రైలు ఎక్కాలన్నా ఆటోలు ఉండాల్సిందే అని తెలిపారు. కార్మికులు డ్రైవర్లు తమ వాహనాలకు పూజ చేస్తారన్నారు. దసరా పండగ అయిన 3 రోజుల్లోనే ఆటో డ్రైవర్ల అకౌంట్‌లలో రూ.15 వేలు అందజేస్తున్నామన్నారు మంత్రి. సుమారు 3 లక్షల మందికి ఇస్తున్నామని.. మెరుగైన సర్వీసు అందజేయాలని.. అప్పుడే మంచి మార్కెట్ వస్తుందని సూచించారు.

# జిల్లాలోని ఏజెన్సీ ప్రాంత ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది

## :భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్

(భద్రాద్రి కొత్తగూడెం సమయజ్యోతి)



జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు చర్ల మండలంలోని ఛత్తీస్గఢ్ రాష్ట్ర సరిహద్దు గ్రామాలైన బట్టిగూడెం,బత్తినపల్లి మరియు రామచంద్రాపురం గ్రామాలను భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ సందర్శించారు. సి ఆర్ పి ఎఫ్ 141బిఎన్ కంపెనీ కమాండర్ సెబాస్టియన్,చర్ల సీఐ రాజు వర్మ మరియు ఇతర పోలీస్ అధికారులు,సిబ్బందితో కలిసి ఈ మూడు మావోయిస్ట్ ప్రభావిత గ్రామాల్లోని 120 కుటుంబాలను సందర్శించారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న ఈ మూడు గ్రామాల ప్రజలకు నెస్లే కంపెనీ వారి సహకారంతో నిత్యావసర వస్తువులను అందించారు.ఈ సందర్భంగా ఏఎస్పీ గారు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ గారి సారథ్యంలో ఏజెన్సీ ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని,మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీలకు విద్య,వైద్యం,రవాణా వంటి కనీస సౌకర్యాలను కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు.ఇందులో భాగంగానే జిల్లాలో ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటివరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసించే అదీవాసీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వర్షాల అనంతరం పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.డెంగీ,మలేరియా వంటి విషజ్వరాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.అభివృద్ధి నిరోధకులైన నిషేదిత మావోయిస్టులకు ఎవ్వరూ సహకరించవద్దని కోరారు.ప్రత్యక్షంగానైనా,పరోక్షంగానైనా మావోయిస్టులకు సహకరిస్తే,అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొనబడతాయని అన్నారు.మారుమూల ఏజెన్సీ ప్రజలకు నిత్యావసర వస్తువులను అందించడానికి ముందుకొచ్చిన నెస్లే కంపెనీ వారికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# ట్రంప్ చర్యలతో అప్రమత్తంగా ఉండాల్సిందే

## ప్రత్యమ్నాయ రంగాలపై దృష్టి సారించాలి

## చైనాకు విమాన సర్వీసుల ప్రారంభం శుభసూచకం

**న్యూఢిల్లీ,అక్టోబర్4(సమయజ్యోతి):**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పుణ్యమా అని అనేక అనూహ్య ఘటనలు జరుగుతున్నాయి. ముఖ్యంగా భారత్ అనేక పాఠాలు నేర్చుకోవాల్సి ఉంది. ట్రంప్ ఏ రోజు ఎలాంటి ఆంక్షలు తెస్తారో తెలియకుండా ఉంది. మేకిన్ ఇండియా అంటున్న భారత్ ప్రధాని అందుకు తగ్గట్లుగా కార్యాచరణకు దిగాలి. స్వయం సమృద్ధి సాధించేలా ప్రయత్నాలు ప్రారంభించాలి. ముఖ్యంగా యువత ఊనైపుణ్యాలకు పదను పెట్టాలి. ఇకపోతే దాదాపు ఐదేళ్ల తర్వాత అక్టోబర్ 26 నుండి భారత్– చైనాల మధ్య విమాన రాకపోకల పున:ప్రారంభానికి కేంద్రం గ్రీన్ సిగల్ ఇచ్చింది. ఈ విషయాన్ని తాజాగా ఓ సీనియర్ ప్రభుత్వాధికారి వెల్లడించారు. శీతాకాలం ప్రారంభమయ్యే కాలంలో భారత్– చైనాల మధ్య నేరుగా విమాన రాకపోకల్ని అక్టోబర్ 26 నుండి పున:ప్రారంభించడానికి అంగీకరించినట్లు భారత విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రకటించింది. మరోవైపు అక్టోబర్ 26 నుండి కోల్‌కతా– గ్వాంగ్‌జౌ రోజువారీ సేవలను ప్రారంభించనున్నట్లు ఇండిగో విమానయాన సంస్థ తెలిపింది. ఇరు దేశాల మధ్య నియంత్రణ ఆమోదాలు అమల్లోకి వచ్చిన తర్వాత న్యూఢిల్లీ నుండి చైనాకు రోజువారీ విమాన సేవలను అందుబాటులోకి తేనున్నట్లు ఇండిగో తెలిపింది. చైనా సదరన్ ఎయిర్‌లైన్స్, సిచువాన్ ఎయిర్‌లైన్స్‌లు కార్గో విమానాలకు అనుమతి కోరాయి. భారతీయ విమానయాన సంస్థలు ఇరు దేశాల మధ్య సేవల్ని కొనసాగించడానికి ఒప్పందానికి కట్టుబడి ఉన్నాయి. ప్రస్తుత ద్వైపాక్షిక ఒప్పందం ప్రకారం ఆరు గమ్యస్థానాలకు చేరుకోవడానికి వీలుకల్పిస్తుంది. అయితే వారంలో 42 విమానాల కంటే ఎక్కువ నడపకూడదని ఒప్పందంలో ఉంది. చైనా విమానాలు ప్రతివారం 42 విమానాలను నడుపుతున్నాయి. వాటిలో ఎయిర్ చైనా (బీజింగ్– ముంబై) వారానికి నాలుగుసార్లు, బీజింగ్ –ఢిల్లీకి ఐదుసార్లు సార్లు ప్రయాణీకుల రాకపోకల్ని కొనసాగిస్తున్నాయి. చైనా సదరన్ ఎయిర్‌లైన్స్ ఢిల్లీ–గ్వాంగ్‌జౌకు రోజుకు రెండుసార్లు సర్వీసుల్ని కొనసాగిస్తుంది. చైనా ఈస్టర్న్ ఎయిర్‌లైన్స్ వారానికి ఎనిమిది, వాటిలో రోజువారీ ఢిల్లీ–షాంఘై విమానాలను నడుపుతుంది. షాన్డాంగ్ ఎయిర్‌లైన్స్ కున్మింగ్ నుండి ఢిల్లీకి వారానికి నాలుగుసార్లు విమానాలను నడుపుతుంది. రువాండాకు చెందిన రువాండ్ ఎయిర్‌లైన్స్ కూడా వారానికి మూడుసార్లు గ్వాంగ్జౌ– ముంబైల మధ్య విమాన సర్వీసుల్ని కొనసాగిస్తుంది. భారతీయ విమానయాన సంస్థల్లో ఒకటైన ఎయిర్ ఇండియా న్యూఢిల్లీ నుండి వారానికి ఐదుసార్లు షాంఘైకి విమానాలను నడుపుతుంది. ఇండిగో కూడా చెంగ్డు– ఢిల్లీ, గ్వాంగ్జౌ– కోల్‌కతాల మధ్య రోజువారీ విమానలను నడిపింది. ఈ నేపథ్యంలో ప్రయాణీకుల, కార్గో విమానాల కోసం ఐదు చైనా ఎయిర్‌లైన్స్ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ)ని సంప్రదించాయి. ఃూగా, విమానాల రాకపోకలు పున:ప్రారంభించడానికి ఇక ఆలస్యం చేయకూడదని భారత్– చైనా నేతలు కోరుకుంటున్నారని ప్రభుత్వాధికారి పేర్కొన్నారు. ఇక ఇరు దేశాల మధ్య సంబంధాలు బలోపేతం చేసుకోవడానికి, ప్రభుత్వ వ్యూహంలో భాగంగా ఈ సంవత్సరం ప్రారంభం నుండి రెండు దేశాలు సాంకేతికస్థాయి చర్చలు జరుపుతున్నాయని, ఇందులో విమాన సేవా ఒప్పందం కూడా ఉందని భారత విదేశాంగశాఖ గురువారం విడుదల చేసిన ప్రకటన పేర్కొంది. ఇండిగోతోపాటు, ఎయిర్ ఇండియా కూడా ఈ ఏడాది చివరి నుంచి షాంఘైకి విమాన సర్వీసులను ప్రారంభించాలని యోచిస్తోంది. ఇక ఆకాశ విమానయాన సంస్థ కూడా అదే ఆలోచనలో ఉంది. చైనా నుంచి భారత్‌కు చేరే ప్రయాణీకుల కోసం చైనా కూడా షాంఘై –ఢిల్లీ (వారానికి ఐదు విమానాలు) విమాన సర్వీసులను ప్రారంభించింది. వీటికి డిజిసిఎ అనుమతినిచ్చింది. ప్రయాణీకుల విభాగంలో ఎయిర్ చైనా, షాన్డాంగ్‌లు దరఖాస్తు చేసుకున్నాయి. వీటితోపాటు ఇతర విమానయాన సంస్థలు కూడా దరఖాస్తు చేసుకున్నాయి.

# జపాన్ తొలి మహిళా ప్రధానిగా తకైచి

## ఆమె ఎన్నికల లాంఛనమే అంటున్న పరిశీలకులు

**న్యూఢిల్లీ,అక్టోబర్4(సమయజ్యోతి):**



జపాన్‌కు తొలి మహిళా ప్రధానిగా తకైచి అరుదైన ఘనత సాధించనున్నారు.తాజా రాజకీయ పరిస్తితుల్లో ఆమె ఎన్నిక లాంఛనమే కానుంది. పార్టీలో అంతర్గత విభేదాల నేపథ్యంలో జపాన్ ప్రధానిగా ఉన్న షిగెరు ఇషిబా ఇటీవల తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్షురాలిగా సనై తకైచి ఎన్నికయ్యారు. ఈక్రమంలో తదుపరి ప్రధానిగా తకైచి బాధ్యతలు తీసుకునేందుకు మార్గం సుగమమైంది. దీంతో జపాన్‌కు తొలి మహిళా ప్రధానిగా తకైచి అరుదైన ఘనత సాధించనున్నారు. ఇటీవల దేశంలో జరిగిన ఎన్నికల్లో పార్లమెంటు ఎగువ సభలో అధికార పార్టీ మెజార్టీని సాధించలేకపోయింది. దీనికి ముందు దిగువ సభలో కూడా మెజార్టీ కోల్పోయింది. దీంతో ఇషిబాపై ఒత్తిడి పెరగ్గా.. ఆయన తన పదవికి రాజీనామా చేశారు. ఈక్రమంలోనే శనివారం పార్టీలో ఎన్నికలు జరగ్గా.. మాజీ ప్రధాని కుమారుడు షింజిరో కోయిజుమితో పాటు మరో ముగ్గురు అభ్యర్థులను ఓడించి తకైచి విజయం సాధించారు. ఇక, దేశ తదుపరి ప్రధానిని ఎన్నుకునేందుకు జపాన్ పార్లమెంటు అక్టోబరు 15న ఓటింగ్ నిర్వహించనున్నట్లు ప్రముఖ వార్తా సంస్థ తెలిపింది. తాజాగా మాజీ ప్రధాని కుమారుడు షింజిరో కోయిజుమిని ఆమో ఓడించారు. 64 ఏళ్ల తకైచి 1993లో పార్లమెంటుకు ఎన్నికయ్యారు. ఎల్‌డీపీలో ఆర్థిక భద్రత, అంతర్గత వ్యవహారాలు, లింగ సమానత్వ మంత్రితో సహా పలు కీలక పదవుల్లో పనిచేశారు. ఈ గెలుపు తనకు సంతోషం ఇవ్వడం కంటే.. బాధ్యతను పెంచిందని ఈసందర్భంగా తకైచి పార్టీ సభ్యులతో పేర్కొన్నారు.

# దగ్గు సిరప్‌ల దారుణం

## కేసన్స్ ఔషధాలపై నిషేధం

## దర్యాప్తునకు ఆదేశించిన రాజస్థాన్ ప్రభుత్వం

**జైపూర్,అక్టోబర్4(సమయజ్యోతి):**

కలుషితమైన దగ్గు సిరప్‌ల వల్ల మధ్యప్రదేశ్‌లో 9 మంది, రాజస్థాన్‌లో ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. దీంతో దేశవ్యాప్తంగా దగ్గుమందులపై ఆందోళన మొదలయ్యింది. అయితే తమ మందుల్లో విషకారకాలు లేవని సదరు ఫార్మా సంస్థ ప్రకటించింది. ఈ నేపథ్యంలో రాజస్థాన్ ప్రభుత్వం నాణ్యతా ప్రమాణాలు పాటించని మందుల కంపెనీపై చర్యలు తీసుకుంది. జైపూర్‌కి చెందిన కేసన్స్ ఫార్మా కంపెనీ తయారు చేసిన మందుల పంపిణీని ప్రభుత్వం నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ స్పందించారు. చిన్నారుల మృతుల ఘటనపై సమగ్ర దర్యాప్తు చేయాలని, తదనుగుణంగా వారిపై కఠినమైన చర్యల్ని తీసుకోవాలని సిఎం అధికారులను ఆదేశించారు. ఈ సమస్యపై విచారణకు ఆయన నిపుణుల కమిటీని కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ ఘటనపై ఆ రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖా మంత్రి గజేంద్ర సింగ్ కూడా విచారణకు ఆదేశించారు. ఈ కేసన్స్ ఫార్మా కంపెనీ తయారు చేసే 19 మందుల సరఫరాను తదుపరి ఆదేశాలు వచ్చేవరకు వైద్య–ఆరోగ్య శాఖ నిలిపివేసిందని అధికారులు తెలిపారు. దీంతోపాటు డెక్స్ట్రోమెథోర్ఫాన్ కలిగిన అన్ని ఇతర దగ్గు సిరప్‌ల పంపిణీని కూడా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిలిపివేశారు. అక్రమ పద్ధతిలో ఔషధ ప్రమాణాలను నిర్ణయించే పక్రియను ప్రభావితం చేశారనే ఆరోపణలపై ఆ కంపెనీ డ్రగ్ కంట్రోలర్ రాజారామ్ శర్మను వైద్య ఆరోగ్య శాఖ సస్పెండ్ చేసింది. నాలుగు సంవత్సరాల కంటే తక్కువ వయసున్న పిల్లలకు డెక్స్ట్రోమెథోర్ఫాన్ సిరప్ ఇవ్వకూడదని కేంద్ర ప్రభుత్వం 2021లో అడ్వైజరీ జారీ చేసిందని తాజాగా వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ గాయత్రి రాథోడ్ తెలిపారు. ఇదిలా ఉండగా.. కేసన్స్ ఫార్మా కంపెనీ నాణ్యతా ప్రమాణాలను పాటించదని రాజస్థాన్ మెడికల్ సర్వీసెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఆర్ఎంఎస్‌సిఎల్) గతంలోనే నిర్ధారించింది. 2012లో పదివేలకు పైగా కేసన్స్ ఫార్మా ఔషధాల నమూనాలను పరీక్షిస్తే.. వాటిలో 42 మందుల తయారీలో నాణ్యతా ప్రమాణాలను పాటించలేని ఆర్ఎంసిఎస్‌సిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ పుఖ్రాజ్ సేన్ తెలిపారు.

# హాలిడే ట్రిప్‌కు వెళ్లి వేశ్యలపై దాష్టీకం

## ఇద్దరు భారతీయ పర్యాటకులకు జైలు

**సింగపూర్,అక్టోబర్4(సమయజ్యోతి):**

హాలీడే ట్రిప్ కోసం సింగపూర్ వెళ్లిన ఇద్దరు భారతీయులు క్రిమినల్ కేసులో చిక్కుకున్నారు. హోటల్ గదుల్లో ఇద్దరు వేశ్యలపై దాడి చేయటంతోపాటు వారి వద్ద నుంచి వస్తువుల్ని దొంగిలించారన్న ఆరోపణలతో సింగపూర్ పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. శుక్రవారం విచారణ జరిపిన కోర్టు వారికి శిక్షలు ఖరారు చేసింది. ఇద్దరికీ చెరో 5 ఏళ్ల చొప్పున జైలు శిక్ష విధించింది. జైలు శిక్షతోపాటు 12 చెరకు గడ దెబ్బలు కూడా విధించింది.వివరాల్లోకి వెళితే.. భారత్‌కు చెందిన 23 ఏళ్ల ఆరోక్యసామి డైసన్, 27 ఏళ్ల రాజేంద్రన్ మాయిలరసన్ గత ఏప్రిల్ 24వ తేదీన సింగపూర్‌కు వెకేషన్‌కు వెళ్లారు. రెండు రోజుల తర్వాత లిటిల్ ఇండియా ఏరియాలో నడుచుకుంటూ వెళుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఓ వ్యక్తి వారి దగ్గరకు వచ్చి వేశ్యల గురించి చెప్పాడు. ఓ ఫోన్ నెంబర్ ఇచ్చి వెళ్లిపోయాడు. అయితే, ఆ ఇద్దరికీ డబ్బులు అవసరం ఉండటంతో క్రిమినల్ ఐడియా వేశారు. అదే రోజు సాయంత్రం 6 గంటలకు ఓ వేశ్యను హోటల్ గదిలో కలిశారు. గదిలోకి వచ్చిన వెంటనే వారు ఆమె కాళ్లు, చేతులు కట్టేశారు. ఆమెను కొట్టి నగలు, డబ్బు, పాస్‌పోర్టు, బ్యాంక్ కార్డులు దోచుకున్నారు. తర్వాత కట్లు విప్పేసి బయటకు వెళ్లిపోయారు. అదే రోజు రాత్రి 11 గంటల సమయంలో మరో వేశ్యతోనూ ఇలానే చేశారు. రెండో వేశ్య ఈ విషయాన్ని తనకు తెలిసిన వ్యక్తికి చెప్పింది. అతడు పోలీసులకు కంప్లైంట్ ఇవ్వమని చెప్పాడు. ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయటంతో ఇద్దరూ అరెస్ట్ అయ్యారు. శుక్రవారం ఈ కేసుకు సంబంధించిన తుది తీర్పు వెలువడింది. కోర్టు వారికి 5 ఏళ్ల జైలు శిక్షతోపాటు 12 చెరకు గడ దెబ్బలు విధించింది.

# బీహార్‌లో ఎన్నికల సంఘం కమిషనర్ల పర్యటన

## పాట్నాలో అఖిలపక్ష నేతలతో చర్చలు

## ఒకేవిడత ఎన్నికలు నిర్వహించాలని కోరిన జెడియూ

**పాట్నా,అక్టోబర్4(సమయజ్యోతి):**

బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఎన్నికల సన్నద్ధతపై రెండ్రోజుల పాటు అధికారులతో సమీక్షించేందుకు ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు వివేక్ జోషి, ఎస్ఎస్ సంధు శనివారం ఉదయం పాట్నా చేరుకున్నారు. తాజ్ హోటల్‌లో నిర్వహించిన అఖిల పక్ష సమావేశంలో పాల్గొన్నారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈసీఐ సీనియర్ అధికారులు, బిహార్ చీఫ్ ఎలక్టోరల్ అధికారి వినోద్ గుంజ్యాల్ పాల్గొన్నారు. రాష్ట్రంలో గుర్తింపు పొందిన 12 రాజకీయల పార్టీలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. ఎన్నికల నిర్వహణపై వారి అభిప్రాయలను ఈసీఐ అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించాలని తాము కోరినట్టు జేడీ(యూ) ఎంపీ సంజయ్ ఝా తెలిపారు. బిహార్‌లో శాంతిభద్రతల సమస్య కానీ, నక్సల్స్ సమస్య కానీ లేవనీ, మహారాష్ట్రలో ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించిన తరహాలోనే బిహార్‌లోనూ ఎన్నికలు నిర్వహించాలని సమావేశంలో కోరామన్నారు. కాగా, ఎన్నికల పక్రియ సజావుగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సంపూర్ణ సహకారం అందించాలని అఖిలపక్ష సమావేశంలో ఎన్నికల కమిషన్ కోరింది. మతసామరస్యం, పరస్పర గౌరవం చాటుకుంటూ ఎన్నికల పండుగలో పాల్గొనాలని, ప్రతి బూత్‌లోనూ పోలింగ్ ఏజెంట్లను నియమించుకోవాలని సూచించింది. ఓటర్ల జాబితా సవరణకు కమిషన్ తీసుకున్న చర్యలపై రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఒక్కో పోలింగ్ స్టేషన్‌కు గరిష్ట ఓటర్ల సంఖ్య 1,200గా కమిషన్ నిర్ణయించడాన్ని స్వాగతించారు. ఛాత్ పండుగ పూర్తయిన తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని, ఇందువల్ల ఎక్కువ మంది తమ ఓటు హక్కును వినియోగించుకుంటారని కమిషన్‌కు తెలిపారు. సాధ్యమైనంత తక్కువ విడతల్లో ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. కాగా, అసెంబ్లీ ఎన్నికల తేదీలను ఈనెల 6 లేదా 7వ తేదీన ఎన్నికల కమిషన్ అధికారికంగా ప్రకటించే అవకాశాలు ఉన్నాయి.

# భాగ్‌సవారితో ముగిసిన బ్రహ్మోత్సవ వేడుక

## ఏటా మరుసటి రోజు నిర్వహించడం ఆనవాయితీ

**తిరుమల,అక్టోబర్4(సమయజ్యోతి):**

శ్రీ వేంకటేశ్వరస్వామివారికి తిరుమలలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా పూర్తయ్యాయి. ఈ క్రమంలో నిర్వహించే అనేకానేక ఉత్సవాలలో ఒకటైన భాగ్ సవారి ఉత్సవం శుక్రవారం సాయంత్రం అత్యంత వైభవంగా జరిగింది. శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు పూర్తి అయిన మరుసటిరోజు 'భాగ్‌సవారి' ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ. పురాణ ప్రాశస్త్యం నేపథ్యంలో స్వామివారి భక్తాగ్రేసరుడైన శ్రీఅనంతాళ్వారుల భక్తిని పరీక్షించడానికి శ్రీదేవి సమేతంగా స్వామివారు అనంతాళ్వారు పూదోటకు మానవ రూపంలో విచ్చేస్తారు. తన పూదోటలో పూలు కోస్తున్న అమ్మవారిని అనంతాళ్వారువారు అశ్వత్థ వృక్షానికి బంధిస్తాడు. అయితే స్వామివారిని పట్టుకోబోగా అప్రదక్షిణ దిశలో పారిపోయి ఆలయంలో ప్రేవేశించి మాయమైపోతారు. అనంతరం అనంతాళ్వారులు తన భక్తిని పరీక్షించడానికి విచ్చేసినది సాక్షాత్తు స్వామివారేనని విషయం గ్రహించి పశ్చాత్తాపపడుతాడు. వెంటనే అమ్మవారిని బంధీనుండి విముక్తురాలుని చేసి, పూల బుట్టలో కూర్చోబెట్టి స్వయంగా స్వామివారి చెంతకు చేరవేస్తాడు. తన భక్తునియొక్క భక్తికి మెచ్చి స్వామివారు అతని కోరిక మేరకు బ్రహ్మోత్సవాల మరునాడు తాను అనంతాళ్వారుల తోటలోనికి అప్రదక్షణంగా విచ్చేసి తిరిగి ఆలయంలోనికి ప్రవేశిస్తానని అభయ మిచ్చాడు. ఈ నేపథ్యాన్ని పురస్కరించుకొని నిర్వహించే ఈ 'భాగ్‌సవారి' ఉత్సవం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. స్వామివారు సాయంత్రం 4 గంటలకు వైభవోత్సవ మండపం నుండి బయలుదేరి అప్రదక్షిణంగా అనంతాళ్వారు తోటకు చేరి అక్కడ ప్రత్యేక పూజలందుకొని తిరిగి ఆలయంలోనికి ప్రవేశించడంతో ఈ కార్యక్రమం ఘనంగా ముగిసింది. అంతకుముందు శ్రీవారి ఆలయానికి నైరుతి దిశగా ఉన్న పురుశైవారి తోటలో అనంతాళ్వారు వంశీకులు భాగ్‌సవారి ఉత్సవం సందర్భంగా నాళాయరా దివ్య ప్రబంధం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఇతర ఆలయ అధికారులు, శ్రీవారి భక్తులు పాల్గొన్నారు.

# అసోం గాయకుడు జుబిన్ మృతి

## విషం ఇచ్చి చంపారన్న ఆరోపణలు

## ఆ కోణంలో పోలీసుల దర్యాప్తు

**గౌహతి,అక్టోబర్4(సమయజ్యోతి):**

అస్సాంకు చెందిన ప్రముఖ గాయకుడు జుబీన్ గార్గ్ ఇటీవల సింగపూర్‌లో ప్రమాదవశాత్తూ మరణించిన సంగతి తెలిసిందే. ఆయన మృతిపై అనుమానాలు వ్యక్తమవుతోన్న వేళ ఈ కేసు కీలక మలుపు తిరిగింది. జుబీన్‌కు మిషమిచ్చి ఉంటారని ఆయన బ్యాండ్‌మేట్ శేఖర్ జ్యోతి గోస్వామి సంచలన ఆరోపణలు చేశారు. గాయకుడి మేనేజర్, ఫెస్టివల్ ఆర్గనైజేషన్ ఈ కుట్రకు పాల్పడి ఉంటారని ఆరోపించారు. జుబీన్ మృతిపై అస్సాం పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో పలువురు సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేశారు. జుబీన్ బ్యాండ్‌మేట్ గోస్వామి కూడా విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగానే సంచలన ఆరోపణలు చేశారు. సింగపూర్‌లో జుబీన్‌తో కలిసి ఆయన మేనేజర్ సిద్ధార్థ్ శర్మ ఒకే హోటల్‌లో ఉన్నారు. యాట్ ట్రిప్‌లో గాయకుడికి ప్రమాదం జరిగిన తర్వాత శర్మ తీరు అనుమానాస్పదంగా కన్పించింది. సముద్రం మధ్యలో ఆ విహార నౌకను మేనేజర్ బలవంతంగా తన నియంత్రణలోకి తీసుకున్నారు. అంతకుముందు మా అందరికీ డ్రింక్స్ తీసుకురావొద్దని అస్సాం అసోసియేషన్ (సింగపూర్) సభ్యుడు, ఎన్ఆర్ఐ తన్మోయ్‌కు చెప్పారు. సిద్దార్థ శర్మనే స్వయంగా డ్రింక్స్ తీసుకొచ్చారని గోస్వామి తన వాంగ్మూలంలో పేర్కొన్నారు. ఇక, జుబీన్ గార్గ్ మునిగిపోతున్న సమయంలోనూ శర్మ 'అతన్ని వెళ్లనివ్వండి' అంటూ అరవడం తనకు వినిపించిందని గోస్వామి వెల్లడించారు. గార్గ్ శిక్షణ పొందిన స్విమ్మర్ అని, తనతో పాటు ఎంతోమందికి స్విమ్మింగ్‌లో కోచింగ్ ఇచ్చారని పేర్కొన్నారు. ఆయన ఈత కొడుతూ నీట మునిగి చనిపోయే ఆస్కారమే లేదని అభిప్రాయం వ్యక్తంచేశారు. మేనేజర్ శర్మతో కలిసి ఈవెంట్ ఆర్గనైజర్ శ్యామ్‌కాను మహంత ఈ కుట్రకు పాల్పడి ఉంటారని గోస్వామి ఆరోపించారు. ఉద్దేశపూర్వకంగానే వారు జుబీన్‌కు విషమిచ్చి ఉంటారని అన్నారు. ఆ తర్వాత దాన్ని ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేసి ఉంటారని ఆరోపించారు. జుబీన్ నోరు, ముక్కు నుంచి నురగ వస్తున్నప్పుడు కూడా మేనేజర్ ఏమాత్రం కంగారు పడలేదని అన్నారు. వెంటనే వైద్య చికిత్స అందించకుండా ఆలస్యంగా చేశారని పేర్కొన్నారు.

# బిసి రిజర్వేషన్లపై సుప్రీంలో సవాల్

## స్థానిక ఎన్నికల్లో 50శాతం మించి రిజర్వేషన్లు

## సుప్రీంలో పిటిషన్ వేసిన వంగా గోపాల్ రెడ్డి

**న్యూఢిల్లీ,అక్టోబర్4(సమయజ్యోతి):**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. స్థానిక ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు ఇటీవల ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ వంగ గోపాల్‌రెడ్డి సెప్టెంబరు 29న సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈనెల 6న పిటిషన్‌పై విచారణ జరపనుంది. తెలంగాణలో స్థానిక ఎన్నికలకు ఇటీవల నగారా మోగింది. ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ప్రకటించింది. మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ.. మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ఎన్నికల కమిషన్ తెలిపింది. దీంతో ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలోని బీసీ రిజర్వేషన్ల అంశం రోజుకో మలుపు తీసుకుంటుంది. ఇప్పుడు తాజాగా రిజర్వేషన్ల అంశం సుప్రీకోర్టుకు చేరింది. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు అయ్యింది. తెలంగాణలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేయబోతున్నారని వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ సుప్రీంకోర్టులో వేశారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేస్తున్నారంటూ.. పిటిషన్‌లో చెప్పుకొచ్చారు. గతంలో సుప్రీంకోర్టు 50 శాతం రిజర్వేషన్ మించరదంటూ ఇచ్చిన తీర్పుకు విరుద్ధంగా.. రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ఉన్నాయని ఆరోపించారు. ఈ నేపథ్యంలో గోపాల్ రెడ్డి వేసిన పిటిషన్ సోమవారం విచారణకు రానుంది. జస్టిస్ విక్రమ్ నాథ్ ఆధ్వర్యంలో విచారణ కొనసాగనున్నట్లు సమాచారం. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు గత ప్రభుత్వం తీసుకొచ్చిన రిజర్వేషన్లను ఎత్తివేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో ఆమోదం తెలిపింది. దీనికి అన్ని పార్టీల నేతలు అంగీకారం తెలిపారు. ఆ తర్వాత వీటిని గవర్నర్ ఆమోదం కోసం రాజ్ భవన్‌కు పంపారు. అయితే ఈ బిల్లుకు గవర్నర్ ఇంకా ఆమోదం తెలుపలేదు. రిజర్వేషన్ల బిల్లుపై ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని.. తమ వద్దనే పెండింగ్‌లోనే ఉన్నాయని ఇటీవల రాజ్ భవన్ వర్గాలు ప్రకటించిన విషయం తెలిసిందే.




# ఆటో డ్రైవర్లకు ఆర్థిక భరోసా

-ఒక్కో డ్రైవర్ ఖాతాలో 15వేలు జమ

-గత ప్రభుత్వ హయాంలో ఆటోడ్రైవర్ల వెతలు చూశాం

-అందుకే ఆర్థికంగా ఆదుకోవాలని నిర్ణయించాం

-ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్న సిఎం బాబు

-రోడ్ల గుంతలను పూడ్చడంతో ప్రమాదాలు నివారించామన్న పవన్

**విజయవాడ,అక్టోబర్4(సమయజ్యోతి):**






ఆటో డ్రైవర్లకు రూ.15వేలు ఆర్థిక సాయాన్ని ఎపి సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ శనివారం ప్రారంభించారు. విజయవాడ సింగ్‌నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో జరిగే ఈ కార్యక్రమానికి ఉండవల్లి నుంచి ఆటోలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ చేరుకున్నారు. అనంతరం రూ.15వేలు ఆర్థిక సాయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లకు ఎన్నో కష్టాలు ఉన్నాయన్నారు. ఆటో డ్రైవర్లందరికీ రూ. 15 వేలు ఖాతాల్లో జమ చేశాంమని ఆటో డ్రైవర్లకు ఇది నిజమైన పండగని అన్నారు. ఎవరూ ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. ఆన్‌లైన్‌లోనే డబ్బులు జమ అవుతాయని తెలిపారు. చెప్పినట్లు చేసే ప్రభుత్వం టిడిపి ప్రభుత్వమన్నారు. గతంలో రోడ్ల పరిస్థితుల కారణంగా ఆటో డ్రైవర్ల ఆదాయం అంతా వాహనాల మరమ్మతులకే ఖర్చయ్యేదని.. టిడిపి రోడ్లను బాగుచేయించామన్నారు. చెప్పిన రోజు చెప్పినట్లు పనిచేసే ప్రభుత్వం తమదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. విజయవాడలో 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకాన్ని చంద్రబాబు ప్రారంభించారు. లబ్దిదారులకు రూ.436 కోట్లను అందించారు. విజయవాడ ఉత్సవ్ బ్రహ్మాండంగా జరిగింది. ఓజీ సినిమా చూశారు.. దసరా పండగ చేసుకున్నారు. ఇవాళ ఆటో డ్రైవర్ల పండగలో ఉన్నాం. ఏ కార్యాలయానికి తిరగకుండా ఖాతాల్లో డబ్బులు జమ చేశాం. చెల్లింపులన్నీ ఆన్‌లైన్‌లోనే జరుగుతున్న సందర్భమిది. గత ప్రభుత్వం ఎవరినీ పట్టించుకోలేదు. 2024 ఎన్నికలు నా చరిత్రలో ఎప్పుడూ చూడనిది. 94 శాతం స్ట్రైక్‌రేట్‌తో గెలిపించారు. ఇప్పుడు మంచి ప్రభుత్వం మంచి పనులు చేస్తోంది. 15 నెలల మా పాలనలో ఎన్నో పథకాలు తీసుకొచ్చాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయింది. పింఛన్ల మొత్తాన్ని భారీగా పెంచి ఆదుకుంటున్నాం. పింఛన్ల కోసం రూ. 33 వేల కోట్లు ఖర్చు పెడుతున్న ఏకైక ప్రభుత్వమిది. ఇప్పుడు రోడ్లు బాగుపడ్డాయి. ప్రయాణాలకు ఇబ్బంది లేదు. ఉచిత ప్రయాణ సౌకర్యంతో మహిళలు సంతోషంగా ఉన్నారు. ఈ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయి. ఆటో డ్రైవర్లలో చాలా మంది పేద వాళ్లే ఉంటారు. ఏడాదికి రూ. 15 వేలు ఇస్తే.. వారికి కొంత ఊరటగా ఉంటుంది. రోడ్లన్నీ అధ్వానంగా తయారైనా అదే ధోరణి. గతుకుల రోడ్లతో డ్రైవర్లు చాలా ఇబ్బంది పడ్డారు. ఈ సందర్భంగా ఒకటే హామీ ఇస్తున్నా. గత ప్రభుత్వంలో రోడ్లన్నీ గతుకులే గతుకులు.. మన ప్రభుత్వంలో ఎప్పుడూ ఆ పరిస్థితి రానివ్వం. మీకు ఎక్కడా వేధింపులు ఉండవు. జరిమానాల జీవోలను రద్దు చేస్తాం. కానీ, ఒక్కటే గుర్తు పెట్టుకోవాలి. తిరిగేటప్పుడు మీ కదలికలన్నీ సీసీ కెమెరాల్లో రికార్డు అవుతాయి. ఎలాంటి ఇబ్బందులు సృష్టించొద్దని కోరుతున్నా. అప్పుడు లా అండ్ ఆర్డర్ బాగుంటుంది. మీ జీవితాలే కాకుండా.. పర్యాటకం కూడా అభివృద్ధి చెందుతుందని చంద్రబాబు తెలిపారు.

కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం. మంచి చేయడమే మా పని. దేశంలోనే తొలిసారిగా వాట్సప్ గవర్నెన్స్ తీసుకొచ్చాం. సుమారుగా 750 సేవలను నేరుగా అందిస్తున్నాం. సాంకేతికతను ప్రజల కోసం ఉపయోగిస్తున్నాం. సంపద సృష్టిస్తున్నాం. అందరికీ అందిస్తున్నాం. సుపరిపాలన దిశగా కూటమి ప్రభుత్వం సాగుతోంది. జీఎస్టీ సంస్కరణలతో సూపర్ సేవింగ్స్. దసరా, దీపావళి, సూపర్ సిక్స్, సూపర్ జీఎస్టీ. గత ఐదేళ్ల విధ్వంసం నా జీవితంలో చూడలేదు. దుర్మార్గులు రాజకీయాల్లో ఉంటే అభివృద్ధి శూన్యం. దుష్ట శక్తులు రాకుండా ప్రజలు కాపాడుకోవాల్సిన అవసరం ఉంది' అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రోడ్లను పూడ్చలేక పోయిందని విమర్శించారు. ఉచిత బస్సు పథకం తెచ్చినప్పుడు ఆటో డ్రైవర్ల భవిష్యత్ గురించి ఆలోచించామని.. ఆటో డ్రైవర్లను నిర్లక్ష్యం చేయొద్దని భావించి.. ఆర్థికంగా ఇబ్బందులున్నప్పటికీ, అర్హులైన ప్రతి ఒక్కరికి రూ. 15 వేలు అందజేస్తున్నామన్నారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. ఆటో కార్మికులను ఆదుకునేందుకు ఈ పథకాన్ని తీసుకొచ్చామన్నారు. ఒక్కో డ్రైవర్‌కు రూ. 15 వేలు అందజేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలన్నారు. గ్రామస్థాయి నుంచి దేశ రాజకీయాలన్నీ ఆటో డ్రైవర్లే చర్చిస్తుంటారని ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకం ప్రారంభ కార్యక్రమంలో లోకేశ్ మాట్లాడారు. ఆనాడు ఎన్టీఆర్ ఖాకీ డ్రెస్సు వేసుకుని చైతన్యరథంపై పర్యటించారు. ఇంట్లో ఎన్ని ఇబ్బందులున్నా నవ్వుతూ పలకరిస్తారు ఆటో డ్రైవర్లు. నేను కూడా ఆటో వెనుక కొటేషన్లు చదువుతూ ఉంటా. అవి చదువుతూ ఉంటే వారి మనస్సు ఏంటో అర్థమవుతుంది. ఆటోలో ఏ వస్తువు మరిచిపోయినా పోలీసులకు ఇస్తారు. యువగళం పాదయాత్రలో హామీ ఇచ్చినట్లుగా ఆటో డ్రైవర్లను ఆదుకొనేందుకు ముందుకొచ్చాం. కూటమి ప్రభుత్వం రాగానే గ్రీన్ ట్యాక్స్‌ను తగ్గించాం. రూ. 2 వేల కోట్లు ఖర్చు పెట్టి గుంతలకు మరమ్మతులు చేశాం అని లోకేశ్ వెల్లడించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, సత్యకుమార్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్రలోని పలు జిల్లాల్లో పిడుగులతో వర్షం

## -హెచ్చరిక జారీ చేసిన విపత్తు నిర్వహణ సంస్థ-పలు జిల్లాల్లో వర్షంతో ఏరులైన వరద

## -తిరుమలలో భారీ వర్షం..తడిసి ముద్దయిన భక్తులు-పీలేరులో అత్యధిక వర్షపాతం నమోదు

**అమరావతి,అక్టోబర్4(సమయజ్యోతి):**

ఉత్తరాంధ్రలోని పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. విజయనగరం, విశాఖ, అనకాపల్లి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో పాటు భారీ వర్షాలు పడే అవకాశముందని రెడ్ అలర్ట్, అల్లూరి జిల్లాలోని కొన్ని ప్రాంతాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు. గంటకు 50 నుంచి 60 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశముందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నాగావళి నది ఉద్ధృతి వల్ల పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండ డివిజన్, జియ్యమ్మవలస మండలం బాసంగి నిర్వాసిత గ్రామం ముంపునకు గురైంది. దీంతో ఇళ్లు, పాఠశాల తరగతి గదుల్లో నీరు చేరి గ్రామస్థులు నానా అవస్థలు పడుతున్నారు. ఏటా వర్షాకాలంలో ఇదే పరిస్థితియ నెలకొంటోంది అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీరి సమస్యలు తెలుసుకోడానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, అధికారులు నిర్వాసిత గ్రామాలను పరిశీలించారు. శ్రీకాకుళం జిల్లాలో భారీ వర్షాలకు నాగావళి నది ఉప్పొంగింది. సిగడం మండలంలోని బొడ్డేపల్లి రైల్వే అండర్‌పాస్‌లోకి భారీగా వరద నీరు చేరింది. దీంతో శ్రీకాకుళం–తాడివలస వెళుతున్న ఓ ఆర్టీసీ బస్సు వరద నీటిలో చిక్కుకుంది. బస్సు ఇంజిన్ ఎంతకీ స్టార్ట్ అవకపోవడంతో జేసీబీ సాయంతో బస్సును వరద నీటి నుంచి బయటకు తీశారు. బస్సులోని ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఏటా వర్షాకాలంలో రైల్వే అండర్‌పాస్ లోకి వరద నీరు చేరుతోందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైల్వే అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.వరద ప్రవాహం ఊరును చుట్టుముట్టడంతో రాకపోకలు సాగించేందుకు ఆ గ్రామస్థులకు తాడే దిక్కైంది. తీవ్ర వాయుగుండం ప్రభావంతో శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండలంలో కురిసిన భారీ వర్షాలతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వరద ప్రవాహంతో శివరాంపురం గ్రామం జలదిగ్బంధంలో చిక్కుకుంది. రోడ్డుపై భారీగా వరద నీరు చేరడంతో.. స్థానికులు తాడు సాయంతో వరదలో ఈదుకుంటూ ప్రమాదకరంగా రాకపోకలు సాగిస్తున్నారు. తిరుపతి జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి పలుచోట్ల రహదారులు జలమయం అయ్యాయి. మధురానగర్, సత్యనారాయణపురం, అశోక్ నగర్, ఎమ్మార్ పల్లి, వైకుంఠపురం, వెస్ట్ చర్చి, ఎన్టీఆర్ కూడలి, కొర్లగుంట, లీలామహల్ కూడలితో పాటు పలు ప్రాంతాల్లో వర్షపు నీరు రోడ్లపైకి చేరింది. పలుచోట్ల మ్యాన్‌హోల్స్ పొంగడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షానికి కాలువలు పొంగి పొర్లుతున్నాయి. తిరుమలలో శనివారం వేకువజాము నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. దీంతో భక్తులు ఇక్కట్లు పడుతున్నారు. ఉరుములు, మెరుపులతో కూడిన వాన రావటంతో దర్శనానంతరం గదులు, లడ్డూ విక్రయాశాలకు వెళ్లేందుకు భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. వర్ష ప్రభావంతో తిరుమల కొండపై చలి తీవ్రత పెరిగింది.

# అన్నదాన కార్యక్రమం వద్ద ప్రమాదం

## మరుగుతున్న గంజి పడి చిన్నారులకు గాయాలు

## హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు

**విశాఖపట్టణం,అక్టోబర్4(సమయజ్యోతి):**

అన్నదాన కార్యక్రమంలో విషాదం చోటుచేసుకుంది. మరుగుతున్న గంజి మీద పడి 16 మంది చిన్నారులతో సహా మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన విశాఖలోని జాలరిపేట పిల్లా అప్పమ్మయ్య సంఘం వద్ద చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలావున్నాయి. శనివారం దుర్గాదేవి మండపం దగ్గర అన్నదాన కార్యక్రమం జరిగింది. ఆ కార్యక్రమానికి పెద్ద ఎత్తున చిన్నారులు, మహిళలు వచ్చారు. ఈ నేపథ్యంలోనే వంట చేస్తున్న ప్రాంతంలో ప్రమాదం చోటుచేసుకుంది. మరుగుతున్న గంజి 16 మంది చిన్నారులు, మహిళలపై పడింది. ఆ నొప్పి తట్టుకోలేక వారంతా విలవిల్లాడారు. గట్టిగా కేకలు పెట్టారు. అక్కడ ఉన్న వారు వెంటనే గాయపడ్డ వారిని విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. ఈ ఘటనపై ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ స్పందించారు. కేజీహెచ్ సూపరింటెండెంట్ వాణితో ఫోన్‌లో మాట్లాడారు. ఇక, గాయపడ్డ వారిలో ఆరుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని ఆస్పత్రిలో అడ్మిట్ చేసుకున్నారు. మిగిలిన వారికి ప్రాథమిక చికిత్స అందించి ఇంటికి పంపించాలని వైద్యులు నిర్ణయించారు. ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్ట్ ఛైర్మన్ సీతంరాజు సుధాకర గాయపడ్డ చిన్నారులను విశాఖ కేజీహెచ్‌కు వెళ్లి పరామర్శించారు.

# గురుకుల విద్యార్థులకు పచ్చకామెర్లు

## ఇప్పటికే ఇద్దరి మృతితో ఆందోళన

**పార్వతీపురం,అక్టోబర్4(సమయజ్యోతి):**

పచ్చకామెర్లు, విష జ్వరాలతో పార్వతీపురం మన్యం జిల్లాలో విద్యార్థినులు హడలిపోతున్నారు. కురుపాం బాలికల గురుకుల పాఠశాలలో 60 మంది పచ్చకామెర్లతో బాధపడుతున్నారు. వారం రోజుల వ్యవధిలో ఇద్దరు విద్యార్థినులు మృతి చెందారని, మరో 19 మందిని మెరుగైన వైద్య పరీక్షల కోసం కేజీహెచ్‌కు తరలించామని సూపరింటెండెంట్ వాణి తెలిపారు. దసరా సెలవులకు బాలికలు ఇళ్లకు వెళ్లారని, అక్కడి నుంచి వచ్చాక వారి ఆరోగ్య పరిస్థితి క్షీణించిందన్నారు. కురుపాం గురుకుల పాఠశాలలో 38 మందికి పచ్చకామెర్లు తీవ్రంగా ఉన్నాయని చెప్పారు. వైద్య బృందం కురుపాం గ్రామంలో నీటి నమూనాలను సేకరించిందని, పీడియాట్రిక్ వైద్యులు బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారని వెల్లడించారు.

# భారీగా నకిలీ మద్యం తయారీ గుట్టురట్టు

## దాడులుచేసి తయారీ కేంద్రం గుర్తింపు

## రూ.1.75 కోట్ల విలువైన నకిలీ మద్యం స్వాధీనం

## నిర్వాహకులపై కేసులు నమోదు

**మదనపల్లి,అక్టోబర్4(సమయజ్యోతి):**

అన్నమయ్య జిల్లా ములకల చెరువులో నకిలీ మద్యం తయారు చేస్తున్న ముఠాను పోలీసులు గుర్తించారు. భారీ ఎత్తున మద్యం తయారు చేస్తున్న యూనిట్‌ను పట్టుకున్నారు. నకిలీ మద్యంతో రెడీగా ఉన్న వాహనాన్ని సీజ్ చేశారు. సీసాల మీద ఉన్న లేబుళ్లను స్కాన్ చేయడంతో.. అక్రమ మద్యం తయారీ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. అధికారులు గత నాలుగు రోజులుగా నిఘా ఉంచి దాడులు నిర్వహించారు. ఈ క్రమంలోనే దాడులు నిర్వహించి.. రూ.1.75 కోట్ల విలువైన నకిలీ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. కడప ప్రొహిబిషన్, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడకు చెందిన జనార్దన్‌రావు, అతని అనుచరుడు రాజు కలిసి ములకలచెరువు కనుగొండ ఆర్చి ప్రాంతంలో ఓ ఇంటిని అద్దెకు తీసుకుని నకిలీ మద్యం తయారు చేస్తున్నారు. పలు ప్రభుత్వ మద్యం దుకాణాలు సహా.. తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు. ప్రభుత్వ ధర కంటే తక్కువకే ఇస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పెద్దతిప్ప సముద్రం మండలంలో ఇటీవల జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా నకిలీ మద్యం తరలిస్తున్న వాహనాన్ని అడ్డుకున్నారు. 15 వేల నకిలీ మద్యం సీసాలు, 1,050 లీటర్ల స్పిరిట్ క్యాన్లు, 1,500 లీటర్ల ÷–లబెండ్(తయారైన నకిలీ మద్యం), 10 వేల ఖాళీ మద్యం బాటిళ్లు, మూతలు, స్టిక్కర్లు, తయారీ పరికరాలు, ఇతర సామగ్రితోపాటు సరఫరాకు వినియోగిస్తున్న వాహనాన్ని సీజ్ చేశారు. తమిళనాడులోని కృష్ణగిరికి చెందిన మరిమారన్, తిరుపత్తూరుకు చెందిన సురేశ్, సూర్య, ఆనందన్, ఒడిశా బ్రహ్మపుర్‌కు చెందిన ఆనంద్ దాస్, మిథున్, విశాఖపట్నానికి చెందిన సయ్యద్ అలీ, వాహన డ్రైవర్ బాలరాజును అదుపులోకి తీసుకున్నారు. నకిలీ మద్యం కలిగి ఉన్న బెల్ట్ షాపు నిర్వాహకుడు, రంగసముద్రానికి చెందిన నాగరాజు, పెద్దతిప్ప సముద్రంలోని మద్యం దుకాణ నిర్వాహకుడు కట్టా సురేంద్రనాయుడును అరెస్టు చేశారు. జనార్దన్‌రావు, రాజు, ములకల చెరువులోని రాక్ స్టార్ మద్యం దుకాణ నిర్వాహకుడు రాజేశ్ తదితరులపైనా కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

# అభిమాని పెళ్లికి హాజరైన లోకేశ్

**అమరావతి,అక్టోబర్4(సమయజ్యోతి):**

తన పెళ్లికి రావాలని ఓ అభిమాని పంపిన ఆహ్వానాన్ని మన్నించిన మంత్రి లోకేశ్ అకస్మాత్తుగా వారి ఇంట ప్రత్యక్షమయ్యారు. దీంతో ఆ అభిమాని నోట మాట రాలేదు. 2023 ఆగస్టు 20న నారా లోకేశ్ విజయవాడలో నిర్వహించిన యువగళం పాదయాత్రకు విశేష స్పందన లభించింది. విజయవాడ మొగల్రాజపురానికి చెందిన భవానీ(భవ్య) యువగళం పాదయాత్ర ద్వారా లోకేశ్ అభిమానిగా మారింది. తన పెళ్లికి విచ్చేసి ఆశీర్వదించాలంటూ ఇటీవల మంత్రి నారా లోకేశ్‌కు ఆహ్వాన పత్రిక పంపించారు. అకస్మాత్తుగా అభిమాన నేత తమ ఇంటికి రావడంతో భవ్యతో పాటు ఆమె తల్లిదండ్రులు ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యారు.



# ట్రోఫీ దొంగ నఖ్వీకి పాక్ లో సన్మానం



పాకిస్తాన్?కు తప్పుడు అపోహల్లో జీవించడం, వాటిని నిజమని నమ్మి గొప్పగా జరుపుకోవడంలో ప్రపంచంలో ఎవరూ సాటి రారని ఒక అభిప్రాయం ఉంది. భారతదేశంతో జరిగిన యుద్ధాల్లో ఓడిపోయినా, తమ సైన్యం భారత్‌ను ఓడించిందని ఇప్పటికీ అక్కడి ప్రజలు గట్టిగా నమ్ముతారు. ఇప్పుడు అటువంటి మరో విచిత్రమైన పరిస్థితి పాకిస్తాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు మొహసిన్ నఖ్వి చుట్టూ నెలకొంది. ఆసియా కప్ 2025 సమయంలో ఆయన ప్రదర్శించిన డ్రామా విషయంలో పాకిస్తాన్ ప్రజలు, రాజకీయ వర్గాల్లో విభిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆసియా కప్‌లో విజేతగా నిలిచిన టీమ్ ఇండియాకు దక్కాల్సిన ట్రోఫీని దొంగిలించి, తన హోటల్‌కు తీసుకెళ్ళిపోయిన మొహసిన్ నఖ్వికి ఇప్పుడు పాకిస్తాన్‌లో ఈ చర్యకు గాను సన్మానం చేయబడుతోంది.పాకిస్తాన్ ప్రముఖ వార్తా పోర్టల్ ది నేషన్ ఒక నివేదికలో ఆశ్చర్యకరమైన విషయాన్ని వెల్లడించింది. ఆసియా కప్ 2025లో మొహసిన్ నఖ్వి తీసుకున్న కఠిన వైఖరికి గాను ఆయనకు మెడల్ అందజేస్తున్నట్లు పేర్కొంది. ఈ నివేదిక ప్రకారం సింధ్, కరాచీ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు, న్యాయవాది గులాం అబ్బాస్ జమాద్, పీసీబీ, ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడు నఖ్వికి షహీద్ జుల్ఫికర్ అలీ భుట్టో ఎక్సలెన్స్ గోల్డ్ మెడల్?ను అందజేస్తామని ప్రకటించారు.ఆసియా కప్ సమయంలో సూత్రబద్ధమైన వైఖరిని అవలంబించడం ద్వారా నఖ్వి పాకిస్తాన్ గౌరవాన్ని పెంచారని నివేదికలో పేర్కొనడం గమనార్హం. మొహసిన్ నఖ్వి చేసిన చర్యల వల్ల పాకిస్తాన్ ప్రతిష్ట నిజంగా పెరిగిందా లేదా అనేది ప్రశ్నార్థకం. ఆయన పీసీబీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే పాకిస్తాన్ జట్టు మరో టోర్నమెంట్‌లో ఘోరంగా ఓడిపోయింది. ఫైనల్‌తో సహా 3 సార్లు టీమ్ ఇండియా చేతిలో ఓటమి పాలైంది.ఆసియా కప్ ఫైనల్‌లో టీమ్ ఇండియా విజయం సాధించిన తర్వాత, మొహసిన్ నఖ్వి చేతుల మీదుగా ట్రోఫీని స్వీకరించడానికి భారత జట్టు నిరాకరించింది. అప్పుడు ఏసీసీ అధ్యక్షుడు నఖ్వి అక్కడ కూడా డ్రామా చేశాడు. తన పట్టుదల కారణంగా ప్రెజెంటేషన్ వేడుక గంటన్నర ఆలస్యంగా ప్రారంభమైంది. అంతేకాదు, టీమ్ ఇండియాకు ఇవ్వాల్సిన ట్రోఫీ, ఆటగాళ్లకు వారి మెడల్స్ కూడా లభించలేదు. టీమిండియాకు ఇవ్వాల్సిన ట్రోఫీని మొహసిన్ నఖ్వి దొంగల మాదిరిగా తన హోటల్‌కు తీసుకెళ్లి రాత్రంతా అక్కడే ఉంచడం అతి పెద్ద వివాదానికి కారణమైంది. ఆ తర్వాత కూడా నఖ్వి తన దుశ్చర్యలను ఆపలేదు. ఏసీసీ మీటింగ్‌లో బీసీసీఐ ట్రోఫీని తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేసినప్పటికీ, ట్రోఫీని తీసుకోవడానికి భారత కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్‌ను దుబాయ్‌లోని ఏసీసీ ఆఫీసుకు పంపాలని, అక్కడ తాను స్వయంగా ట్రోఫీని అందజేస్తానని పట్టుబట్టారు. అయితే బీసీసీఐ కఠిన వైఖరి కారణంగా, మొహసిన్ నఖ్వి చివరికి ఏసీసీ మీటింగ్‌లో అందరి సభ్యుల ముందు ఫైనల్‌లో జరిగిన డ్రామాకు క్షమాపణ చెప్పాల్సి వచ్చింది.

## బ్యాటింగ్, బౌలింగ్‌లో అద్భుతమైన ప్రదర్శన అందుకే గెలిచాం

### : మహమ్మద్ సిరాజ్



బ్యాటింగ్, బౌలింగ్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబర్చడంతోనే వెస్టిండీస్‌తో తొలి టెస్ట్‌లో సునాయస విజయాన్నందుకున్నామని టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్ అన్నాడు. అహ్మదాబాద్ వేదికగా శనివారం ముగిసిన ఈ మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన టీమిండియా ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో వెస్టిండీస్‌ను చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో సిరాజ్(4/40, 3/31) ఏడు వికెట్లతో సత్తా చాటాడు. ఈ విజయానంతరం బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన సిరాజ్.. జట్టులో ప్రతీ ఒక్కరు బాధ్యత తీసుకొని ఆడారని తెలిపాడు.ఈ మ్యాచ్ గెలిచినందుకు చాలా సంతోషంగా ఉంది. మేం బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ అద్భుతమైన ప్రదర్శన కనబర్చాం. రెండో ఇన్నింగ్స్‌లో వికెట్ చాలా స్లోగా ఉంది. బంతి బ్యాట్‌పైకి అస్సలు రాలేదు. అందుకే ఇక్కడ మూడు వికెట్లు తీసినా.. ఐదు వికెట్లు పడగొట్టిన ఫీలింగ్ కలిగింది. భారత్‌లో రెండో ఇన్నింగ్స్‌లో నేను వికెట్ తీయడం ఇదే తొలిసారి అని నాకు నిజంగా తెలియదు. ఇది చాలా ప్రత్యేకమైన అనుభూతి.మా బ్యాటింగ్ అద్భుతంగా సాగింది. ప్రతీ ఒక్కరూ బాధ్యత తీసుకొని ఆడారు. ఇంగ్లండ్ పర్యట నుంచి కేఎల్ రాహుల్ పరుగులు చేస్తున్నాడు. శుభ్‌మన్ గిల్ కూడా బాగా ఆడుతున్నాడు. మిగతా బ్యాటర్లు కూడా మెరుగైన బ్యాటింగ్ ప్రదర్శన చేశారు.' సిరాజ్ చెప్పుకొచ్చాడు.

## రోహిత్, విరాట్ వన్డే ప్రపంచ కప్ ఆడతారా?

ఆస్ట్రేలియా పర్యటన కోసం భారత్ వన్డే, టీ20 జట్లను ప్రకటించింది. బ్యాటింగ్ దిగ్గజాలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను ఆస్ట్రేలియాతో జరిగే వన్డే సిరీస్‌కు ఎంపిక చేశారు. రోహిత్ శర్మ స్థానంలో శుభ్‌మన్ గిల్ భారత వన్డే జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్న తర్వాత గిల్‌కు సుదీర్ఘ ఫార్మాట్ కెప్టెన్సీని అప్పగించారు. ఇప్పుడు రోహిత్ శర్మ వన్డే జట్టులో ఉన్నప్పటికీ శుభ్‌మన్ గిల్‌కు జట్టు కెప్టెన్సీ బాధ్యతలు కూడా అప్పగించారు. దాంతో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు 2027 వన్డే ప్రపంచ కప్‌లో ఆడటంపై మరోసారి ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ విషయంపై బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో కీలక వ్యాఖ్యలు చేశారు.ఆస్ట్రేలియాతో జరిగే వన్డే, టీ20 సిరీస్‌లకు ఇండియా జట్టును ప్రకటించిన తర్వాత చీఫ్ సెలెక్టర్, భారత మాజీ క్రికెటర్ అజిత్ అగార్కర్‌ను ఓ ప్రశ్న ఎదురైంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు 2027 వన్డే ప్రపంచ కప్‌లో ఆడతారా అని ప్రెస్ కాన్ఫరెన్స్‌లో అగార్కర్ ను అడిగారు. ఈ ప్రశ్నకు సమాధానంగా అజిత్ అగార్కర్ మాట్లాడుతూ.. 'రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ సైతం ప్రస్తుతం దీని గురించి ఏమీ రివీల్ చేయకూడదు అనుకుంటున్నారు' అని తెలివిగా సమాధానం చెప్పారు. కొన్ని రోజుల కిందట బీసీసీఐ మాత్రం రోహిత్, కోహ్లీ లాంటి ఆటగాళ్లు వన్డే ప్రపంచ కప్‌లో కీలకం అవుతారని చెప్పింది. అంటే వారు ఆడే అవకాశం ఉందని పరోక్షంగా చెప్పింది. కానీ తాజాగా అగార్కర్ మాటలు చూస్తే.. వచ్చే వన్డే ప్రపంచ కప్ నాటికి రోకో ధ్వయం ఫిట్ గా ఉండటం ముఖ్యం, ఫాంలోనూ ఉండాలి. ఆస్ట్రేలియాతో జరగనున్న వన్డే సిరీస్ సైతం వారి కెరీర్ ను డిసైడ్ చేస్తుందని కొన్ని రోజుల కిందట బీసీసీఐ నుంచి సమాచారం వచ్చింది.విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టీ20 ప్రపంచ కప్ 2024లో భారత్‌ను విజేతగా నిలిపిన తర్వాత పొట్ట ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్


# రవీంద్ర జడేజా అరుదైన ఘనత



**టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా అరుదైన ఘనత సాధించాడు. టెస్టుల్లో భారత జట్టు తరుపున అత్యధిక సిక్సర్లు కొట్టిన ఆటగాళ్ల జాబితాలో నాలుగో స్థానానికి చేరుకున్నాడు. ఈ క్రమంలో ధోనిని అధిగమించాడు. వెస్టిండీస్‌తో అహ్మదాబాద్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో.. నాలుగో సిక్సర్ కొట్టిన తర్వాత రవీంద్ర జడేజా ఈ ఘనత అందుకున్నాడు. ధోని 90 టెస్టుల్లో 144 ఇన్నింగ్స్‌ల్లో 78 సిక్సర్లు కొట్టగా.. జడేజా 86 మ్యాచ్‌ల్లో 129 ఇన్నింగ్స్‌ల్లో 79 సిక్సర్లు బాదాడు. టెస్టుల్లో భారత్ తరుపున అత్యధిక సిక్సర్లు కొట్టిన రికార్డు రిషబ్ పంత్, సెహ్వాగ్ ల పేరిట ఉంది. పంత్ 47 మ్యాచ్‌ల్లో 82 ఇన్నింగ్స్‌ల్లో 90 సిక్సర్లు కొట్టాడు. సెహ్వాగ్ 103 మ్యాచ్‌ల్లో 90 సిక్సర్లు బాదాడు. ఆ తరువాత రోహిత్ శర్మ మాత్రమే జడేజా కన్నా ముందు ఉన్నాడు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌ల్లో 162 పరుగులకు ఆలౌటైంది. ఆ తరువాత తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ రెండో రోజు టీ విరామ సమయానికి నాలుగు వికెట్ల నష్టానికి 326 పరుగులు చేసింది. ధ్రువ్ జురెల్ (68 నాటౌట్), రవీంద్ర జడేజా (50) క్రీజులో ఉన్నారు.**

**టెస్టుల్లో భారత్ తరుపున అత్యధిక సిక్సర్లు కొట్టిన ఆటగాళ్లు:**

1. రిషబ్ పంత్ - 47 మ్యాచ్‌ల్లో 90 సిక్సర్లు
2. వీరేంద్ర సెహ్వాగ్ -103 మ్యాచ్‌ల్లో 90 సిక్సర్లు
3. రోహిత్ శర్మ - 67 మ్యాచ్‌ల్లో 88 సిక్సర్లు
4. రవీంద్ర జడేజా - 86 మ్యాచ్‌ల్లో 79 సిక్సర్లు
5. మహేంద్ర సింగ్ ధోని - 90 మ్యాచ్‌ల్లో 78 సిక్సర్లు







# ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ కు జట్టు ఎంపిక

## తిరిగి జట్టులోకి విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ కెప్టెన్ గా శుభ్‌మన్ గిల్ కు అవకాశం

రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను మరోసారి కలిసి చూసే అవకాశం ఉంది. ఈ ఏడాది ఐపీఎల్ తర్వాత వీరిద్దరూ క్రికెట్ మ్యాచ్‌ల్లో అసలు కనిపించలేదు. రిటైర్మెంట్ కారణంగా వీరిద్దరూ ఇతర టీ20, టెస్టు ఫార్మాట్లలో కనిపించడం లేదు. ఈ క్రమంలో వాళ్ల ఫ్యాన్స్ కు హుషారెత్తించే వార్త వచ్చింది. త క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) సెలెక్షన్ కమిటీ స్పష్టం చేసింది. ఆసీస్‌తో జరగనున్న వన్డే సిరీస్, టీ20 మ్యాచ్‌ల కోసం సెలెక్షన్స్ కమిటీ జట్లను ప్రకటించింది. ఈ క్రమంలో బీసీసీఐ కొన్ని కీలక నిర్ణయాలను తీసుకుంది. ఇప్పటి వరకు కెప్టెన్ గా రోహిత్ శర్మను తప్పించి అతని స్థానంలో టెస్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను నాయకత్వ బాధ్యతలు అప్పగించింది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలను మైదానంలో చూడటానికి భారత అభిమానులు ఆసక్తిగా ఉన్నారు. ఐపీఎల్ మధ్యలో టెస్టు, టీ20 ఫార్మాట్ల నుండి ఇద్దరూ రిటైర్మెంట్ ప్రకటించారు. కానీ ఇప్పుడు ఆ నిరీక్షణ ముగిసిన తర్వాత.. భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) అభిమానులకు మరో దెబ్బ తగిలింది. ఆస్ట్రేలియా పర్యటనకు భారత జట్టును ప్రకటించేటప్పుడు బీసీసీఐ కొన్ని ముఖ్యమైన నిర్ణయాలతో అందరినీ ఆశ్చర్యపరిచింది. అయితే బీసీసీఐ ప్రకటించిన జట్టులో ఎవరెవరికి చోటు కల్పించారో ఇప్పుడు తెలుసుకుందాం.





## ఆస్ట్రేలియా పర్యటనకు భారత జట్టు

### వన్డే జట్టు:

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, మహ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), యశస్వి జైస్వాల్.

### టీ20 జట్టు:

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), తిలక్ వర్మ, నితీష్ కుమార్ రెడ్డి, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), రింకూ సింగ్, వాషింగ్టన్ సుందర్.

# పవన్‌తో మరోమారు దిల్‌రాజ్ సినిమా

టాలీవుడ్ లో మరో క్రేజీ కాంబినేషన్ కు రంగం సిద్ధమవుతోంది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ దిల్ రాజు మరోసారి చేతులు కలపబోతున్నారు. వీరిద్దరి కాంబినేషన్లో వచ్చిన 'వకీల్ సాబ్' చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు అదే ఫార్ములాను రిపీట్ చేస్తూ, మరో ప్రతిష్టాత్మక చిత్రాన్ని నిర్మించడానికి దిల్ రాజు సన్నాహాలు చేస్తున్నారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, నిర్మాత దిల్ రాజు ఇటీవలే పవన్ కళ్యాణ్ డేట్స్ ను ఖరారు చేసుకున్నారు.'వకీల్ సాబ్' మాదిరిగానే, బలమైన సోషల్ మెసేజ్ తో పాటు, పవన్ కళ్యాణ్ మాస్ ఇమేజ్ కు, ఆయన అభిమానుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఉండేలా ఈ సినిమాను రూపొందించాలని ఆయన భావిస్తున్నారు. కమర్షియల్ అంశాలు పుష్కలంగా ఉంటూనే, కథలో ఒక సందేశం ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ భారీ ప్రాజెక్ట్ కోసం దిల్ రాజు ప్రస్తుతం సరైన కథ, దర్శకుడి కోసం అన్వేషణలో ఉన్నారు. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ 'ఉస్తాద్ భగత్ సింగ్' రిలీజ్ కి రెడీ అవుతోంది. దిల్ రాజు సినిమా త్వరలోనే సెట్స్ పైకి వెళ్లే అవకాశం ఉంది. ఈ వార్త తెలియగానే పవర్ స్టార్ అభిమానుల్లో అంచనాలు రెట్టింపయ్యాయి. 'వకీల్ సాబ్' వంటి మరొక పవర్-ప్యాక్డ్ పెర్ఫార్మెన్స్ ను తమ అభిమాన నటుడి నుంచి ఆశిస్తున్నారు.



# స్టార్ కిడ్స్ ఇబ్బందులు చెబితే నమ్మరు: జాన్వీ



నెపోటిజం, సినీ నేపథ్యం పదాలు ఇండస్ట్రీలో ఎప్పుడూ వినిపిస్తూనే ఉంటాయి. బయటి వ్యక్తులు పరిశ్రమలో గుర్తింపు తెచ్చుకోవడానికి ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కోవాలని స్టార్స్ సైతం అంగీకరిస్తుంటారు. తాజాగా ఈ అంశంపై జాన్వీకపూర్ ఓ చర్చలో మాట్లాడారు. బయట వ్యక్తుల కష్టాలు వినడానికి అందరూ ఆసక్తి చూపుతారని కానీ, ఇండస్ట్రీకి చెందినవారు ఇబ్బందులు పడుతున్నామంటే ఎవరూ వినరని తెలిపారు. 'ఇన్‌సైడర్ అవుట్‌సైడర్' చర్చలో పాల్గొన్న జాన్వీకపూర్ నటీనటులను బయట వ్యక్తులు, సినీ పరిశ్రమకు చెందినవారు అని విభజించడం తనకు ఇష్టం లేదన్నారు. బయట నుంచి పరిశ్రమకు వచ్చినవారితో ఇండస్ట్రీ వారి కష్టాలను పోల్చడం అన్యాయమని అన్నారు. స్టార్ కిడ్స్ ఇబ్బందులు చెప్పినా విడ్డూరంగా ఉంటాయి. వాటిని వినడానికి కూడా ఎవరూ ఆసక్తి చూపరు. అయినా ఇండస్ట్రీలో ఉన్న స్టార్ కిడ్స్ ఎవరూ కష్టాలు పడ్డామని చెప్పరు. ఎందుకంటే బయటి వారితో పోల్చితే వారికి లభించిన సౌకర్యాలకు వారెప్పుడూ కృతజ్ఞతతోనే ఉంటారు. అలాకాకుండా 'మేం ఇంత కష్టపడుతున్నాం' అని చెబితే ఎవరూ వినరు. బయటి నుంచి వచ్చిన వ్యక్తులు ఇండస్ట్రీలో గుర్తింపుతెచ్చుకోవాలంటే ఎన్నో పోరాటాలు చేయాలని నేనూ అంగీకరిస్తాను. ఆ పోరాటాలు స్టార్ కిడ్స్‌కు అర్థం కావని జాన్వీ తెలిపారు.శ్రీదేవి కుమార్తెగా వెండితెరకు పరిచయమై.. మంచి పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు జాన్వీకపూర్. ఉత్తరాదితో పాటు దక్షిణాదిలోనూ అవకాశాలు సొంతం చేసుకుంటున్నారు. వరుణ్ ధావన్‌తో కలిసి ఆమె నటించిన 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి' తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చి పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది.

# గోపిచంద్ మలినేనితో బాలయ్య సినిమా

వీరసింహారెడ్డి' విజయం తర్వాత కథానాయకుడు నందమూరి బాలకృష్ణ.. దర్శకుడు గోపీచంద్ మలినేని మరోసారి కలిసి పని చేయనున్న సంగతి తెలిసిందే. 'ఎన్‌బీకే 111' వర్కింగ్ టైటిల్‌తో పట్టాలెక్కనున్న ఈ సినిమాని వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఈనెల 24న పూజా కార్యక్రమాలతో ప్రారంభం కానున్నట్లు విజయ దశమి సందర్భంగా ప్రకటించారు. చారిత్రక అంశాలతో ముడిపడిన యాక్షన్ కథతో రూపొందనున్న చిత్రమిది. బాలకృష్ణ ఇందులో మునుపెన్నడూ చూడని శక్తిమంతమైన పాత్రలో.. సరికొత్త లుక్‌తో కనిపించనున్నారు. ప్రస్తుతం ఈ చిత్ర పూర్వ నిర్మాణ పనులు ముగింపు దశలో ఉన్నాయని చిత్ర బృందం తెలిపింది. మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించనున్నారు. ఇక ప్రస్తుతం బాలకృష్ణ నటిస్తున్న 'అఖండ 2: తాండవం' సినిమాని డిసెంబరు 5న థియేటర్లలోకి తీసుకొస్తున్నట్లు దసరా సందర్భంగా అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు విడుదల తేదీతో కూడిన కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. ఈ సినిమాకి బోయపాటి శ్రీను దర్శకత్వం వహిస్తుండగా.. రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మిస్తున్నారు.



# ఓటిటిలోకి మిరాయ్

తేజ సజ్జా, మంచు మనోజ్ ప్రధాన పాత్రల్లో కార్తిక్ ఘట్టమనేని తెరకెక్కించిన ఫాంటసీ అడ్వెంచర్ 'మిరాయ్' బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సినిమా తాజాగా ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. జియో హాట్‌స్టార్ వేదికగా అక్టోబర్ 10 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలుపుతూ సంస్థ ఓ పోస్టర్ పంచుకుంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఇది అందుబాటులోకి రానున్నట్లు జియో హాట్‌స్టార్ తెలిపింది. కథేంటంటే: సామ్రాట్ అశోక్ కళింగ యుద్ధం గెలిచాక.. జరిగిన విధ్వంసాన్ని తలచుకుని పశ్చాత్తాప్పడతాడు. ఆ వినాశనానికి తనలోని దైవశక్తే ఓ కారణమని భావించి.. ఆ శక్తిని తొమ్మిది గ్రంథాల్లో నిక్షిప్తం చేసి.. వాటి రక్షణ బాధ్యతను తొమ్మిది మంది యోధుల చేతుల్లో పెడతాడు. కొన్ని శతాబ్దాల తర్వాత ఆ గ్రంథాలపై దుష్టశక్తి మహావీర్ లామా (మంచు మనోజ్) కన్ను పడుతుంది. అతను కోరుకున్నట్లుగా అమరత్వాన్ని సాధించి.. ప్రపంచాన్ని శాసించే శక్తిగా ఎదగాలంటే తొమ్మిదో గ్రంథం అవసరమవుతుంది. కానీ, అమరత్వానికి సంబంధించిన ఆ గ్రంథాన్ని సొంతం చేసుకోవడం అంత తేలిక కాదు. ఎందుకంటే దానికి రక్షణగా ఉండేది అంబిక (శ్రియ). మహావీర్ రూపంలో ప్రపంచానికి ఎదురుకానున్న ముప్పును ముందే జ్ఞాన దృష్టితో చూసిన అంబిక.. అతన్ని ఎదుర్కొనేందుకు తనకు పుట్టిన బిడ్డ వేద (తేజ సజ్జా)ను పసికందుగా ఉన్నప్పుడే దూరం చేసుకుంటుంది. మరి ఆ తర్వాత ఏమైంది? అనాథగా వివిధ ప్రాంతాల్లో పెరిగిన వేద తన బాధ్యతను.. తల్లి ఆశయాన్ని ఎలా తెలుసుకుంటాడు? అన్నది తెరపై చూసి తెలుసుకోవాలి.





# పుకార్లకు ఫుల్‌స్టాప్

## నిశ్చితార్థం చేసుకున్న గీగోవిందం జంట



కొంతకాలంగా ప్రేమలో ఉన్న విజయ్ దేవరకొండ, రష్మిక త్వరలో వివాహ బంధంలోకి అడుగు పెట్టనున్నారు. ఇరు కుటుంబాలు, కొద్దిమంది సన్నిహితుల సమక్షంలో హైదరాబాద్‌లో వీరి నిశ్చితార్థం శుక్రవారం జరిగినట్లు సమాచారం. ఇరువురి కుటుంబాలు పెళ్లి ఏర్పాట్లలో నిమగమవుతుండగా, ఫిబ్రవరిలో ఈ జంట పెళ్లి పీటలెక్కబోతుందని విశ్వసనీయ సమాచారం. ప్రముఖ సినీ, రాజకీయ, వ్యాపార రంగానికి చెందినవారంతా ఆ వివాహ వేడుకలో పాల్గనే అవకాశం ఉంది. విజయ్ దేవరకొండ, రష్మిక ఇప్పటికే కలిసి నటించిన గీతగోవిందం, డియర్ కామ్రేడ్ సినిమాల ద్వారా రొమాంటిక్ కెమిస్ట్రీతో మిలియన్ల అభిమానులను ఆకట్టుకున్నారు. అప్పట్నుంచి వీరి జంటపై అభిమానుల్లో ఒక ప్రత్యేకమైన అటాచ్‌మెంట్ ఏర్పడింది. ఇప్పుడు వీరి వివాహం అధికారికమవుతుందన్న వార్తతో సోషల్ మీడియాలో అభిమానులు ఆనందంతో మునిగిపోయారు.

# దూకుడు మీదున్న ధనుష్




ఈ ఏడాది సౌత్ హీరోల నుంచి వరుస సినిమాలు ప్రేక్షకులను అలరిస్తున్నాయి. అదే తరహాలో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటుడు ధనుష్ కూడా హిట్ ఫట్ తో సంబంధం లేకుండా తన సినిమాలతో జెట్ స్పీడ్‌లో దూసుకుపోతున్నాడు. ఇప్పటికే కుబేర, ఇడ్లీ కొట్టు సినిమాలను ఈ ఏడాదిలోనే రిలీజ్ చేసిన ధనుష్, వీటి తర్వాత కూడా వెనక్కి తగ్గకుండా మరిన్ని ప్రాజెక్టులను రెడీ చేస్తున్నాడు. బాలీవుడ్‌లో తన మరో సినిమా తేరే ఇష్క్ మైన్గ్ ÷నైల్ స్టేజ్‌కి చేరుకుంది. ఈ చిత్రం నవంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రానుంది. తమిళ సినిమాలతో పాటు హిందీ సినిమాల్లో కూడా తనకంటూ ఓ ప్రత్యేకమైన మార్కెట్ ఉన్న ధనుష్, ఈ మూవీతో బాలీవుడ్ ఆడియన్స్‌ను మళ్లీ ఆకట్టుకోబోతున్నాడు. ఇక ఈ సినిమా తర్వాత ఎక్కువ గ్యాప్ లేకుండానే తన 54వ సినిమా కూడా థియేటర్లలోకి రానుంది. దర్శకుడు విగ్నేష్ రాజా తెరకెక్కిస్తున్న ఈ ప్రాజెక్ట్ షూటింగ్ ఇటీవలే పూర్తి అయ్యింది. అందువల్లే ఫిబ్రవరి 2026 లో ఈ సినిమా రిలీజ్ చేయాలని మేకర్స్ ఇప్పటికే నిర్ణయించుకున్నారని సమాచారం. ఇలా వరుస సినిమాలను ఎలాన్ చేస్తూ, రిలీజ్ చేసేందుకు సిద్ధం అవుతున్న ధనుష్ తన కెరీర్ పేస్ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. ఒకేసారి తమిళం, హిందీ సినిమాలు చేస్తూ, విభిన్న జానర్స్‌లో ప్రేక్షకులను అలరించే ప్రయత్నం చేస్తున్న ధనుష్ రాబోయే నెలల్లో ఫ్యాన్స్‌కి నిజంగానే ఫుల్ మాస్ ట్రీట్ ఇవ్వబోతున్నాడు.

# విడుదల తేదీని ప్రకటించిన రష్మిక 'ది గర్ల్ ఫ్రెండ్'

యానిమల్, పుష్ప 2 ది రూల్, ఛావా సినిమాలతో వరుస బ్లాక్ బస్టర్‌లు అందుకుంది నేషనల్? క్రష్? రష్మిక మందన్నా. అయితే ఈ సినిమాలు ఇచ్చిన జోష్‌తో ప్రస్తుతం లేడీ ఓరియెంటెడ్ ప్రాజెక్ట్ చేస్తుంది ఈ భామ. రష్మిక ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్' ఈ సినిమాకు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రోడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి విడుదల తేదీని ప్రకటించింది చిత్రయూనిట్. ఈ సినిమాను నవంబర్ 07న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త టీజర్‌ను వదిలింది. ఇందులో రష్మిక బాయ్ ?ఫ్రెండ్‌గా దీక్షిత్ శెట్టి నటించబోతున్నాడు. గీత ఆర్ట్స్ బ్యానర్‌పై ఈ సినిమాను అల్లు అరవింద్ నిర్మిస్తున్నాడు.




# సాయిపల్లవితో నాగ్ అశ్విన్ చర్చలు.. ఇంతకీ ప్రభాస్ కల్కి 2 కోసమేనా..?



ప్రభాస్ టైటిల్ రోల్ పోషించిన సైన్స్ ఫిక్షన్ జోనర్ ప్రాజెక్ట్ కల్కి 2898 ఏడీ . మహానటి ఫేం నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వైజయంతీ మూవీస్ తెరకెక్కించిన ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా 2024 జూన్ 27న తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదలై.. గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద రూ.1100 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది.

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685